ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

#

***ÝùÐèþ$ÐéÆæÿ…, Ðèþ*Ça 19, 2001***

వాల్యూం -- **IV** నంబరు -- **2**

శకసంవత్సరము - **1922,** ఫాల్గుణ -**28**

***MONDAY, THE 19th MARCH, 2001***

VOL-- IV No. 2

**28 - PHALGUN , 1922 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - **500 004.**

**LEGISLATURE SECRETARIAT**

PUBLIC GARDENS

**HYDERABAD**

500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : ఇరవైయ్యవ రోజు )
## సోమవారము, మార్చి 19, 2001
## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
2. స్వల్ప వ్యవధి ప్రశ్న
3. జీరో అవర్
4. అర్జీల సమర్పణ
5. సభా సమక్షంలో ఉంచిన పత్రము
6. సభా సమక్షంలో పెట్టిన పత్రము

7. అంచనాల కమిటీ నివేదిక సమర్పణ

8. 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం . | XVI | -- | ఇంటర్మీడియట్ విద్య |
| అభ్యర్థన నెం . | XVII | -- | కళాశాల విద్య |
| అభ్యర్థన నెం . | XVIII | -- | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం . | XX | -- | క్రీడలు, కళ మరియు సంస్కృతి |
| అభ్యర్థన నెం . | XV | -- | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం . | XIX | -- | సాంకేతిక విద్య |

(ప్రతిపాదించబడినవి)

9. 304వ నియమము క్రింద ప్రస్థావించబడిన అంశము

మహబూబ్‌నగర్ జిల్లాలో వలస కార్మికుల కోసం జీవనోపాధిని కల్పించడం గురించి

10. ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసవర ప్రజాప్రాముఖ్యంగల అంశము

కొత్త రేషన్ కార్డుల జారీ గురించి

11. ప్రకటన

బిల్లులకు సవరణలను ప్రతిదించుట గురించి

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
## సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో స్టేడియం నిర్మాణం

ప్రశ్న నెం . 15(1329)

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాల్కొండ) : గౌరవనీయులైన క్రీడలు, ఎస్.ఎస్.ఐ. శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా? :

అ. సికిందరాబాదులోని జింఖానా గ్రౌండ్సులో ఒక స్టేడియాన్ని నిర్మిస్తున్న విషయం నిజమేనా?
ఆ. అయితే, అక్కడ నిర్వహించబోయే క్రీడలు, కావలసిన నిధులు వివరాలు ఏమిటి?

**చిన్న తరహా పరిశ్రమలు మరియు క్రీడల శాఖ మంత్రి : ( శ్రీ టి. సీతారామ్) :-**

అ. లేదండీ.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, గౌరవ మంత్రి గారు వారి సమాధానంలో No, does not arise అని చెప్పారు. ఈ సంవత్సరం at a time when sports men from the State of Andhra Pradesh are bringing laurels to our State. మల్లీశ్వరి, గోపీచంద్, లక్ష్మణ్ వీరందరి స్ఫూర్తితో మంచి సమాధానం ఇస్తారని ఈ ప్రశ్న వేస్తే nevertheless, also at a time when the Government of Andhra Pradesh is contemplating to hold National Games in the year 2002. అటువంటి సమయంలో అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేషన్ లేదని అన్నారు. ఈ జింఖానా గ్రౌండ్సులో ప్రస్తుతం అక్కడ జరుగుతున్న యాక్టివిటీ ఏమిటి? అక్కడ క్రికెట్, మిగతా స్పోర్ట్స్ జరుగుతున్నాయా? అటువంటి సమయంలో అక్కడ క్రికెటింగ్ ఫెసిలిటీస్ కొరకు స్టేడియం మరియు మిగతా ఆటలకు రాష్ట్రప్రభుత్వం తరపున అక్కడ కార్యక్రమాలు చేపడతారా?

రెండవది, జింఖానా గ్రౌండ్సులో స్టేడియం నిర్మించడానికి లోకల్‌గా ఏదైనా వ్యతిరేకత ఉందా? లేకపోతే మీరు స్టేడియం కట్టే ప్రయత్నాలు చేశారా? చేస్తే అటువంటి ఇబ్బందులు తొలగించడానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి?

తర్వాత, అలాగే 2002 వ సంవత్సరంలో నేషనల్ గేమ్సు ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్నాయి. కాబట్టి జింఖానా గ్రౌండులో స్టేడియం లేని పరిస్థితులలో నేషనల్ గేమ్సుకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు రాష్ట్ర రాజధానిలో ఏ విధంగా సమకూరుస్తున్నారు? దానికి ఎంత ఖర్చు చేస్తున్నారు?

శ్రీ టి. సీతారామ్ :- అధ్యక్షా, ఈ జింఖానా గ్రౌండ్సు స్థలాన్ని స్టేడియం నిర్మాణం నిమిత్తం కేంద్రప్రభుత్వాన్ని, డిఫెన్సు డిపార్టుమెంటు వారిని అడిగేము. నేషనల్ గేమ్సుకి ప్రధానమైన స్టేడియం ఇక్కడే నిర్మించి, అక్కడే జాతీయ క్రీడలు ప్రారంభించాలని అనుకున్నాము. గౌ.ముఖ్యమంత్రి గారు లేఖ వ్రాయడం, మేము పర్సనల్‌గా వెళ్లి అక్కడున్న డిఫెన్సు మినిస్టర్ గారిని కలవడం జరిగింది. అక్కడ ఇవ్వడానికి వీలు లేదని నిర్ణయం తీసుకున్నారు. ఎందుకంటే గతంలో పి.వి. నరసింహారావు గారు డిఫెన్సు మినిస్టరుగా ఉన్నపుడు, ప్రధానమంత్రి గా ఉన్నపుడు దేశంలో ఉన్న డిఫెన్సు స్థలాలను ఇతరత్రా ప్రయోజనాలకు ఇవ్వడానికి వీలు లేదని ఒక నిర్ణయం తీసుకున్న మూలంగా మరల దాని మీద డిఫెన్సు మినిస్టరు ఫెర్నాండెజ్ గారు అంగీకరించినప్పటికీ, తదుపరి అధికారులు ప్రధానమంత్రిని అప్రోచ్ అయి, విషయం వివరించగా పి.వి. నరసింహారావు గారు తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడున్న ప్రధానమంత్రి గారు కూడా కన్‌ఫర్మ్ చేస్తూ, ఇవ్వడానికి వీలు లేదని చెప్పారు. అయితే లీజుగా కొన్ని స్థలాలు ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి సంతవరకూ హైదరాబాదు మెట్రోవాటర్ వర్క్స్ వారున్నారు. రెండవ స్థలంలో టెన్నిస్ ఆడుతున్నారు. నిజామాబాదుకు పోయే రోడ్డుకు ఆనుకుని ఉన్న స్థలంలో టెన్నిస్ కోర్టు ఉంది. అట్లాగే వాలీబాల్ ఆడుతున్నారు. ఫుట్ బాల్ ఆడుతున్నారు. దానికి సంబంధించి 50 సెంట్సు లీజ్ కొరకు, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అడగటం జరిగింది. ఉన్న దానికి లీజ్ రూ.23 నుంచి 24 లక్షలు అవుతుంది, పే చెయ్యమని అడిగేరు. దానికి అనుమతి ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఆ డబ్బు పే చెయ్యడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేస్తూ నెగోసియేషన్సు చేస్తున్నాము.

దీనికి మరో ప్రధానమైన అడ్డంకి పర్యావరణ పరిరక్షణ సంస్థ వారు దీనిని వ్యతిరేకించారు. ఇది రెండు నగరాలకు మధ్యగా ఉందని, పొల్యూషన్ కారాదని, వీలు లేదని చెప్పారు. దాని మీద అధికారులు చర్చలు చేయడం జరిగింది. పొల్యూషను ఏ విధంగా వస్తుంది, ఆటలు ఆడుతున్నాము కదా అని అడిగినప్పటికీ వారు దీని మీద కోర్టుకు వెళ్లడం జరిగింది. ఏది ఏమైనా ఇన్ని వ్యతిరేకతలు ఉన్నప్పటికీ, ప్రధానంగా డిఫెన్సు డిపార్టుమెంటు నుంచి ఎలాంటి క్లియరెన్సు రాకపోవడంతో గచ్చిబౌలిలో జాతీయ

క్రీడలు జరపడానికి నిర్ణయించాము. అందుకు సంబంధించి రాష్ట్రప్రభుత్వం జాతీయ క్రీడలు 2002 నిర్వహణ కొరకు మెయిన్ ఇన్‌డోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్‌తో గేమ్స్ విలేజీ నిర్మించడానికి నిర్ణయించడం జరిగింది. చురుకుగా సాగుతున్నాయి నిర్మాణాలు. అలాగే మెయిన్ ఎథెలిటెక్స్ స్టేడియం గచ్చిబౌలిలో, ఎ.సి.ఇండోర్ స్టేడియం గచ్చిబౌలిలో కట్టాలి. స్విమ్మింగ్ పూల్ గచ్చిబౌలిలో కట్టాలి. ఇన్‌డోర్ స్టేడియం యూసఫ్ గూడలో కట్టాలి. ఇండోర్ స్టేడియం సరూర్‌నగర్‌లో, ఓయు కేంపస్‌లో సైక్లింగ్ హాల్, టెన్నిస్ స్టేడియం ఫతేమైదాన్‌లో నిర్మించాలి. వీటి నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయి. అంతే కాకుండా ఎగ్జిస్టింగ్ స్టేడియమ్స్ ఎక్కడ ఉన్నాయో, వాటిని అంతర్జాతీయ స్థాయికి సమానంగా ప్రమోట్ చేయాలనే ఆలోచనతో వాటిని ఐడెంటిఫై చేసి, డబ్బు ఖర్చు చేస్తున్నాము. ఇప్పుడున్న 6 ఇండోర్ స్టేడియమ్స్ తో కలిపి మొత్తం ఎగ్జిస్టింగ్ స్టేడియమ్స్‌కు రూ.124.85 కోట్లు మనం ఖర్చు చేస్తున్నాము. దీనికి సంబంధించి స్టేట్‌వైడ్ నిర్మాణాలకు, ట్విన్ సిటీస్‌లోని లాల్‌బహదూర్ స్టేడియమ్స్, ఎల్‌బి ఇండోర్ స్టేడియం, కులీకుతుబ్ షా స్టేడియం, హాకీ స్టేడియం, ఉస్మానియా యూనివర్సిటీ కేంపస్‌లో ఇండోర్ హాల్, అవుట్‌డోర్ స్టేడియం హైదరాబాద్ యూనివర్సిటీ వద్ద, రేస్ క్లబ్...

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :– అధ్యక్షా, సభ్యులు అడిగినది మాత్రం చెబితే సరిపోతుంది. ఈ వివరాలన్నీ చెప్పి టైము వేస్టు చేయవద్దని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారామ్ :– సభ్యులు ఏమి అడిగేరో బహుశా వీరు అబ్జర్వ్ చేయలేదనుకుంటాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :– అధ్యక్షా, నేను ఎవరికీ వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. అడిగిన దానికే సమాధానం పరిమితం చేస్తే, టైము సేవ్ అవుతుంది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :– నేషనల్ గేమ్స్ గురించి క్రియేట్ చేయబోయే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మంత్రి గారు టేబుల్ చేయండి సరిపోతుంది. ఈరోజు ప్రత్యేకంగా క్రికెట్ ఆడటానికి సంబంధించి జింఖానా గ్రౌండ్సులో స్టేడియం లేదు. స్టేడియం కట్టడానికి చర్యలు తీసుకుంటున్నారా? ఎన్‌వైరన్‌మెంటలిస్టులు అభ్యంతరం పెట్టారంటున్నారు. లంగ్ స్పేస్ సిటిజన్సుకి అవసరం. దీనిని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలని మనవి చేస్తూ, ఈ నేషనల్ గేమ్స్ కేవలం హైదరాబాదు ట్విన్ సిటీస్‌కే పరిమితం చేస్తున్నారా? కొన్ని ఆటలు మిగతా ప్రాంతాలలో జరపడానికి కూడా అవకాశం ఉందా?

ఉ 8 . 40

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) : మేడమ్ స్పీకర్, ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రధానమయిన స్టేడియంలలో చాలచోట్ల క్లబ్బులు ఉన్నాయి . వీటిలో త్రాగడం, సిగిరెట్, పేకాట వంటి యాక్టివిటీస్ నడుస్తున్నాయి . ఒకప్పుడు స్టేడియంల నుండి క్లబ్బులను వేరు చేయాలనే ప్రతిపాదన వుంది ఎందుకంటే, ఉదయం స్పోర్ట్స్‌మెన్ ప్రాక్టీసు చేసేప్పుడు వీటి వలన వారికి హాని జరిగే ప్రమాద ం ఉందనే ఆలోచనతో వాటిని షిఫ్ట్‌చేసి స్పోర్ట్స్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదను పెట్టడం జరిగింది . ఇప్పుడున్న సోర్ట్స్ హాస్టల్స్‌లో సరైన వసతి సౌకర్యాలు లేవు . పెవెలియన్ క్రింద ఉంటున్నారు . అందువలన స్టేడియం క్లబ్బులు షిఫ్ట్ చేసే ఆలోచన ఉందా ? ఉంటే ఎప్పటిలోగా చేస్తారు ?

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, through you I would like to know from the Hon'ble Minister that just now, he has announced the places as to where the stadia are going to be constructed for the National Games to be held in Hyderabad. A few days ago, the Hon'ble Minister has gone on record in this august House that the Government is going to consider the construction of stadia in the Old City. I would like to know from the Hon'ble Minister as to whether they

are going to construct new stadia in the Old City or not? The Hon'ble Minister has just now mentioned the places as to where the new stadia are being constructed.

Secondly, the Government has entered into an agreement with the Hyderabad Cricket Assocation. But the environmental activitists are taking strong objections stating that the lung space will be destroyed. What has happened to that agreement?

Thirdly, the Hyderabad Cricket Association is supposed to shift to L.B.Stadium. But why a new place, a new ground is being shown for construction of cricket stadium by the Chairman, Sports Authority of India? This new place is far off from Hyderabad city. Kindly, explain the rules and guidelines under which the sanction was accorded.

శ్రీ టి సీతారాం : అధ్యక్షా, క్రికెట్ స్టేడియం కనస్ట్రక్షన్ గురించి గౌరవ పెద్దలు సురేష్‌రెడ్డిగారు, అసదుద్దీన ఒవైసీగారు అడిగారు . జింఖానా గ్రౌండ్స్‌లో హెసిఎ వారు ( హైదరాబాదు క్రికెట్ అసోసియేషన్ ) డిఫెన్స్‌వారితో ఒక ఎగ్రిమెంట్‌తో రావడం జరిగింది . దానికిగాను ఇప్పటికీ కొంత డబ్బు డిఫెన్స్‌వారికి పే చేశారు . క్రికెట్ అనేది ఒలెంపిక్ గేమ్స్‌లోకి రాదు . The Hon'ble Members are well aware of all these aspects. దానికి సంబంధించి ఆర్గనైజ్ చేస్తున్నారు . ఒక దశలో ఏమనుకున్నామంటే, జింఖానా గ్రౌండ్స్‌ను జాతీయ క్రీడలకు డిఫెన్స్‌వారు అంగీకరిస్తే లాల్‌బహదూర్ స్టేడియంను క్రికెట్ అసియేషన్‌కు విడిచి పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము . ఎప్పుడయితే డిఫెన్స్ నుండి అనుమతి రాలేదో ఎప్పటిలాగే ప్రతిపాదన వెనక్కు తీసుకోవడం జరిగింది . జాతీయ క్రీడలు గచ్చిబౌలిలో చేయడం మూలంగా ఇది సాధ్యపడలేదు .

రెండవది ఒవైసీగారు అడిగారు నేను వారికి గౌరవపూర్వకంగా మనవిచేసేది ఏమిటంటే వారు, మేము కొంతమంది అధికారులతో కలిసి ఓల్డ్‌సిటీలో చాలా స్థలాలు చూశాము . చాలావరకు నిర్మాణానికి చాలినంత స్థలం లేదు . వారు కూడా వచ్చారు . మాతో మరొక ఇద్దరు శాసనసభ్యులు కూడా రావడం జరిగింది . అయితే రెండు అనుకున్నాము . స్విమ్మింగ్‌పూల్ మొగల్‌పురాలోను, బార్కస్‌లో ఫుట్‌బాల్ స్టేడియం అనుకున్నాము . దానికి జిల్లా కలక్టరుగారు కూడా రావడం జరిగింది . ఇప్పుడు మొగల్‌పురాలో స్విమ్మింగ్ పూల్, ఘోషామహల్ స్టేడియంలో ఫుట్‌బాల్ స్టేడియం ఏర్పాటు చేయడానికి మేలో ప్రారంభించి, డిసెంబరులో పూర్తిచేయడానికి ప్రభుత్వం అన్నిచర్యలు టేకప్ చేసిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

పర్టెనెంట్ క్వశ్చన్ కన్నా లక్ష్మీనారాయణ గారు వేశారు . రాష్ట్రంలో రెండుమూడు చోట్ల స్టేడియంలలో ఈ విధమయిన క్లబ్బులు మెయిన్‌టెయిన్ చేస్తున్నారు . గతంలో సంబంధిత జిల్లా కలక్టర్లు వీటిని అనుమతి ఇవ్వడం జరిగింది . ఈరోజు ఎత్తివేయాలంటే ఇబ్బంది ఏర్పడుతోంది . గుంటూరులో కూడా ఇబ్బంది పెట్టారు . అక్కడ ఉండే అమ్మాయిలు, అబ్బాయిలు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు . నేను స్వయంగా రెండుసార్లు వెళ్లి సర్దుబాటు చేశాను . వారు కోర్టుకు వెళ్లి పెద్ద సమస్య అవుతున్నది . గవర్నమెంట్ ఫాంలో వారిని వెకేట్ చేయించాలంటే దానికి జిల్లా కలక్టర్ల ఆదేశంతో చేయవలసి ఉంది . అవసరం అయితే ఏ చర్యలతో నయినా వారిని వెకేట్ చేయించి వాతావరణాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మామీద ఉంది .

## ప్రతిగ్రామ పంచాయతీలోను వివాహ రిజిష్టర్లను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం . 1(1578 )

సర్వశ్రీ కాగిత వెంకట రావు (మళ్లేశ్వరం) , పల్లె రఘునాథ రెడ్డి (నల్లమడ) , గద్దె బాబూ రావు (చీపురుపల్లి) , ఎస్ చంద్రమోహన రెడ్డి (సర్వేపల్లి) , కె జయరాం (సింగనమల) , సీతంశెట్టి వెంకటేశ్వర రావు (యల్లవరం) , కొండబాల కోటేశ్వర రావు (మధిర) , ఆర్ పి భంజ్‌దేవ్ (సాలూరు) , ఎం వి వి సత్యనారాయణ (చింతపల్లి) , ఎన్ స్వామిదాస్ (తిరువూరు) , డి వి బాలవర్థన రావు (గన్నవరం) , శ్రీమతి ఆర్ శోభ (మదనపల్లి) : గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ . వివాహ సమయంలో ఒక అమ్మాయి లేదా ఒక అబ్బాయి వయస్సును నమోదు చేయడానికి ప్రతి గ్రామ పంచాయతీలో వివాహ రిజిస్టర్లను ప్రభుత్వం ప్రవేశపెడుతుందనే విషయం వాస్తవమేనా ?

ఆ . అయితే, ఆ వివరాలేమిటి ? పై విధానాన్ని రాష్ట్రంలో ఎప్పటిలోగా ప్రవేశపెడతారు ?

**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి . శ్రీనివాస రెడ్డి )**

అ . ఈ విధానం పరిశీలనలో ఉంది .

ఆ . వివరాలను రూపొందించవలసి వుంది .

శ్రీ కాగిత వెంకటరావు : అధ్యక్షా, ఈ గ్రామపంచాయతీలలో వివాహాలు జరిగేముందు రిజిస్ట్రేషన్ జరగాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అమలుజరగడరంలేదనేది వాస్తవమా ? కాదా ? దీనిని క్రమబద్ధీకరణ చేసే ఆలోచన చేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ పి శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ఈ అంశం పరిశీలనలో ఉంది . లా డిపార్ట్‌మెంట్ కు రిఫర్ చేయడం జరిగింది . వారి గైడ్‌లైన్స్ ప్రకారం త్వరలో గ్రామపంచాయతీలలో వివాహ నమోదు కార్యక్రమం త్వరలోనే అమలుచేయడం జరుగుతుంది .

శ్రీమతి ఆర్ శోభ : మన ఆంధ్రప్రదేశ్‌లో లిటరరీరేటు ప్రమోట్ చేయడం చాలా హర్షించదగిన విషయం . ఈ సంవత్సరం 2001 లో ఇంతవరకు ఎన్ని నమోదు చేయడం జరిగింది . ? లీగల్లీ మ్యాన్‌డేటెడ్ లోపల......

MADAM SPEAKER: That is a separate question.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి (వెంకటగిరి) : అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది . మన సమాజం ఎదుర్కుంటున్న అనేక సమస్యలకు ఇది పరిష్కారం చెబుతుంది . బాల్య వివాహాలు, వివాహం అయిందా లేదా అనేక కోర్టు వ్యవహారాలకు అన్నింటికీ దీనివలన సమాధానం దొరుకుతుంది . గతంలో రామ్ జెత్మలానీ గారు న్యాయశాఖ మంత్రిగా ఉండగా , గ్రామ విఏవోలను వివాహ రిజిస్ట్రార్‌గా గుర్తించామనీ, ఆయనద్వారా వివాహాలు నమోదు చేయించుకోవాలని రాష్ట్రప్రభుత్వాలకు రాసినట్లుగా పేపర్లో చదివాను . ఈ విధానం పరిశీలనలో వుందని మంత్రిగారు చెప్పడం జరిగింది . చాలా సంతోషం . చట్టపరమైన సమస్యల పరిష్కారానికి ఈ సలహాను త్వరలోనే పరిశీలించి అమలులోకి తెస్తే బాగుంటుందని తమద్వారా కోరుతున్నాను .

ఉ.8.50

శ్రీ గద్దె బాబూరావు : అధ్యక్షా, తక్కువ వయసులో వివాహాలు చేస్తే, ఆరోగ్యంగా వుండరని, వారికి పుట్టే బిడ్డలు అంతకంటే ఆరోగ్యంగా వుండరనే ఉద్దేశ్యంతో కొంత వయసు వచ్చిన తరువాత వివాహాలు చేసుకోవాలని ఇది పెట్టిన మాట వాస్తవం. నేను మీద్వారా మంత్రిగారిని అడిగేది, 13-07-2000 నాడు, అంటే వరల్డ్ పాప్యులేషన్ డే రోజున ఈ ప్రతిపాదనను పెట్టడం జరిగింది. ఇప్పటికి చాలా రోజులైంది. ఇంతవరకు ఆలస్యం జరగడానికి కారణమేమిటి? ఎక్కువగా, వెనుకబడ్డ ప్రాంతాలైన శ్రీకాకుళం, విజయనగరం వంటి జిల్లాలలోనూ, ఇంకా మారుమూల ప్రాంతాలలో కూడా చాలా చిన్న వయసులో మ్యారేజెస్ జరుగుతున్నాయి. అందుచేత ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా ఈ ప్రతిపాదనలు చేస్తే బాగుంటుంది. ఎప్పటిలోగా చేస్తారని మీద్వారా అడుగుతున్నాను. అప్పటిదాకా అయ్యే వివాహాల మీద ఏమైనా చర్య తీసుకుంటారా? ఆ బెనిఫిట్స్ ఇచ్చేటపుడు, ఆ సర్టిఫికెట్‌ను కూడా తెమ్మంటే బాగుంటుంది.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజ్యలక్ష్మిగారు, గద్దె బాబూరావు గారు కొన్ని విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఇది వివాహాలకు సంబంధించిన సమస్య. చిన్న వయసులో, యుక్తవయసు రాకుండా వివాహాలు చేయడంవల్ల వచ్చే ప్రమాదాలను ఈ ప్రభుత్వం గుర్తించింది. ఈ అంశం లా డిపార్ట్‌మెంట్ పరిశీలనలో వుంది, తప్పకుండా అక్కడ నుంచి వచ్చిన వెంటనే దీనిని పరిశీలించి చర్యలు తీసుకుంటాము.

## కింగ్‌జార్జి ఆసుపత్రిలోని రేడియం థెరఫీ యూనిట్

ప్రశ్న నెం.140(1911)

సర్వశ్రీ కె.రేవతీపతి (టెక్కలి) , జి.ఎస్.ఎస్.శివాజీ (సోంపేట) , కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : గౌరవనీయులైన వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) కింగ్ జార్జ్ ఆసుపత్రిలోని రేడియో థెరపీ యూనిట్ మరమ్మతులో వుండి, గత 5 సంవత్సరాలుగా పనిచేయకుండా వున్నదా? అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

(ఆ) ఆసుపత్రిలో పెద్దతరహా వ్యాధి నిర్ధారణ పరీక్షలకు గాను దారిద్ర్య రేఖకు ఎగువన వున్న వారి నుండి ప్రభుత్వం నామమాత్రపు రుసుమును వసూలు చేస్తున్న విషయం నిజమేనా?

(ఇ) అయితే, యాంజియోగ్రామ్ యూనిట్‌ను మరమ్మతు చేయించి, అదే పద్ధతిలో నిర్వహిస్తారా?

**వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి (డా. ఎస్.అరుణ)**

(అ) అవునండి. 5-10-1991 తేది నుండి ఆ యూనిట్ పనిచేయడం లేదు. అధీకృత డీలరు అయిన బెంగుళూరులోని మెస్సర్స్ కిర్లోస్కర్ థిరోట్రోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విడిభాగాలు లభ్యంగా లేనందున ఆ యూనిట్‌ను మూసివేయాలని సిఫార్సు చేసింది. బొంబాయిలోని బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్, ఆ యూనిట్‌ను కండెం చేసి అమ్మివేయడానికి కూడా అంగీకరించింది. విశాఖపట్నంలోని కింగ్ జార్జ్ ఆసుపత్రిలో అంకాలజీ యూనిట్‌ను అభివృద్ధి పరచడానికి కేంద్ర ప్రభుత్వం రు.2.00 కోట్లను విడుదల చేసింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

(ఆ) అవునండి.

(ఇ) లేదండి. దారిద్ర్య రేఖకు ఎగువన వున్న ప్రజల నుండి విరాళాలు సేకరించి, యాంజియోగ్రామ్ యూనిట్ (కేత్ ల్యాబ్ ఎక్విప్‌మెంట్) ను మరమ్మతు చేసి, నిర్వహించడానికి వీలు పడదు.

DR. K. REVATHIPATHI: As this question carries some public interest, I request to give me more time in order to inter-act Madam. 10 ఏళ్ల నుంచీ క్యాన్సర్ యూనిట్‌లో వున్న రేడియోతెరపీ ఎక్విప్‌మెంట్ పనిచేయడం లేదని మంత్రిగారు చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఉన్న ఒకే ఒక హాస్పిటల్ ఇది. అత్యధిక సంఖ్యలో వుండే క్యాన్సర్ పేషంట్స్, ఈ హాస్పిటల్‌లో ఎక్విప్‌మెంట్ పనిచేయకపోవడంవల్ల, గుంటూరు, హైదరాబాదు వెళ్లాలి తప్ప, వారికి వేరే మార్గం లేదు. 10 ఏళ్లు అయినా, ఎందుకు చర్యలు తీసుకోలేదు?

తరువాత, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు రు.2.00 కోట్లు రిలీజ్ చేసారని చెప్పారు. ఆ రు.2.00 కోట్లతో ఎప్పటిలోగా మీరు ఆ యూనిట్‌ను రీ-ఎస్టాబ్లిష్ చేస్తారు? ముఖ్యంగా ఈ హృద్రోగాల శాతం చాలా ఎక్కువగా పెరుగుతున్నది. విషాదకరమైన విషయమేమిటంటే, రెండున్నర సంవత్సరాల క్రితం కె.జి.హెచ్.కు యాంజియోగ్రామ్ యూనిట్‌ను సప్లయ్ చేయడం జరిగింది. ఆ యూనిట్స్‌ను 'సీమన్స్' కంపెనీ సప్లయ్ చేయడం జరిగింది. ఆ ఇన్‌స్టాలేషన్స్ వన్ ఇయర్ వారంటీ పీరియడ్ లోపల చేయాలి. కాని, దురదృష్టవశాత్తు, గత 10 నెలల నుంచీ ఇన్‌స్టాలేషన్ చేయలేదు. ఇన్‌స్టాలేషన్ చేసే ముందు మాత్రమే, అంటే 10 నెలల తరువాతనే ఆ మెషిన్ వర్కింగ్ కండిషన్‌లో లేదని బయట పడింది. ఆ తరువాత ప్రభుత్వం కాని, అక్కడ వున్న అధికారులు కాని, సీమన్స్ కంపెనీతో నెగోషియేట్ చేసి, గ్యారంటీ పీరియడ్ ఇంకా 2 నెలలు వుంది కాబట్టి దానిని రెక్టిఫై చేసి ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారా లేదా?

యాంజియోగ్రామ్ బయట చేయించుకోవాలంటే, కనీసం రు.15000 నుంచి రు.40000 వరకు ఖర్చవుతుంది. అక్కడ 4 జిల్లాలలో యాంజియోగ్రామ్ ఫెసిలిటీ వున్న ప్రైవేట్ హాస్పిటల్ ఏదీ లేదు. రెండున్నర సంవత్సరాలు, కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కొన్న మెషిన్ ఐడిల్‌గా వుంది కాబట్టి ఇప్పటికైనా సీమన్స్ కంపెనీతో మాట్లాడి ఆ మెషిన్‌ను రీ-ఎస్టాబ్లిష్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా?

MADAM SPEAKER: How much time you take?

DR. K. REVATHIPATHI: This is very important question.

MADAM SPEAKER: Every thing is important.

డా. కె.రేవతీపతి : గవర్నమెంట్ ఆల్‌రెడీ కొంత డబ్బు ఖర్చు పెట్టి యాంజియోగ్రామ్‌ను కాని, రేడియోతెరపీ యూనిట్‌ను కాని రీ-ఎస్టాబిష్ చేసి, ఎస్టాబ్లిష్ అయిన తరువాత హృద్రోగులు ఎవరైతే వున్నారో, వారి దగ్గర నామ మాత్రంగా ఫీజులు వసూలు చేసి, మెషినరీని పనిచేయించి, పేద రోగులకు ఉచితంగా యాంజియోగ్రామ్ పరీక్షలను చేసే ఆలోచన ఈ ప్రభుత్వానికి వుందా అని మీద్వారా అడుగుతున్నాను.

డా. ఎస్.అరుణ ః రెస్పెక్టెడ్ మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు రేవతీపతిగారు అడిగిన వాటిలో కొంతవరకు వాస్తవాలున్నాయి. 1991వ సంవత్సరం నుంచి పనిచేయడంలేదు. రేడియాలజీ యూనిట్ కాబట్టి ప్రత్యేకమైన శ్రద్ధతో డిస్పోజల్ చేయాల్సి వుంటుంది. అందువల్ల దానికి ప్రత్యేకమైన కమిటీని వేసి కండెమ్ చేయడానికి సిఫార్సును చేయడం, అట్లాగే ఈ మెషిన్‌కు కావలసిన విడిభాగాలకు కూడా చాలా ప్రయత్నాలను చేయడం జరిగింది. అప్పటినుంచి ఈ విడిభాగాలు దొరకకపోవడంవల్ల కిర్లోస్కర్ థిరిట్రోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే రిప్లేస్ చేయించవలసిన అవసరం వచ్చింది. వెంటనే బొంబాయిలోని బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ వారికి కెండెమ్ చేయవలసిందిగా చెప్పడం జరిగింది. విశాఖపట్నం నుంచి బొంబాయికి చెడిపోయిన మెషిన్‌ను ప్రత్యేకంగా రవాణా చేయడానికి రు.1,42,500 కూడా మంజూరు చేయడం జరిగింది. ఈ చెడిపోయిన మెషిన్‌ను కండెమ్ చేసిన తరువాత కొత్త మెషిన్ కోసం ప్రభుత్వానికి అప్లయ్ చేయడం జరిగింది. రు.2.00 కోట్లను కె.జి.హెచ్.కు గ్రాంట్ ఇన్ ఎయిడ్‌గా ఇవ్వడం జరిగింది, అట్లాగే కాకినాడ హాస్పిటల్‌కు కూడా ఇవ్వడం జరిగింది. ఈ మొత్తాన్ని తిరిగి ప్రభుత్వం కె.జి.హెచ్.కు విడుదల చేస్తూ, జి.ఓ.ఎంఎస్.నెం.105, హెచ్.ఎం., అండ్ ఎఫ్.డబ్ల్యు., తేది 15-3-2000 నాడు ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. ఈ మొత్తాన్ని కె.జి.హెచ్. సూపరింటెండెంట్ డ్రా చేసి కె.జి.హెచ్. అభివృద్ధి కమిటీ ఖాతాలో జమ చేసుకోవడానికి ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది.

వారు యాంజియోగ్రామ్ గురించి మాట్లాడుతూ, ఆ మెషిన్‌కు యాక్చువల్‌గా పనిచేయడానికి ఇచ్చిన టైమ్, దానిని ఓపెన్ చేసిన టైమ్ డిఫరెంట్‌గా వుందని, దానివల్ల వారు ఇచ్చిన అగ్రిమెంట్ టైమ్‌కు కొంత ఇబ్బందికరంగా వుందని అన్నారు. ప్రస్తుతానికి ఈ పేషంట్లు గుంటూరు ఆసుపత్రికి చాలా దూరాలనుంచి వస్తున్నారు. వారికందరికీ రైల్వే ఛార్జెస్‌లో 1/4 వంతు కన్‌సెషన్స్ కూడా ఇస్తున్నాము. అతి తొందరలో, అంటే 3 నెలల్లో కాకినాడలో కూడా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వారు కూడా ప్రొసీడ్ అయి, రేడియాలజీ ఇన్‌స్ట్రుమెంట్స్‌ను ఎస్టాబ్లిష్ చేసుకునే అవకాశం అతి తొందరలోనే వుందని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

యాంజియోగ్రామ్ ఎక్విప్‌మెంట్‌కు వస్తే, రెండున్నర సంవత్సరాలుగా పనిచేయడం లేదని చెప్పారు. యాక్చువల్‌గా ఆ ఎక్విప్‌మెంట్‌ను 5-3-92 న మంజూరు చేయడం జరిగింది. కాని వారు ఇన్‌స్టాలేషన్‌లో డిలే చేయడంవల్ల 15-3-96 నుంచి పనిచేయడం ప్రారంభించింది. 23-12-1998 నుంచి ఆ యూనిట్ పనిచేయడం లేదు. 3 ఇయర్స్ అగ్రిమెంట్ అయిపోయినందువల్ల దానికి రిపేర్లు చేయలేమని వారు చెప్పడం జరిగింది. అయినా కూడా ప్రభుత్వం ముందడుగు వేసి, దానిని రిపేర్ చేయవలసిందిగా ఆదేశిస్తూ, రిపేర్ల ఎస్టిమేషన్లను రు.10.00 లక్షలుగా వేయడం జరిగింది. ఇప్పటివరకు రు.7.00 లక్షలను యూజర్స్ ఛార్జెస్ ద్వారా కలెక్ట్ చేసారు. రు.3.00 లక్షలను డవలప్‌మెంట్ కమిటీ నుంచి మంజూరు చేసి, తప్పకుండా యాంజియోగ్రామ్ యూనిట్‌ను వర్క్ చేయించే పద్ధతిలో ముందుకు తీసుకువెళతాము.

శ్రీ కె.అచ్చన్నాయుడు ః అధ్యక్షా, కె.జె.హెచ్.లో రేడియోథెరపీ యూనిట్‌ను ఎప్పుడు పెట్టారు? దానిని పెట్టిన తరువాత ఎన్ని రోజులు పనిచేసింది? మాకున్న సమాచారం ప్రకారం కావాలని ఆ యూనిట్‌ను పనిచేయకుండా చేస్తున్నారు. పేషంట్లను స్వయంగా మేము తీసుకెళ్లిన తరువాత కూడా వారు కాకినాడ, హైదరాబాదు, గుంటూరు తీసుకెళ్లమని మాకు సలహాలు ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రు.2.00 కోట్లు మంజూరు చేసే ఆలోచన వుంది కాబట్టి అది కూడా తొందరలో పెడతామని అంటున్నారు. నేను మీద్వారా మంత్రిగారికి మనవి చేసేది, మీరు మళ్లీ పెట్టినా సరే, అది ఎక్కువ రోజులు పనిచేయదు. దానిని కావాలని పనిచేయించకపోయినట్లయితే, ప్రైవేటు ఆసుపత్రులకు డాక్టర్లు రోగులను పంపవచ్చు. డాక్టర్లు ప్రైవేటు ఆసుపత్రుల వారితో సంబంధాలను పెట్టుకుని అక్కడకు పంపడం జరుగుతోంది.
ఉ.9.00

ఎవరయినా ఒక మంచి అధికారితో ఎంక్వయిరీ చేయిస్తే వివరాలు బయట పడతాయి. రేపు కొత్త యూనిట్ పెట్టినా మళ్లీ అది కాడా పని చేయకుండా పోతుంది. పని చేయకుండా ఉండేందుకు ఎక్కువ ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమాధానంలో విడిభాగాలు లేనందువల్ల ఇన్ని సంవత్సరాలు పట్టిందని మంత్రిగారు అన్నారు. భారతదేశంలో ఒక కె.జి హెచ్ ఆసుపత్రిలోనే లేదు. అన్ని చోట్లా ఉంది. ఎక్కడయినా రిపేరు అయితే రెండు మూడు రోజులలో చేస్తున్నారు. ఇక్కడ మాత్రం చేయడం లేదు. ఒక్క కె.జి.హెచ్‌లో మాత్రమే దొరకడం లేదా? పూర్తి సమాధానం మంత్రిగారు తెలపవలసిందిగా కోరుతున్నాను.

డా.పి. శంకరరావు (షాద్‌నగర్) : రేడియో థెరపి , ఆంజియాగ్రామ్ ఫెసిలిటి ప్రతి టీచింగ్ హాస్పిటల్‌లో ఉండవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా, బీద ప్రజల సౌకర్యార్థం ఇది చాలా ముఖ్యమయినది. అసలు ఈ సౌకర్యం అన్ని టీచింగ్ ఆసుపత్రులలో ఉన్నదా, ఒకవేళ లేనట్లయితే, ఈ విషయంలో ఏదయినా ప్రపోజల్ ఉన్నదా? ఇది ఉన్నచోట , ప్రతీ టిచింగ్ ఆసుపత్రిలో ఈ రేడియో థెరపి, ఆంజియోగ్రామ్ ఎంత మందికి చేశారో తెలపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) : ఉత్తరాంధ్రలో ఉన్న ఏకైక ఆసుపత్రి పరిస్థితి తమకూ తెలిసిందే. అక్కడి నుండి పేషెంట్స్ ఇక్కడకి ఎన్ని కష్టనష్టాలతో రావలసిఉంటుందో అందరికి తెలుసు. ఈ మధ్యనే పబ్లిక్ అకౌంట్స్ కమిటితో అక్కడకి వెళ్లడం జరిగింది. ఆసుపత్రిని తనిఖీ చేసాము. ఆ పరిశీలనలో వచ్చినవి తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. అక్కడ అసలు ఏ యూనిట్ పనిచేయడం లేదు. కోబాల్ట్ యూనిట్ నిమిత్తం, కాకినాడ, విశాఖపట్టణానికి కేంద్ర ప్రభుత్వం గ్రాంట్ విడుదల చేస్తామని చెప్పినా ఇప్పటివరకూ గ్రాంట్ విడుదల చేయలేదు. కాకినాడలో బిల్డింగ్ కట్టారు. అంతా ఏర్పాటు చేసిన తరువాత ఈ రోజు వరకూ అక్కడ కోబాల్ట్ యూనిట్ పెట్టకపోవడానికి గల కారణాలేమిటి? యాంజియోగ్రఫి పని చేయడంలేదు. సదరు టెక్నీషియన్ విశాఖపట్టణం కింగ్ జార్జ్ ఆసుపత్రిలో లేరు. ప్రతీ దానికి హైదరాబాద్‌కి రావడానికి ఇబ్బంది. కాబట్టి దానిని సూపర్‌ం స్పెషాలిటి ఆసుపత్రిగా ఏ విధంగా తీర్చి దిద్దుతారో తెలపవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. హరిబాబు (విశాఖపట్నం) : ఈ విషయం మీద మూడు ప్రశ్నలు ఉన్నాయి. అదృష్టవశాత్తు కింగ్‌జార్జ్ ఆసుపత్రి నా నియోజక వర్గంలో ఉంది. గౌరవ మంత్రిగారు మూడు విషయాలు చెప్పవలసిందిగా కోరుతున్నాను. మొదటి ప్రశ్నకు 5 సంవత్సరాలుగా పని చేయకుండా ఉన్నదాఅని అడిగితే, 10 సంవత్సరాల నుండి పని చేయడం లేదని చెప్పారు, చాలా సంతోషం, మంత్రిగారు వాస్తవం చెప్పారు. విడిభాగాలను కొందరు మాయం చేశారనే ఆరోపణ ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, వస్తే, దాని మీద విచారణ జరిపారా, వారిపై చర్యలు తీసుకోవడం జరిగిందా?

రెండవది కాకినాడకి విశాఖపట్ట ణానికి రెండు కోట్ల రూపాయలు గత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి విడుదల చేస్తే, కాకినాడకి విడుదల చేశారు, విశాఖపట్ట ణం కింగ్‌జార్జ్ ఆసుపత్రికి విడుదల చేయకపోవడానికి కారణం ఏమిటి? ఇంత ఆలస్యానికి కారణం ఏమిటి? యాంజియోగ్రామ్ యూనిట్‌కి రు.3 కోట్లు ఖర్చు పెట్టాము, గత అనేక సంవత్సరాలుగా పని చేయడం లేదని అన్నారు. మొన్న సమావేశాలలో మూడు కోట్లు ఖర్చు పెట్టిన తరువాత ఎన్ని ఆపరేషన్స్ చేశారని అంటే, 5 ఆపరేషన్స్ చేశామని అన్నారు. మూడు కోట్లు ఖర్చు పెట్టి ఇన్ని తక్కువ ఆపరేషన్స్ చేశారనడానికి ఫర్ఫ్యూజనిస్ట్‌అనే పోస్ట్ లభ్యం కానందువల్ల చేయలేకపోయామని చెప్పిన మాట వాస్తవామా? ఆ పోస్ట్‌ని అన్ని ఆసుపత్రులలో లభ్యం అయ్యే టట్లుగా లేనందువల్ల, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : బి ప్రశ్నకు సంబంధించి ప్రజల నుండి ఎక్కువ ఫీజును వసూలు చేస్తున్న మాట అవాస్తవమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వసూలు చేస్తున్నారు. అసలు ఏ ప్రాతిపదికన వసూలు చేస్తున్నారో దయచేసి చెప్పమనండి.

కార్పొరేట్ ఆసుపత్రులలో దాదాపు సగం ఉందని గతంలో చెప్పాము. అది వాస్తవం కాదా, ఏ క్రైటీరియాలో చేస్తున్నారో చెప్పమనండి.

డా.ఎస్. అరుణః అచ్చంనాయుడుగారు మాట్లాడుతూ, ఈ యూనిట్ని పర్పస్ఫుల్గా పాడుచేస్తున్నారు, దానికి తీసుకున్న చర్యలు ఏమిటిఅన్నారు. ఇంతకుముందు ఈ విధంగా ఉండింది. ఇప్పుడు హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ కలెక్టర్ ఛైర్పర్సన్గా ఉండడం చాలా వరకూ హాస్పిటల్స్లో ఇబ్బంది లేదు. 10 సంవత్సరాల నుండి బాగు చేయడం లేదుఅంటే అక్కడ రేడియాలజీ యూనిట్ని డిస్మ్యాంటిల్ చేసి పంపించాలంటే చాలా జాగ్రత్తగా ఉండాలి అది రేడియం రిసోర్సెస్తో ఉంటుంది. దానిని బాబా ఆటోమిక్ రిసర్చ్ సెంటర్కి పంపాలి. అది ఖర్చుతో కూడిన పని దానిని అలా చేసి మళ్లీ కాకినాడకి, విశాఖపట్టణానికి పంపించినాకూడా కొన్ని ప్రొఫార్మాలు పంపించేవిషయంలో ఇబ్బందులు కలగడంవల్ల వారు మళ్లీ రేడియాలజీ డిపార్ట్మెంట్కి వెళ్లడం, ఈ రెండు కోట్ల రూపాయలను ఈ నెల 15వ తేదీనాటికి మంజూరు చేయడం జరిగింది. కాబట్టి అతి త్వరలో ఈ కాకినాడ, విశాఖపట్టణంలో ఈ రేడియోలజికి సంబంధించిన యూనిట్స్ ప్రారంభిస్తామని తెలియచేస్తున్నాను.

డా.శంకరరావుగారు మాట్లాడుతూ, ఇవి ఎక్కడెక్కడ ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ సెక్టార్ అన్నిట్లో ప్రారంభించాలని ప్రభుత్వ ఉద్దేశ్యం . అన్ని ఆసుపత్రులలో ఈ కోబాల్ట్థెరపి ఉన్నాయి. విజయవాడ, అనంతపురంతప్ప . రీసెంట్గా వీటి ప్రపోజల్స్ ఫేస్డ్వైజ్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. యాంజియోగ్రామ్ యూనిట్ పెట్టడానికి కొంత డిల్ చేయడంవల్ల సమస్య వచ్చింది. వారితో మాట్లాడుతూఉన్నాము. 10 లక్షల కాంట్రాక్ట్ కోసం ఒక కోటి యాపాయల అగ్రిమెంట్ ఇచ్చినట్లయితే మూడు సంవత్సరాలు అగ్రిమెంట్ ఇస్తామన్నారు. ఒక సంవత్సరం మెయిన్టెనెన్స్కి 30 లక్షలు, రెండవ సంవత్సరం 33 లక్షలు, మూడవ సంవత్సరం 35 లక్షలు ఇచ్చినట్లయితే మొత్తం రు.99,26,000 లు ఇచ్చినట్లయితే మూడు సంవత్సరాలు అగ్రిమెంట్లో ఉంటామన్నారు. యాక్చ్యుల్గా ఇప్పుడు పరిస్థితి యాంజియోగ్రామ్ యూనిట్ రిపేరు చేయడానికి రు.9,86,370 లు అవసరం అవుతుందని ఎస్టిమేట్ వేయడం జరిగింది. యూజర్స్ ఛార్జీస్ తీసినట్లయితే రు.7 లక్షలవరకూ ఉంది. ..

డా. యం .వి. మైసూరారెడ్డి (కమలాపురం) ః నేను పరిశీలించినంతవరకూ, ఈ యాంజియోగ్రామ్, రేడియో , థెరపి దీనికి సంబంధించిన ఇక్విప్మెంట్స్కి ప్రభుత్వం నిధులు ఇచ్చినా కూడా వాటికి స్పేర్పార్ట్స్ తీసి సక్రమంగా పని చేయకుండా చేస్తున్నారు. దాని మీద ఎంక్వయిరి చేస్తున్నారా అని అంటే సలహా సంఘం వేశామని అంటున్నారు. పర్టిక్యులర్గా సభ్యులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. అసలు దాని మీద ఎంక్వయిరీ చేస్తారా, లేదా?

డా.ఎస్. అరుణః ఈ అడ్వయిజరీ కమిటీలు వేసిన తరువాత చాలా వరకూ మీషిన్స్ బాగు పడ్డాయి. ఇంతకుముందు అడ్వైజరి కమిటీలు లేవు. కాబట్టే సమస్యలు వచ్చాయి. ఎక్కడయినా ఇలా జరిగిందని వారి దృష్టికి వస్తే, స్పేర్పార్ట్స్ అన్నీ తీసివేస్తున్నారని అంటే అందుకు సంబంధించి నాకు పంపించినట్లయితే ,తప్పకుండా నిందితుల మీద ఎంక్వయిరీ చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

## రాష్ట్రంలో శీతల గిడ్డంగులకు ప్రోత్సాహకాలు

ప్రశ్న నెం. 11(620)

సర్వశ్రీ ఎన్. రఘువీరారెడ్డి (మడకశిర) , వి. వేణుగోపాల్రెడ్డి (కావలి) , బసవరాజు, సారయ్య (కోడూరు) , డి. శ్రీధర్ (మంథని) ః గౌరవనీయులైన మార్కెటింగ్ శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలయచేస్తారా?

అ) రాష్ట్రంలోని శీతల గిడ్డంగులకు ఏమైనా ప్రోత్సాహకాలు ఇస్తున్నారా?

ఆ) ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలను ఇస్తున్నదా?

**మార్కెటింగ్ శాఖామంత్రి (శ్రీ వి. శోభనాదీశ్వరరావు)**

అ) అవునండీ,

రాష్ట్రంలో శీతల గిడ్డంగుల నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు మూలధన పెట్టుబడి సబ్సిడీ పథకాన్ని 1.7.99 తేదీ నుండి ప్రవేశపెట్టడం జరిగింది.

శీతల గిడ్డంగి ప్లాంటును ఏర్పాటు చేయతలపెట్టే సంస్థలకు, అర్హమైన నిర్ణీత మూలధన ఆస్తులలో 25 శాతం లేదా రు.50 లక్షలు ఈ రెండింటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని మూలధన పెట్టుబడి సబ్సిడీగా అర్హత కలిగి ఉంటాయి.

అంతేగాక, నెలవారీ విద్యుత్ బిల్లులలో 3 సంవత్సరాల కాలంపాటు 25 శాతం రిబేటు వుంటుంది. ఈ సబ్సిడీ రూ.30.00 లక్షల గరిష్ట రిబేటుకు లోబడి ఉంటుంది.

అంతేగాక, మార్కెట్ యార్డ్‌లోని భూమి, లభ్యతకు లోబడి రాయితీ అద్దె ప్రాతిపదికపై కౌలుకు ఏర్పాటు చేయడమైంది.

ఆ) అవునండీ

కేంద్ర ప్రభుత్వం కూడా శీతలగిడ్డంగుల నిర్మాణం / విస్తరణ, ఆధునికీకరణ కోసం నాబార్డ్, జాతీయ ఉద్యానవన మండలుల ద్వారా శీతల గిడ్డంగుల యూనిట్లకు ప్రోత్సాహకాలను అందచేస్తున్నది.

ఉ.9.10

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :- అధ్యక్షా, మన రాష్ట్రములోని కోల్డు స్టోరేజీలు నష్టాల బారినపడి, మూత పడే ప్రమాదానికి చేరుకొన్న మాట వాస్తవమా ? అవి మూతపడకుండా ఉండడానికి తీసుకొంటున్న చర్యలు ఏమిటి ? గతంలో రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం సబ్సిడీ ఇచ్చేది. దాన్ని ఇప్పుడు ఆపేశారు. అది వాస్తవమా ? కాదా? అదే రాష్ట్ర సబ్సిడీని ఇతర రాష్ట్రాలు కొనసాగిస్తున్నారు? అది వాస్తవమా ? కాదా ? నేషనల్ హార్టీకల్చర్ బోర్డు, నాబార్డ్ వారు 25 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. వారిస్తున్న చోట, మీరు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సబ్సిడీ ఇవ్వకపోగా, మార్కెటు యార్డు నుంచి 25 శాతం ఏదైతే ఇస్తున్నారో, దానిని నాబార్డు ద్వారా రీఇంబర్స్ చేసుకొని మీరు చేతులెత్తేస్తున్న మాట వాస్తవమా ? విద్యుత్ ఛార్జీల్లో 25 శాతం రాయితి అన్నారు. మూడు సంవత్సరాలు, లేక 30 లక్షలు అన్నారు. మూడు నుంచి 5 సంవత్సరాలు చేస్తూ, మీ 30 లక్షల రూపాయలకు పెంచాల్సిన అవసరం లేదు. ఆ 30 లక్షల రూపాయలు వచ్చే వరకు మూడు సంవత్సరాలు కానీ, 5 సంవత్సరాలు కానీ మీరు అంతవరకు ఇవ్వడానికి అవకాశం ఉంది. రూ. 35 లక్షల వరకు ఆ టైమ్‌ని ఎక్స్‌టెండ్ చేస్తారా ? కొన్ని ప్రాంతాల్లో అవసరానికి మించి కోల్డు స్టోరేజీల నిర్మాణాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇది వాస్తవమా ? కాదా ? అవసరానికి మించి నిర్మాణాలు జరిగిన చోట ఫరథర్‌గా నిర్మాణాలు జరగకుండా ఆపడానికి చర్యలు తీసుకొంటున్నారా ? రాష్ట్రం మొత్తంలో ఎన్ని కోల్డు స్టోరేజీలు ఉన్నాయి ? ఇంకా కోల్డు స్టోరేజీలు అవసరమున్న ప్రాంతాలను గుర్తించారా ? వాటిని ఎప్పుడు నోటిఫై చేస్తారు ? కోల్డు స్టోరేజీలకు నిరంతరాయముగా విద్యుత్ సరఫరాను చేస్తామని గతంలో ముఖ్యమంత్రి గారు హామి ఇచ్చారు. కానీ అది జరగడం లేదు. వీటికి నిరంతరాయముగా విద్యుత్ సరఫరాను చేయుటకు తీసుకొంటున్న చర్యలు ఏమిటి ? బ్యాంకులు అప్పులు ఇస్తున్నారు. పవరాఫ్ అథారిటి రిజిస్ట్రేషన్ కని market value పై 5 శాతం అడుగుతున్నారు. రెండు కోట్ల రుపాయలు పెట్టి వారు కోల్డు స్టోరేజీని కడితే రూ. 10 లక్షలు రిజిస్ట్రేషన్ ఫీజు కట్టాల్సిన అవసరం ఉంది. బ్యాంకుల వారితో మాట్లాడి 5 శాతం కట్టకుండా ఉండడానికి చర్యలు తీసుకొంటారా ? కోల్డు స్టోరేజీల్లో ఇంతవరకు ఎండు మిరపకాయలు, చింత

పండు మాత్రమే స్టోరేజీ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. టమాటో తదితర వెజిటెబుల్స్ స్టోర్ చేసుకొనే అవకాశం ఉన్న స్టోరేజీలు లేవు. మైసూరులోని సి.ఎఫ్.టి.ఆర్.ఐ. లో క్రొత్త టెక్నాలజీతో ఈ వెజిటెబుల్స్ స్టోర్ చేసుకోడానికి అనువుగా ఉండే కోల్డు స్టోరేజీలను నిర్మిస్తున్నారు. అటువంటివి మన రాష్ట్రములో కూడా ఇంట్రొడ్యూస్ చేస్తారా ? గత రెండు సంవత్సరాల నుండి మార్క్ఫెడ్, నాఫెడ్లు మిరపకాయలు, చింతపండు, వెజిటెబుల్స్ని ప్రొక్యూర్ చేయడం లేదు. వారు ఈ సంవత్సరం ప్రొక్యూర్ చేస్తారా ? కర్నాటక బార్డర్లో ఉన్న రైతులు కానీ, వ్యాపారస్తులు కానీ అక్కడ వస్తువులు కొని వే బిల్స్, ఆర్.ఎమ్.సి. లను తీసుకొని ఆంధ్రాలోని చిత్తూరు, అనంతపూర్ జిల్లాల్లో స్టోర్ చేయడానికి వస్తే వారిని ప్రభుత్వం వారు చాలా హెరాస్ చేస్తున్నారు. దీనిని ఆపడానికి తీసుకొన్న చర్యలు ఏమిటి ? ఈనాడు కోల్డు స్టోరేజీలు నష్టాల ఊబిలో కూరుకు పోయే ప్రమాదం ఉంది. రైతులకు ఇబ్బంది ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రములో ఉన్న కోల్డు స్టోరేజీల యాజమాన్యాలతో ఒక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటారా ? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :- అధ్యక్ష, రఘువీరారెడ్డి గారు చాలా ప్రశ్నలు అడిగారు. ఆయనకు, కోల్డు స్టోరేజీలకు దగ్గర సంబంధం ఉంది. లోగడ మన రాష్ట్రములో 122 కోల్డు స్టోరేజీలు ఉన్నాయి. వీటికి మొత్తం 4,34,532 మెట్రిక్ టన్నుల స్టోరేజీ కెపాసిటి ఉంది. రఘువీరారెడ్డి గారు ప్రస్తావించినట్లు విద్యుత్ ఛార్జీలకు సంబంధించి రాయితీల విషయం అంతకు ముందుకు పరిశ్రమల శాఖలో ఉంది. ''టార్గెట్ 2000 '' అనే స్కీమ్ ప్రకటించినప్పుడు అందులో ఈ విద్యుత్కి సంబంధించిన రాయితీని ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం 1.7.1999న ప్రకటించిన స్కీమ్ మార్చి31, వరకు ఉంది. ఇంకా ఎక్స్టెండ్ చేయాలన్నది పరిశీలనచేయగల్గుతాము. రాష్ట్ర ప్రభుత్వము పెట్టిన స్కీమ్లో, రాష్ట్ర ప్రభుత్వం లోగడ ప్రకటించిన వేరే స్కీమ్ ద్వారా సహకారం ఉన్నా లేకపోయినా, కేంద్ర ప్రభుత్వ స్కీమ్ నుండి సహకారం ఉన్నా, మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్కీమ్ వర్తించదని దీంట్లో చాలా స్పష్టముగా పేర్కొనడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం పెడతామన్నప్పటికీ ఆ విధివిధానాలు నిర్ణయించడంలో ఆలస్యం జరిగింది. ముఖ్యమంత్రి గారు మన రాష్ట్రములో కోల్డు స్టోరేజీలను ఎంకరేజ్ చేయాలని, పెరిషబుల్ కమాడిటీల్లో, వేస్టేజీ ఎక్కువగా ఉండి, నిరుపేదలకు కమాడిటీస్ దొరక్క బాధపడుతున్నారన్న ఉద్దేశ్యముతో కోల్డు స్టోరేజీలను ఎంకరేజ్ చేయాలని, ఈ స్కీమ్ ద్వారా 20 యూనిట్స్కి ఇప్పటి వరకు సహాయం ఇవ్వడం జరుగుతోంది. 20 యూనిట్స్ పూర్తి అయ్యాయి. మన రాష్ట్రములో 6 కోట్ల48 లక్షలు ఇప్పటి వరకు ఇచ్చాము. ఈ స్కీమ్ క్రింద అదనముగా ఇప్పటికే నిర్ణయం చేయబడిన కోల్డు స్టోరేజీల వలన 91,700 మెట్రిక్ టన్నులు అదనముగా స్టోరేజీ కెపాసిటి జత అయ్యింది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇచ్చిన దీంట్లో, కేంద్ర ప్రభుత్వం నుండి రీఇంబర్స్ చేసుకోలేదు. రూ. 6కోట్ల48 లక్షలు మన రాష్ట్ర ప్రభుత్వం మన మార్కెటు ఫండ్స్ నుంచి ఇచ్చిందే తప్ప కేంద్ర ప్రభుత్వం నుంచి ఇవ్వలేదని మనవి చేస్తున్నాను. అవసరరాన్ని మించి కొన్ని చోట్ల కోల్డు స్టోరేజీలు ఎక్కువగా ఉన్నాయని గౌరవ సభ్యులు చెప్పారు. గుంటూరు వంటి ప్లేసెస్లో ఎక్కువగా ఉన్నాయి. గుంటురు లో 58 వచ్చాయి.
ఉ.9.20

కొంత కాలం క్రితం అసలు ఏమీ లేవు. క్రమేపీ వారి అవసరాలను గుర్తించి అవసరాలను బట్టి ఎక్కువ పెట్టుకుంటూ వచ్చారు. ఎక్కడయినా అడిషినల్గా వుంటే వుండవచ్చు. కానీ ముందు నుంచీ అన్ని చోట్లా ఎక్కువ రావాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం . కోల్డ్ స్టోరేజీల కెపాసిటీ పెంచాలన్నదే ప్రభుత్వ ఆలోచన. అలాగే నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. అది తమరికి తెలుసు. కొన్ని డిఫికల్టీస్, ముఖ్యంగా ఈ ప్రొడక్షన్ మరియు డిమాండ్స్ మధ్య వున్న అంతరం చాలా వరకు ప్రతి కోల్డ్ స్టోరేజ్లో తప్పనిసరిగా చూడాలి . టెంపరేచర్ని చూసి అది తగ్గకుండా చూడాలి. తరువాత బ్యాంకు లోన్స్ రిజిస్ట్రేషన్ ఫీజ్ 5 శాతం అన్నారు. అది నేను తెలుసుకుని దానిపైన గౌరవ సభ్యులకు చెబుతాను. కోల్డ్ స్టోరేజ్ యజమానులతో మీటింగు ఏర్పాటు చేసి వాళ్ల సాధక బాధకాలను తెలుసుకుని , యిప్పుడు గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలను అం దులో చర్చించి అవసరమైన నిర్ణయాలు తీసుకుంటాము. అలాగే టమోటా, విజిటబుల్స్కు సంబంధించిన

వాటికి పెద్దగా స్టోరేజీలు లేవన్నారు. అది వాస్తవామే. దాదాపుగా అన్నిటిలోనూ టామ్‌రెండ్, మిర్చి పెట్టుకోవడానికి ఆలోచిస్తున్నాం తప్ప, పండ్లు, కూరగాయల గురించి ఆలోచించడం లేదు. కానీ ఇప్పుడు నిర్మాణమైన కోల్డ్ స్టోరేజ్ యూనిట్స్‌లో కొంత భాగం అవి పెట్టడానికి ప్రీ కూలింగ్ యూనిట్స్, అలాగే సిఎఫ్‌పిఆర్ఐ నుంచి తీసుకుని ఆ టెక్నాలజీ ద్వారా చేసుకుందాము. అలాగే ఈ సంవత్సరం కూడా టామరిండ్ నిల్వ చేసుకోవడానికి 5 జిల్లాలలో ఎక్కడయితే ఎక్కువ అవసరం అవుతూ వుంటుందో ఆ జిల్లాలో ఈ సంవత్సరం యిచ్చాము. ఈ అనంతపురం, చిత్తూరు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో చింతపండు స్టోర్ చేసుకోవడానికి కోల్డ్ స్టోరేజ్ లను రైతు బంధు పథకం క్రింద యిస్తున్నాము. ఒక రైతు 75 శాతం వాల్యూ లేక రూ. 75 వేలు యిస్తున్నాము whichever is maximum ఈనాడు అలాగే అన్ని మార్కెట్ కమిటీలలో మిర్చ్ స్టోరేజ్ చేయడానికి రైతుబంధు పథకం క్రింద పెట్టు కుందామని , అలా ఆ పథకం క్రింద కూడా యివ్వాలని తెలియజేశాము. ఇన్‌స్ట్రక్షన్స్ యిచ్చాము. ఇక్కడ కూడా అలా రైతు బంధు పథకం క్రింద డబ్బు యివ్వడంలో లోటు ఏమాత్రం జరగదని గౌరవ సభ్యులకు తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :– అధ్యక్షా, అడిగిన ప్రశ్న, కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలను యిస్తుందా? అలా అడిగితే యిస్తుందన్నారు. ఇప్పుడు అడిగేది సబ్సిడీ ఏదైతే వుందో అది కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుందా? అడిషనల్‌గా కూడా కేంద్ర ప్రభుత్వం యిస్తుందా అన్నది చెప్పమని కోరుతున్నాము. లేకపో తే వాళ్లు యిచ్చినా నీళ్లు వాడుకోవడం లేదా? అదే విధంగా రీయింబర్స్‌మెంట్ అన్నది కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తుందా రాదా అన్నది తెలియజేయండి. వస్తుందంటే వస్తుందనీ, లేకపోతే లేదనీ చెప్పండి. గుంటూరులో ఎక్కువ కోల్డ్ స్టోరేజీలు కావడం వల్ల లాభాలు రాకుండా, నష్టం వస్తున్న సందర్భంలో , కొన్ని స్టోరేజస్ కావాలనే అనుమానాస్పద స్థితిలో తగులబడుతున్నట్లుగా పేపర్లలో వచ్చింది. మరి రైతులను కాపాడటానికి గాను ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? రైతులు కోల్డ్ స్టోరేజీస్‌లో పెట్టిన వారు చాలా నష్టాలలో వున్నారు.

శ్రీ నోముల నరసింహయ్య :– అధ్యక్షా , మంత్రి గారు చాలా క్షుణ్ణంగా తెలిసిన వారు. కనుక తమ ద్వారా అడిగేదేమంటే, హైదరాబాదులో రైతు బజారు వుంది. చిన్నచిన్న రైతులు పండ్లు, కాయగూరగాయలను అందులో పెట్టి అమ్ముతున్నారు. అయితే సాయంత్రం ఆరు గంటలకల్లా వెళ్లిపోవలసి వస్తుంది. అందువల్ల చాలా వేస్ట్ అవుతున్నది. వారికి గిట్టుబాటు కావడం లేదు. సగానికి సగం ధరకు అమ్ముకోవలసి వస్తున్నది. అందుకని హైదరాబాదు రైతు బజారులో ఏదైనా కోల్డ్ స్టోరేజ్ పెట్టి ఈ రకమైన వారిని ఆదుకోవడానికి ప్రతిపాదన ఏమైనా వుందా? దయచేసి వివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. నరేంద్ర కుమార్ (పొన్నూరు) :– మేడమ్ స్పీకర్ , గౌరవ మంత్రి గారు మార్కెట్ యార్డులలో భూమి లభ్యతకై రాయితీ పథకం యిస్తున్నామని చెప్పారు. మా గుంటూరు జిల్లాలో ఆ విధంగా ఏర్పాటయిన ఒక కోల్డ్ స్టోరేజ్ తగలబడినప్పుడు, దానికి ఎవరైతే పేర్లు వున్నాయో వారు సరైన వారు గాక, బినామీల పేర్ల మీద ట్రాన్సాక్షన్స్ చేసినవారు. ఆరోజు రైతులను ఆదుకునే విధంగా రైతులకు నష్టపరిహారం యివ్వవలసిన పరిస్థితులు వచ్చాయి. కాబట్టి అలాంటివి పునరావృతం కాకుండా ఖచ్చితమైన నియమ నిబంధనలు రూపొందిస్తున్నారా? అలాగే గుంటూరు జిల్లాలో అత్యధికంగా స్టోరేజీలు ఉన్నాయి .. దాదాపు 67, 68 వున్నాయి . కనుక ఈ విధమైన అధిక స్టోరేజీలున్నటువంటి చోట్ల అటువంటి సదుపాయాలను తగ్గించి, లేని చోట్ల యివ్వడానికి ఏమైనా ప్రతిపాదన గూర్చి ఆలోచన చేస్తారా? కొన్ని చోట్ల కొంతమంది రైతులు కట్టలేని విధంగా ధరలు పెట్టడం వలన , రైతులు యిబ్బంది పడుతున్నారు. మరి యిలాంటివి కూడా పునరావృతం కాకుండా చూడాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వి.శోభనాద్రీశ్వర రావు :– అధ్యక్షా, అధిక ప్రోత్సాహకాలు యివ్వడం మంచిదే. కాని వాటి పేరుతో అవసరానికి మించి కోల్డ్ స్టోరేజీల నిర్మాణం గుంటూరులో జరిగింది. అవి పుట్టగొడుగుల్లా అక్కడ ఏర్పడ్డాయి. వాటిని ఈనాడు మిర్చిని స్టోర్

చేయడానికి ఉపయోగిస్తున్నారు. రైతులను మిస్‌లీడ్ చేసి ఇప్పటికంటే తరువాత చాలా ధర వస్తుందని చెప్పి , రైతులను ఆగమని చెప్పి, అందులో మిర్చిని పెడుతున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- తరువాత ధర రాక బ్యాంకు లోను యిప్పించి, ధరలు లేక రైతులతో వడ్డీలను కట్టిస్తున్నారు. ఆ డబ్బులు కూడా కట్టలేని స్థితిలో రైతాంగం వుంది. ఆ తరువాత కోల్డ్ స్టోరేజ్‌లను అనుమానాస్పద స్థితిలో దగ్ధం చేస్తున్నారనే విషయం, నష్టపడటం వంటి విషయాలు మంత్రి గారి దృష్టికి వచ్చిందా?

శ్రీ వి.శోభనాద్రీశ్వర రావు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డి గారు చెప్పిన దానికి నేను యిందాకనే సమాధానం చెప్పాను. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం యిచ్చినటువంటి 6కోట్ల 48 లక్షల 20 యూనిట్స్‌తో మేము గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి రీయింబర్సుమెంట్స్ చేయాలి. అలాంటి తలంపు కూడా మాకు లేదు. Because this is the State Government scheme. గవర్నమెంట్ స్కీము.ఆ స్కీము మేము యిచ్చాము. తేది . 31.3.2001 తో అయిపోతుంది. భవిష్యత్తులో తీసుకోవలసిన స్కీములన్నీ కూడా సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్సు. ఎందుకంటే ఆల్ రెడీ అది కూడా అమలు లోకి వచ్చింది. డూప్లికేషన్ లేకుండా వుండాలని ప్రభుత్వం యొక్క ఆలోచన. తరువాత గౌరవ సభ్యులు గుంటూరులో కోల్డ్ స్టోరేజ్‌లు యిటీవలి కాలంగా దగ్ధం అయ్యాయని చెప్పారు. అలాగే నరేంద్ర గారు , గౌరవనీయులు డా. శివ ప్రసాద్ గారు కూడా చెప్పారు. కొన్ని తప్పులు జరుగుతున్నాయని, అది మా దృష్టికి వచ్చింది. పోలీసు డిపార్ట్‌మెంట్ దానిపై ఎంక్వయిరీ చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. మీరన్నట్లు unremunerative చేయకూడదన్న పని కూడా చేస్తున్నారు. దీనిని భవిష్యత్తులో ఎలా అరికట్టాలో టెండెన్సీని బట్టి ప్రభుత్వం తప్పనిసరిగా ఆలోచించుకొని విధాన నిర్ణయాలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- రైతులు ఆల్‌రెడీ మోసపోయిన వారికి ఏమి చేస్తారు?

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :- సర్వసాధారణంగా కోల్డుస్టోరేజీ రైతు బంధు పథకం క్రింద పెట్టుకోవచ్చు. యజమాని బ్యాంకులతో మాట్లాడి తన కోల్డు స్టోరేజీలలో రైతులు పెట్టుకున్నపుడు వాళ్లకు ఇచ్చిన దానికి అతను ఇన్సూరెన్సు చేసి ఉండటం అవసరం. అలాగే వారు బ్యాంకు గ్యారంటీ ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడిలా ఇస్తున్నారా అనేది తప్పనిసరిగా మేము కనుగొని రైతుల ప్రయోజనాలు కాపాడే చర్యలు తీసుకుంటాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇన్సూరెన్సు చేశారా లేదా, ఫీజు కట్టారా లేదా రైతులకు తెలియదు. రైతులు పెడుతున్నారు, రశీదులు తెచ్చుకుంటున్నారు. అవి ఎక్కడా చూపించకుండా ఉండటం వల్ల రైతులు నష్టపోయారు. రైతులకు నష్టపరిహారం వచ్చే పరిస్థితి లేదు. ఈ రోజు రైతులను ఆదుకోవడానికి ఏం చేస్తారో స్పష్టంగా చెప్పాలి.

శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు :- రైతులు తెలుసుకోవాలి. కంపెనీ ఇన్సూరెన్సు చేసిందా లేదా అనేది. తెలుసుకోకుండా ఉండటం మంచిది కాదు. మనం కూడా కొన్ని విషయాలు ప్రాథమికంగా తెలుసుకోవాలి. వాళ్లు తెలుసుకోనప్పటికీ ప్రభుత్వ పక్షాన తప్పనిసరిగా అన్ని చర్యలూ తీసుకుంటాము.

నరసింహయ్య గారు చెప్పినటువంటి ఈ రైతు బజార్లు చిన్నవి పెడితే బాగుంటుంది. ఇప్పటికే జీరో ఎనర్జీ కోల్డు స్టోరేజీ అంటే అతి తక్కువ ఖర్చుతో ఒకటి రెండు రోజులు వాళ్లు తెచ్చిన పండ్లు, కూరగాయలు మిగిలిపోతే పెట్టుకోడానికి, అవి పాడైపోకుండా ఉండటానికి టెక్నాలజీ ఉంది. రైతు బజార్లలో అటువంటి సదుపాయాలు చేశాము. డాక్టరు గారు చెప్పింది

తప్పనిసరిగా భవిష్యత్తులో ఎక్కడ ఎక్కువ ఉన్నాయో చూసి నీటిని బట్టి, ఎనలైజు చేసి ఎటువంటి చోట డిస్కరేజి చేయాలో చేసి, అవసరమైన చోట్ల ఎంకరేజ్ చేయడానికి తగిన చర్యలు తీసుకుంటాము. తగలబెట్టే పద్ధతులను బాగా డిస్కరేజ్ చేయడానికి హెవీ పీనల్ ప్రొవిజన్సును అలాగే క్రిమినల్ చట్ట పరంగా ఏ విధంగా చర్యలు తీసుకోవాలో కూడా చూసి ఆ విధంగా చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- ఇన్సూరెన్సు కంపెనీ వాళ్లు వాళ్లే తిని రైతులకు ఇవ్వని పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం మధ్యలో ఉండి, రైతులకు ఇచ్చేట్లు చూసుకుంటుందా?
ఉ.9.30

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు చాలా ప్రశ్నలకు సమాధానం చెప్పారు. కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. కర్నాటక మిర్చి రైతులు అక్కడనే ఆర్.అండ్ సి. కట్టి మన రాష్ట్రానికి కోల్డు స్టోరేజి కోసమే ఇక్కడకి తీసుకొని వస్తున్నారు. వాళ్లకి వే బిల్సు ఉన్నాయి. వాళ్లు అనంతపురం, చిత్తూరు జిల్లాలకు వస్తే మన ప్రభుత్వం ఆర్ అండ్ సి కట్టమని వేదిస్తున్నారు. అటువంటిది జరగకుండా ఏమైనా చర్యలు తీసుకుంటారా? మీటింగ్ ఎప్పుడు పెడతారో దయచేసి మీద్వారా చెప్పమని కోరుతున్నాను.

శ్రీ వి. శోభనాదీశ్వరరావు: అద్యక్షా: కర్నాటక రాష్ట్రం నుంచి వచ్చే మిర్చి రైతుల విషయం చెప్పారు . అది తప్పనిసరిగా పరిశీలించి తగు చర్యలు తీసుకొంటాము. అతి త్వరలోనే సమావేశము ఏర్పాటు చేస్తాము. అప్పుడు తమరికి కూడా తెలియపరుస్తాము.

## రాజమండ్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు భవనం

ప్రశ్న నెం .128(2784-ఇ )

శ్రీ జి. బుచ్చయ్యచౌదరిః గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాజమండ్రీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సరైన భవనాల వసతి లేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?
ఆ) సదరు కాలేజీలో తగినన్ని సౌకర్యాలు లేనందున విద్యా ప్రమాణాలు తగ్గిపోతున్న మాట వాస్తవమేనా?
ఇ) భవన వసతి ఇతర సౌకర్యాలను కల్పించడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా?

**ఉన్నత విద్యాశాఖ మంత్రి (శ్రీకరణం రామచంద్రరావు)**

అ) అవునండీ
ఆ) లేదండీ
ఇ) మరమ్మత్తులు, మరుగుదొడ్లు, నీటి సౌకర్యాలు వంటి వాటిని ఏర్పాటు చేయడానికి ఆ కళాశాలకు రూ.3 లక్షల మొత్తాన్ని కేటాయించడ మయింది అదనపు వసతిని కల్పించే ప్రతిపాదన పరిశీలనలో వుంది.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి:అధక్షా, దాదాపు 1500 మంది విద్యార్థులు, విద్యార్థినిలు ఉన్నారు. ఈ కళాశాల బ్రిటీష్‌కాలంలో కట్టిన భవనాలు అనేది యదార్థమేనా? పెంకుటిల్లు అయినందున ఫాల్సు సీలింగ్ ఊడిపోయి పిల్లల మీద పడి పిల్లల ఏకాగ్రత దెబ్బతిన్న విషయం మీ దృష్టికి వచ్చిందా? వారి విద్యా ప్రమాణాల సంఘటన తమరు గమనించారా? అక్కడ 7 కంప్యూటర్ పీస్‌లు ఉంటే 2 పనిచేస్తున్నాయి. మరుగుదొడ్లు, వెయిటింగ్ రూమ్స్, క్లాస్ రూమ్‌లు లేవు. ఆఫీస్ రూమ్ పడుతున్న విషయం మీ దృష్టిలో ఉన్నాదా? పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు డివిజన్ నుంచి కూడా విద్యార్థునులు వస్తున్నారు. ఈ కళాశాల పునర్నిర్మాణం చేయడం కోసం తమరు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? తెలయచేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కరణం రామచంద్రరావు:అధ్యక్షా, ఈ విద్యా సంవత్సరంలో 1020 మంది విద్యార్థులు ఉ న్నారు. ప్రిన్సిపాల్ దగ్గర నుంచి 18 లక్షల రూపాయలతో ఆఫీస్ రూమ్, 6 తరగతి గదులు కావాలని ప్రతిపాదన వచ్చింది. ఇప్పటికే అక్కడ 34 రూములు ఉన్నాయి. రిపేరు చేయవలసిన ఆవసరం ఉన్నాయి అనేది మా దృష్టికి వచ్చింది . కాబట్టి 3 లక్షల రూపాయలు రిపేర్సుకు, మరుగుదొడ్లకు, నీటివసతి కోసం ఇవ్వడం జరిగింది. 18 లక్షల రూపాయాలు కూడా ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లో ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాము. తప్పకుండా ఇస్తాము.

## ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని దేవాలయాలకు ధర్మకర్తృత్వ మండలులను ఏర్పాటుచేయుట

ప్రశ్న నెం .4(1487 )

సర్వశ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి, డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్) : గౌరవనీయులైన దేవాదాయశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాం:

అ1) గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రంలోని అన్నీ దేవాలయాలకు ట్రస్టుబోర్డులను ఏర్పాటు చేయని మాట వాస్తవమేనా?
ఆ) దీని ఫలితంగా అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్న మాట కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, బోర్డులను ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?

**దేవాదాయశాఖ మంత్రి (శ్రీ డి.శివరామరాజు)**

అ) లేదండీ.
ఆ)లేదండీ
ఇ) ట్రస్టు బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

డా.కె.లక్ష్మణ్: అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ఇప్పటివరకు ఎన్ని దేవాలయాలకు ట్రస్టు బోర్డులు వేయడంజరిగింది. ఇంకా ఎన్ని మిగిలి వున్నాయి. భవిషత్తులో ఆదాయం పెరిగినటువంటి దేవాలయాలను ప్రభుత్వ ఆదీనంలోకి తీసుకొని ట్రస్టుబోర్డులు వేసే అవకాశం ఏమైనా ఉన్నదా?

శ్రీ డి.శివరావరాజు: అధ్యక్షా, గతంలో ఈ ట్రస్టుబోర్డులకు ఒక సంవత్సరం మాత్రమే కాల పరిమితి ఉండేది. 18 సంవత్సరములు కనీస వయస్సు ఉండేది. తరువాత 25-9-2000 నాడు సంవత్సరం కాల పరిమితిని 2 సంవత్సరాలకు పెంచుతూ, 18 సంవత్సరములను 35 సంవత్సరముల పెంచుతూ ఈ సభ బిల్లును పాస్ చేసింది. దీనిని 6 నెలలు ప్రాసెస్ చేశాము. నోటిఫికేషన్ ఇచ్చి 15 రోజులు అవకాశం ఇవ్వాలి. ఆ వచ్చిన అప్లికేషన్సు పరిశీలించిన మీదట ట్రస్టు బోర్డులు వేయడం జరుగుతోంది. గతంలో ఇంద్రసేనారెడ్డిగారికి ఈ సభలో హామీ ఇచ్చిన వెంటనే ట్రస్టు బోర్డ్సు వేయడం మొదలైనది. ఇప్పటికి వరకు 130 ట్రస్టు బోర్డులు వేయడం జరిగింది. ఈ నెల ఆఖరు లోపల మొత్తం ఇంచుమించు 5,6 వేల ట్రస్టు బోర్డులను వేయడం జరుగుతోంది. 5 వేల రూపాయలు ఆదాయం దాటిన వాటికి కూడా ట్రస్టు బోర్డులు వేయడానికి ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

## మహబూబ్‌నగర్ జిల్లాలోని నెట్టంపాడు ప్రాజెక్టు

ప్రశ్న నెం .137(1640-పి )

సర్వశ్రీ కె.దయాకరరెడ్డి (అమరచింత) , జి.జయపాల్‌యాదవ్ (కల్వకుర్తి) , ఆర్.రవీంద్రనాద్‌రెడ్డి (అలంపూర్) , వై.ఎల్లారెడ్డి (మక్తల్) , జి.భీముడు (గద్వాల్) , పి.రాములు (అచ్చంపేట) ః గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ఆంధ్రప్రదేశ్‌లోని మహబుబ్‌నగర్ జిల్లాకు చెందిన గద్వాల్, అలంపూర్ తాలుకాలలోని భూములకు సాగునీరు అందించడానికి ఎగువ కృష్ణా ప్రాజెక్టు కుడి గట్టు కాలువను విస్తరింప చేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
ఆ) ఎత్తిపోతల సాగునీటి ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్, అలంపూర్ తాలూకాలలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ఉద్దేశించిన నెట్టంపాడు ప్రాజెక్టు పై ప్రతిపాదనలను తీర్చగలదా?
ఇ) అయితే, ఈ ప్రాజెక్టులు ఏదశలో వున్నాయి?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎం. వెంకటేశ్వరరావు)**

అ) లేదండీ.
ఆ) అవునండీ మహబూబ్‌నగర్ జిల్లా, గద్వాల్, ఆలంపూర్ తాలూకాలలోని భూములకు సాగునీరు అందించడానికి ఎగువ కృష్ణా ప్రాజెక్టు కుడిగట్టు కాలువ విస్తరణ క్రింద ప్రతిపాదించిన ఆయకట్టు కొంతభాగం ఇదివరకే పని జరుగుతున్న ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కుడి కాలువ, క్రింద కొంతభాగం ప్రతిపాదితి నెట్టంపాడు ఎత్తిపోతల సాగునీటి పథకం క్రింద ఉన్నది.
ఇ) ఆంధ్రప్రదేశ్ భూభాగంలోని ఎగువ కృష్ణా ప్రాజెక్టు క్రింద 54.40 టి.ఎం .సి లనీటిని వినియో గించుకోవాలనే మన రాష్ట్రం డిమాండును కృష్ణా జలాల వివాద ట్రిబ్యునలు తిరస్కరించింది. నెట్టంపాడు ఎత్తిపోతల సాగునీటి పథకం ప్రస్తుత దశకు సంబంధించి ఊకొట్టివాగు ప్రాజెక్టును బ్యాలెన్సు రిజర్వాయరుగా మార్పు చేయడంవల్ల కేటాయించిన 1.90 టి.ఎం .సిల నీరు, జూరాల ప్రాజెక్టు కుడికాలువ లైనింగ్ మూలంగా ఆదా అయ్యే 0.715 టి.ఎం సి.ల నీరు మొత్తం 2.615 టి.ఎం సి.ల మిగులు

నీటిని వినియోగిస్తూ 27,000 ఎకరాల మేరకు సాగునీటి సదుపాయాలను సమకూర్చడానికి ఒకటవ దశ కోసం సవవిరమైన దర్యాప్తు పని పూర్తియింది. సవివరమైన ప్రాజెక్టు నివేదికను రూపొందించడవుతున్నది.
ఉ.9.40

శ్రీ కె. దయాకరరెడ్డి: మేడమ్ స్పీకర్, నేను రెండు విషయాలు అడగదలచాను. ఎగువ కృష్ణా ప్రాజెక్ట్ మన రాష్ట్ర బోర్డర్‌కు 10 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయినందువలన, రీఆర్గనైజేషన్‌లో మనం నష్టపోకపోయినట్లయితే గద్వాల్, ఆలంపూర్ తాలూకాలలో సుమారు 2 లక్షల ఎకరాల పైచిలుకు భూమి సాగులోకి వచ్చే మాట వాస్తవమేనా? కర్ణాటకతో నెగోషియేట్ చేసి ఈ 2 లక్షల ఎకరాలను సాగులోకి తీసుకురావటానికి ప్రయత్నం చేస్తారా? ప్రతిపాదిత నెట్టెంపాడు ప్రాజెక్ట్ క్రింద ఎన్ని ఎకరాలు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగులోకి తీసుకురావాలనే ప్రతిపాదన ఉన్నది? అది ఎప్పటిలోగా పూర్తిచేస్తారు?

శ్రీ ఎమ్. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, 1932లో అప్పర్ కృష్ణా పథకం క్రింద గద్వాల్, ఆలంపూర్ తాలూకాలలో 1,80,000 ఎకరాలు సాగులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో అప్పట్లో ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేయటం జరిగింది. తరువాత రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్ ముందు ఈ ప్రాజెక్ట్ గురించి చర్చించి అప్పర్ కృష్ణా కెనాల్‌ను ఎక్స్‌టెండ్ చేయాలని కోరటం జరిగింది. ఈ ప్రాజెక్ట్ ఆమోదం పొందలేదని, అప్పటికి ఎటువంటి పనులు మొదలుకాలేదని దీనిని ట్రిబ్యునల్ తిరస్కరించింది. అవన్నీ దృష్టిలో పెట్టుకుని మన రాష్ట్రంలో ఉన్నటువంటి జూరాల ప్రాజెక్ట్ క్రింద, అదేవిధంగా నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ క్రింద గతంలో భావించిన 1,80,000 ఎకరాలు సాగులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఫేజ్ –1 క్రింద అందుకు కావలసిన నీటిని లైనింగ్‌ద్వారాగాని లేక శెట్టివాగు ద్వారా వచ్చే నీటిని కలుపుకోవటంద్వారాగాని చేయాలనే ఉద్దేశ్యంతోఈ ప్రాజక్ట్‌ను మొదలుపెట్టటం జరిగింది. ఈ ఫేజ్ క్లియర్ అయిన తరువాత సెకండ్ ఫేజ్‌లో మిగిలిన భూభాగాన్ని సాగులోకి తీసుకురావటానికి ప్రయత్నం చేస్తాము. ఆవిధంగా ఫేజ్‌వైజ్‌గా మా వద్ద అంచనాలు ఉన్నాయి.

## సి.ఎం.ఇ.వై. పథకం పనితీరు

ప్రశ్న నెం.45 (835)

సర్వశ్రీ ఎం. శివన్నాయుడు (పార్వతీపురం) , కె. లక్ష్మణ్, ప్రేమ్‌సింగ్ రాథోర్ (మహరాజ్‌గంజ్) , ఎం. ధర్మారావు (హనుమకొండ) , జి. రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) ః గౌరవనీయులైన ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం, యువజన సర్వీసులు, స్వయం ఉపాధి శాఖామంత్రిగారు, దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) రాష్ట్రంలో ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం క్రింద మంజూరైన యూనిట్లలో సుమారు 1/3వ వంతు యూనిట్లు పనిచేయనందున, కేవలం తూర్పుగోదావరి జిల్లాలోనే సుమారు 140 యూనిట్లను మూసివేసినందున రాష్ట్ర ఖజానాకు ఒక కోటి రూపాయలు నష్టం వాటిల్లుతున్న విషయం నిజమేనా?
ఆ) అయితే తనిఖీ సమయంలో అట్టి బోగస్ యూనిట్లను ఎన్నింటిని గుర్తించారు? ఈ విషయమై జిల్లావారీ వివరాలను సభా సమక్షంలో ఉంచుతారా?

**శ్రీ టి. సీతారాం:**

అ) ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం తూర్పుగోదావరి జిల్లాలో సక్రమంగా అమలుజరగడంలేదనే విషయం వాస్తవం కాదు. ఎ.పి.ఐ.టి.సి.ఓ., ఎ.పి.పి.సి., ఎన్.ఐ.ఎస్.ఐ.ఇ.టి. 2000 సంవత్సరంలో జనవరి 27, ఫిబ్రవరి 5వ తేదీల మధ్య ఆంధ్రప్రదేశ్ లోని 23 జిల్లాలన్నింటిలో ర్యాపిడ్ అప్రయిజల్ సర్వేను నిర్వహించాయి. రాష్ట్రంలో ప్రారంభించబడిన యూనిట్లలో 92.85 శాతం యూనిట్లు పూర్తిగా పనిచేస్తున్నాయని 7.15 శాతం యూనిట్లు పనిచేయడంలేదని లేదా అసలు ఏర్పాటుచేయలేదని సర్వేలో వెల్లడయింది. పనిచేయని యూనిట్లకు శిక్షణ ఇవ్వడం, రెవెన్యూ రికవరి చట్టం గురించి పూర్తి అవగాహన కల్పించడం ద్వారా అవి పనిచేసేట్లు చేయడానికై, ముఖ్యమంత్రి యువశక్తి కార్యక్రమం నిధులను దుర్వినియోగం చేసిన, నిరుపయోగపరచిన , అసలు ఏర్పాటుచేయని యూనిట్లపై ఐ.పి.సి.420 సెక్షను క్రింద ఛీటింగ్ కేసులను బుక్‌చేసేట్లు చేయడానికై తగిన చర్యలు తీసుకోవలసినదిగా సి.ఇ.ఓ.లు అందరికీ ఆదేశాలు ఇవ్వడమైనది.

ఆ) బోగస్ యూనిట్లు ఏవీలేవు. 7.15 శాతం యూనిట్లు పనిచేయడం లేదని లేదా ఏర్పాటుచేయలేదని కనుగొనడమైనది. తగిన శిక్షణ ఇవ్వడం, ఇతర సౌకర్యాలను కల్పించడం ద్వారా రాష్ట్రంలోని మిగిలిన 7.15 శాతం యూనిట్లను పునరుద్దరించడానికి వీలుగా చర్యలను తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్లకూ, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారులకు ఆదేశాలు జారీచేయడమైనది. జిల్లావారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమైనది.

శ్రీ ఎం. శివన్నాయుడు: అధ్యక్షా, ముఖ్యమంత్రి యువశక్తి పథకం ప్రారంభించి ఆశయం మంచిదైనా, అమలుచేయటంలో మాత్రం ఆశయానికి విరుద్ధంగా జరుగుతున్నది. ఇది కొన్ని గ్రూపుల లేక కొందరు వ్యక్తుల స్వార్థానికి ఉపయోగించబడుతుందన్నది వాస్తవం. నేను మంత్రిగారిని మీ ద్వారా ఒక విషయం కోరుతున్నాను. మా జిల్లాలో సి.ఎం.ఇ.వై. పథకంలో బోగస్ యూనిట్లు ఎంక్వయిరీ గురించి కాలేజ్ స్టూడెంట్స్‌తో ఒక కమిటి వేయటం జరిగింది. ఆ కమిటి ఏయే యూనిట్లను బోగస్ యూనిట్లుగా గుర్తించింది? ఈ జిల్లాలో సి.ఎం.ఇ.వై. పథకం తాలూకా పరిస్థితి ఏమిటని నేను సి.ఇ.ఓ.ను కోరగా వారు నాకిచ్చిన సమాధానమేమంటే విజయనగరం జిల్లాలో 1997-98లో 201 యూనిట్లు 1998-99లో 634 యూనిట్లు 1999-2000 సంవత్సరంలో 469 యూనిట్లు, మొత్తం కలిపి 1304 యూనిట్లు స్థాపించటానికి ఆర్థిక సహాయం అందించటం జరిగినట్లు తెలిపారు. అయితే ఇందులో 57 యూనిట్లే మూతపడిపోగా, 91 యూనిట్లు సరిగా పనిచేయనట్లు గుర్తించటం జరిగిందని వారు నాకు ఈ సందర్భంగా తెలియచేయటం జరిగింది. 57 యూనిట్లు మూతపడినట్లు, 91 యూనిట్లు పనిచేయనట్లు దేని ఆధారంగా గుర్తించటం జరిగిందని నేను ప్రశ్నించగా 57 యూనిట్లకు కనీసం బోర్డ్ కూడా లేదని, ఆ వ్యక్తులు కూడా కన్పించని కారణంగా వాటిని బోగస్ యూనిట్లుగా పరిగణించామని, మిగిలిన 91 యూనిట్లకు బోర్డ్‌లు ఉన్నప్పటికీ ఉద్దేశించబడిన స్కీమ్ తాలూకా కార్యక్రమాలేవీ అక్కడ జరగటంలేదు కాబట్టి వాటిని పనిచేయని యూనిట్లుగా గుర్తించామని వారు నాకు తెలియచేశారు. తగిన ఆదేశాలు ఇచ్చి వాటిని రెండు, మూడు నెలల్లో పనిచేపిస్తామని వారు నాకు తెలియచెప్పటం జరిగింది. గత రెండు, మూడు నెలల్లో ఆ 91 యూనిట్లలో వేటినైనా పనిచేపించగలిగారా? 57 యూనిట్లకు సంబంధించి డబ్బు రెవెన్యూ రికవరి యాక్ట్ క్రింద వసూలు చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై ఇప్పటివరకు తీసుకున్న చర్యలేమని మంత్రిగారు తెలియపరచాలని కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం: గౌరవసభ్యులు చెప్పినదానితో ప్రభుత్వం కొంతవరకు ఏకీభవిస్తుంది. ర్యాపిడ్ ఎప్రయిజల్ సర్వే జరిపిన తరువాత 18% నుండి 21% వరకు దుర్వినియోగం జరిగిన మాట వాస్తవమని తేలింది. దీనిని ప్రభుత్వం కూడా అంగీకరిస్తోంది. అయితే ఈనాడు రెవెన్యూ రికవరి యాక్ట్ క్రింద మనం చట్టం తెచ్చుకున్నాము. విజయనగరంకు సంబంధించి 57 కేసులు బుక్‌చేశాము. ఇప్పటివరకు రూ.2,86,000 రికవరి చేశాము.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : మేడమ్, ఇందులో చాలా అవకతవకలు జరిగాయి. దీనిపై షార్ట్ డిస్కషన్ తీసుకోండి.

డా. కె. లక్ష్మణ్ : అదంతా సవ్యదూరం.

(అంతరాయం)

శ్రీ టి. సీతారాం: మేడమ్‌గారు అవకాశం ఇస్తే దీనిపై స్పెషల్ డిబేట్‌కైనా సిద్ధమే. నేను లాస్ట్ టైమ్ కూడా చెప్పాను.

శ్రీ డి. నాగేందర్: గుంటూరు, మెదక్, వరంగల్, నిజామాబాద్‌లలో అధికారులు ఎట్లా చేస్తున్నారో ఒక్కసారి చూడండి.

శ్రీ టి. సీతారాం: నేను చాలా స్పష్టంగా స్టేట్‌మెంట్ ఇచ్చాను. జిల్లాలవారీగా ప్రతి యూనిట్‌ను సర్వే చేయటం జరిగింది. డిపార్ట్‌మెంట ల్ సర్వే చేస్తే అనుమానాలకు తావిచ్చిన ట్లవుతుందనే ఉద్దేశ్యంతో స్వతంత్ర్య ప్రతిపత్తి కలిగిన సంస్థలచేత , ఎ.పి.ఐ.టి.సి.ఓ., ఎన్.ఐ.ఎస్.ఐ.ఇ.టి., మరియు ప్రొడక్టివ్ కౌన్సిల్‌లచే సర్వే చేపించటం జరిగింది.

డా. కె. లక్ష్మణ్ : వారు చేసింది కూడా బోగస్ సర్వేనే. Shall we go to any Assembly constituency?

SRI T. SEETHARAM: Let me complete. I am very clear, Government is very clear on this issue.

శ్రీ డి. నాగేందర్: షార్ట్ డిస్కషన్ తీసుకోండి, పోస్ట్‌పోన్ చేయండి.

మేడమ్ స్పీకర్: ఏమిటండీ ఇది?

(అంతరాయం)

ఉ.9-50

శ్రీ డి.నాగేందర్ః మేడమ్, ఈ క్వశ్చన్‌ను పోస్ట్‌పోన్ చేసి షార్ట్ డిస్కషన్ క్రింద అలౌ చేయండి. ఎందుకంటే ఇందులో అవకతవకలు జరుగుతున్నాయి.

శ్రీటి.సీతారామ్ః గవర్నమెంట్ ఈజ్ ఆల్సో నాట్ డినైయింగ్ ది ఫ్యాక్ట్. వాస్తవానికి కొన్ని నాన్-పెర్ఫార్మెన్స్, కొన్ని నాన్ ఎగ్జిస్టెన్స్ కేసుల వంటివి ఉన్నాయి. మేము చాలా స్పష్టంగా వీటి మీద ఎంక్వైరీ జరిపించాము.ఆగస్టు,2000లో ఆర్.ఆర్.యాక్ట్ క్రింద రు.57,64,000/- రికవరీ చేశాము.ఇలాంటివి టైం అండ్ అగైన్ ఎప్పటికప్పుడు చేస్తున్నాము.ఫిబ్రవరి, 2000లో రు.1,29,78,000/- రికవరీ చేశాము. మేము ఎప్పటి కప్పుడు ఇటువంటి వాటి మీద ఎంక్వైరీ జరిపిస్తున్నాము, వెరిఫికేషన్ చేయిస్తున్నాము.వీలైనంత మేరకు పకడ్బందీగా దీనిని నిర్వహించాలనే ఆలోచనతో ప్రభుత్వముందని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను. ఎందుకంటే కోట్లాది రూపాయలతో నిర్వహించే ఈ స్కీమును ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా ఎప్పటికప్పుడు తగిన యాక్షన్ తీసుకుంటున్నాము. ప్రభుత్వానికి మంచిపేరు రావాలనే ఆలోచనతో ఈ స్కీమును నిర్వహిస్తున్నాము. అందుకే మొన్న మెదక్‌లో, వరంగల్‌లో, అదేవిధంగా గుంటూరులోనూ నిన్న హైదరాబాదు, సికింద్రాబాదు లాంటి చోట్ల రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని మేనేజర్లను ఇమ్మీడియట్‌గా సస్పెండ్ చేశాము. ఎటువంటి అవకతకలు జరిగినా గతంలో కూడా అధికార్లను సస్పెండ్ చేయడం జరిగింది. ప్రభుత్వం ఇందులో చాలా చిత్తశుద్ధితో ఎలాంటి వకతవకలకు తావులేని విధంగా , ఓపెన్ మైండ్‌తో ఉంది. గౌ.స్పీకర్ గారిని దీని మీద గౌ.సభ్యులు ప్రత్యేక డిస్కషన్‌కు అలౌ చేయమంటున్నారు

కాబట్టి స్పీకర్ గారు అలా చేస్తే మాకు అభ్యంతరం లేదు.  అలా చేసినప్పుడు వారు కూడా తమ సలహాలను ఇవ్వవచ్చు. ప్రభుత్వం ఈ స్కీమును ఆషామాషీగా తీసుకోవడం లేదని వారికి తెలియజేసుకుంటున్నాను.

మేడమ్ స్పీకర్‌ః ఐ విల్ స్పీక్ విత్ ఆల్ ఫ్లోర్ లీడర్స్.

శ్రీ డి. నాగేందర్‌ః ఫ్లోర్ లీడర్ల మీటింగ్‌తో ఏమవుతుంది మేడమ్?

మేడమ్ స్పీకర్‌ః ఫ్లోర్ లీడర్ల మీటింగ్ పెడితే ఏమీ కాదా? వాట్ ఆర్యూ టాకింగ్?

శ్రీడి.నాగేందర్‌ః లాస్ట్ టైం కూడా ఇదే చెప్పారు. లాస్ట్ టైం చెప్పిన దానికి దీనికీ కేవలం ఫిగర్స్ మార్చారు. అంతే తప్ప తేడా ఏముంది?

మేడమ్ స్పీకర్‌ః ఆల్ ఫ్లోర్ లీడర్లతో మాట్లాడిన తరువాత  షార్ట్ డిస్కషన్ తీసుకోవాలా వద్దా అనేది అప్పుడు నిర్ణయించవచ్చు. ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్....

## రాష్ట్ర సరిహద్దులవద్దగల ఏకీకృత చెక్‌పోస్టులను పటిష్టపరచుట

ప్రశ్న నెం .65(1638)

సర్వశ్రీ డి.వి.బాలవర్ధన రావు, ఎన్.స్వామిదాస్, ఎస్.చంద్రమోహన రెడ్డి, కె.జయరాం, రమేష్ రాథోడ్, పల్లె రఘునాథరెడ్డి, ఆర్ .శోభః   గౌరవనీయులైన వాణిజ్య పన్నుల శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?
అ.రాష్ట్ర సరిహద్దుల వద్ద ఏకీకృత చెక్‌పోస్టులను పటిష్టపరచడం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?
ఆ.ఈ విషయంలో ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు అందిన విషయం నిజమేనా?
ఇ.అయితే, అందిన ఫిర్యాదులపై ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**వాణిజ్య పన్నుల శాఖా మంత్రి (శ్రీమతి.జె.లక్ష్మీపద్మావతి ) ః**

అ)ఇంపాక్ట్ ఇంటిగ్రేటెడ్ మేనేజిమెంట్ ప్రోగ్రామ్ ఫర్ ఆటోమేషన్ ఇన్ కమర్షియల్ ట్యాక్సెస్ డిపార్ట్‌మెంట్ అనే కార్యక్రమం ద్వారా సరిహద్దు చెక్‌పోస్టులు, ఏకీకృత చెక్‌పోస్టుల విషయంలో మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధిపరచాలని, కంప్యూటరీకరణ సదుపాయాలను పెంచాలని ఉద్దేశించడమయింది.
ఆ) అవునండీ.
ఇ)సమస్యల పరిష్కారంలో భాగంగా సీనియర్ అధికారులు ఏకీకృత చెక్‌పోస్టులను సందర్శిస్తూ సంబంధి తశాఖలన్నింటితో ఏకీకృత చెక్‌పోస్టుల వద్ద నెలవారీ సంప్రదింపు సమావేశాలను నిర్వహిస్తున్నారు. ఏకీకృత చెక్‌పోస్టుల విషయంలో సమన్వయాన్ని పెంపొందించడానికి పొరుగు రాష్ట్రాల అధికారులతో రెగ్యులర్‌గా సమావేశాలను కూడా నిర్వహించడమవుతున్నది.

శ్రీ ఎస్.చంద్రమోహన్ రెడ్డిః అధ్యక్షా, ఈ ఇంపాక్ట్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా చెక్‌పోస్టులను స్ట్రెంగ్తెన్ చేశాము, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేశామని గౌ.మంత్రివర్యులు చెప్పారు. దాదాపు ఆరు, ఏడు సంవత్సరాల నుండి ఈ ఇంటిగ్రేటెడ్

చెక్‌పోస్టులకు సంబంధించిన సెంట్రల్ టర్మినల్‌ను డీసీ ఆఫీసుకు కనెక్ట్ చేశారు. ఈ కంప్యూటర్ ఇన్‌ఫర్మేషన్ ద్వారా చెక్‌పోస్టుల దగ్గర ఉన్న డీలర్స్‌కు సంబంధించిన సమాచారం ఆధారంగా డీసీలు ఓవర్ చెక్ చేసే అవకాశముంది. ఆ విధమైన అవకాశం ద్వారా ఎన్ని కేసులను బుక్ చేశారు? తద్వారా ఎంత అదనపు రెవిన్యూ రాబట్టగలిగారు? అదేవిధంగా పార్సెల్ సర్వీసుల ద్వారా వెళ్లే సరుకులకు సంబంధించి లోపల ఉన్న సరుకుకు, వేబిల్లులో ఉన్న వాటికి తేడాలు ఏమైనా ఉంటున్నాయన్న విషయాన్ని గమనిస్తున్నారా? ఆ విధంగాచెక్ చేయడం వల్ల ఏసీటీఓలు, డీసీటీఓలు ఎన్ని కేసులను బుక్ చేశారు? స్టేట్ బోర్డర్‌లలో దాదాపు అర కిలోమీటర్ పరిధి వరకు వెళ్లి ఓవర్ చెక్ చేసే అవకాశముంది. అటువంటి చెకింగులను చేసి ఎన్నికేసులను బుక్‌చేసి ఎంతమంది ట్యాక్స్ ఎవేడర్స్‌నుండి ఎంత రెవిన్యూ రాబట్టగలిగారో తెలుపవలసిందిగా మంత్రివర్యులను తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి జె.లక్ష్మీ పద్మావతిః ఈ ఇంపాక్ట్ ద్వారా 19 కేసులను కనుగొనడం జరిగింది. బోర్డర్ చెక్‌పోస్టులలో 61 కేసులను గుర్తించడం జరిగింది. సిబ్బంది ప్రతి చోటా కూడా తమ విధులను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. కంప్యూటరైజేషన్ వల్ల ఎప్పటికప్పుడు ఆఫీసర్లతో క్రాస్ చెక్ చేయడం జరుగుతున్నది. ఈ కంప్యూటరైజేషన్ ప్రోగ్రామ్ ఇంకా క ంప్లీట్ కాలేదు. అన్ని చోట్లా కంప్యూటరైజేషన్ చేసి నెట్‌వర్క్‌నుఏర్పాటు చేసుకున్న అనంతరం సామర్థ్యం ఇంకా పెరగడానికి అవకాశమున్నది. ప్రస్తుతం డివిజనల్ స్థాయి అధికారులకు సంబంధించిన ఆఫీసులను కంప్యూటరైజేషన్ చేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి ఆ విధంగా అన్ని స్థాయిల్లో కూడా కంప్యూటరైజేషన్ చేసి నెట్‌వర్క్ సిస్టంను ఏర్పాటు చేయడం ద్వారా డిపార్ట్‌మెంట్ సామర్థ్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని గౌ.సభ్యులకు తెలియజేస్తున్నాను.

## ఎ.పిఎస్.ఆర్.టి.సి. సివిల్ ఇంజనీరింగ్ పనులలో కాంట్రాక్టు నియామకాలు

**ప్రశ్న నెం .35 (561)**

సర్వశ్రీఎ.విఠల్ రెడ్డి (రామాయంపేట) , పి.లక్ష్మయ్య (జనగాం) , డి.ఎస్.రెడ్యానాయక్ (డోర్నకల్) , ఎన్.నరసింహయ్య, కె.వెంకట రెడి (నల్గొండ) , ఎస్.రాజయ్య (భద్రాచలం) , ఎస్.ఉదయభాను (జగ్గయ్యపేట) , వై.ఎస్.రాజశేఖర రెడ్డి (పులివెందల) , ఎం .వి.మైసూరా రెడ్డిః గౌరవనీయులైన రాష్ట్ర రోడ్లు, భవనాలా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో రెగ్యులర్ సివిల్ ఇంజనీరిగ్ పనులలో కాంట్రాక్టు ప్రాపతిపదికన ఎమైనా అభ్యర్డులను నియమించారా? అయితే వాటి వివరాలు ఏమిటి? అందుకు గల కారణాలేమిటి?
ఆ.కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఈ నియామకాలు జరిపారా? ఈ నియామకాలకు బాధ్యులైన వ్యక్తులపైఏదైనా చర్య తీసుకున్నారా?
ఇ. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు సంచిత వేతనంపై ఆంధ్రప్రదేశే రాష్ట్ర రోడ్డు ంవాణా సంస్థ ఉపాధిని కల్పిస్తున్న విషయం కూడా నిజమేనా? అయితే అందుకు గల కారణాలేమిటి?
డి. అట్టి నియామకాలు సర్వీసులో ఉన్న ఉద్యోగులకు పదోన్నతి కల్పించడానికి , నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించడానికి ఆటంకం కలిగిస్తున్నాయా?

రవాణా శాఖ మంత్రి (శ్రీ బి.వి.మోహన్ రెడ్డి):

అ. లేదండీ.
ఆ.ఈ ప్రశ్నకు తావు లేదు.
ఇ.అవునండీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కొందరు పదవీ విరమణ చేసిన డ్రైవర్లను కాంట్రాక్టు ప్రాతిపదికన డిపోల గ్యారేజీల లోపల వాహనాలను పార్కింగ్ చేసే కార్యం కోసం వినియోగించుకుంటున్నది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పదవీ విరమణ చేసిన ఉద్యోగులను సంచిత ప్రతిఫలంపై ప్రయాణికులను గైడ్ చేయడానికి, క్రమబద్ధం చేయడానికి ముఖ్యమైన ట్రాఫిక్ పాయింట్లలో లోడర్లు/ప్యాసెంజర్ గైడ్స్‌గా కూడా వినియోగించుకుంటున్నది.
డి.లేదండీ.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు చెప్పిన సమాధానం లో స్పష్టత లేదు. ప్రత్యేకించి ఏప్రశ్నకు సంబంధించి గత పది సంవత్సరాల నుండి సుమారుగా 350 మంది రకరకాలైన విభాగాలలో పని చేస్తున్న మాట వాస్తవం కాదా? ఈ విధంగా చేయడం వల్ల పదోన్నతులు రాకుండా నిలిచిపోయాయి. తల్లే విషం పెడుతుంటే ఇక చేయగలిగింది ఏముంది? బి ప్రశ్నకు తావు లేదన్నారు. దీనికి సంబంధించినంత వరకు మనమే చట్టాలను చేసి వాటిని మనమే పాటించకపోతే ఎలా?సి. ప్రశ్నకు కొంతమంది రిటైర్ అయిన డ్రైవర్లను తీసుకున్నామన్నారు. దీనివల్ల రెగ్యులర్‌గా పనిచేస్తున్న వాళ్లకు ప్రమోషన్ అవకాశాలు దెబ్బతింటున్నాయి. ఏనుగుకు చూడడానికి ఒకటి, మేయడానికి ఒకటి చొప్పున రెండు దంతాలుంటాయన్నట్లు మన నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా పోతుంటే మరోపక్క రిటైర్ అయిన వాళ్లను తీసుకోవడం వల్ల అటు ప్రమోషన్లు నిలిచిపోయాయి, ఇటు నిరుద్యోగులకు ఉద్యోగాలూ లేకుండా పోయాయి.

శ్రీ బి.వి.మోహన్ రెడ్డి: అధ్యక్షా లేబర్ సప్లై కాంట్రాక్ట్ ద్వారా ఏదో చిన్న చిన్న పనులకు ఉపయోగించుకోవడం కోసం కొంతమందిని తీసుకున్నాము. డిపోలలో గానీ, బస్ స్టేషన్లలో గాని మెయింటెనెన్స్ కోసం వాళ్లను తీసుకోవడం జరిగింది. ఆ విధంగా మూడు వందల మంది పనిచేస్తున్నారు. వాళ్లు కూడా కోర్టుకు వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకున్నారు. అందువల్ల వారిని కంటిన్యూ చేయవలసివస్తున్నది. వాళ్లను ట్రాఫిక్ రద్దీ ప్రాంతాలలో ప్రయాణికులను గైడ్ చేయడానికి, క్రమబద్ధం చేయడానికి కన్సాలిడేటెడ్ పే మీద టెంపరరీగాతీసుకోవడం జరిగింది. అంతే తప్ప వేరే ఉద్దేశాలు లేవని గౌ .సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.
ఉ 10.00

అదేవిధంగా ఉద్యోగాలు సరిగా లేవని వారు చెబుతున్నారు. ఉద్యోగాలను ఇవ్వడం కోసం ఏవిధంగా చేస్తున్నామో మీకు తెలుసు . నాదగ్గర వున్న లెక్కల ప్రకారం ప్రస్తుత సంవత్సరంలో దాదాపు 1360 మంది డ్రైవర్లను తీసుకోవడం జరిగింది. అదేవిధంగా ఈ సంవత్సరం 1520 మంది కండక్టర్లను కూడా తీసుకోవడం జరిగింది, మహిళలు కూడా 550 మంది వున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆర్‌టిసి ఇచ్చినన్ని ఉద్యోగాలు ఏ డిపార్టుమెంటు ఇవ్వలేదు. లేడీ కండక్టర్లుగాని, డ్రైవర్లను గాని పెద్ద మొత్తంలో తీసుకుంటోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## తెనాలి పట్టణంలో పరిశ్రమల కారణంగా కాలుష్యం

**షార్ట్ నోటీస్ క్వశ్చన్ నెం .180-సి(2787-యు)ః**

డా గోగినేని ఉమ (తెనాలి) ః గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గుంటూరు జిల్లా, తెనాలి పట్టణంలోని బియ్యం మిల్లులు, ఇతర మిల్లులు కాలుష్యాన్ని కలిగిస్తున్న విషయం నిజమేనా?
ఆ) అయితే, ఆ కాలుష్యాన్ని నియంత్రించడానికి తీసుకున్న చర్య ఏమిటి?

**అడవులు, పర్యావరణ, శాస్త్ర, సాంకేతిక శాఖా మంత్రి(శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడు)ః**

అ) అవునండీ

ఆ) గుంటూరు జిల్లా, తెనాలి పట్టణం, పాండురంగపేట నివాసుల నుండి 7.9.2000 తేదీన ఫిర్యాదు అందిన మీదట, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి, 30.10.2000 న యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ మానీటరింగ్, నాయస్ మానీటరింగ్ పరీక్షలను నిర్వహించారు. అ ప్రాంతంలో వ్యాపించి వున్న వాయువులో సెస్పెండెడ్ పర్టిక్యులేట్ మేటర్ 2163.07 యుజి/ఎం3 ఉన్నట్లు, నివాస ప్రాంతాల్లో వాస్తవంగా ఉండాల్సిన ప్రమాణాలకు మించి వున్నట్లు, (అంటే 200 యుజి/ఎం3 ప్రమాణాల కంటె పది రెట్లు ఎక్కువ వున్నది) ఆ విశ్లేషణ నివేదికలో వెల్లడైంది. 55 డిబి(ఎ) స్థాయిలో వుండే శబ్ద కాలుష్య స్థాయి 65 నుండి 75 డిబి(ఎ) వరకు వున్నట్లు కనుగొనడమైంది. అందువలన ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రమాణాలను ఆ పరిశ్రమలు పాటించనందున వాటిపై బోర్డు చట్టపరమైన చర్యలను ప్రారంభించింది.

డా. జి. ఉమః అధ్యక్షా, జనాభా పెరుగుదల వల్ల, ఈరోజు పట్టణాల విస్తీర్ణం పెరగడం వల్ల మా తెనాలి పట్టణంలో మిల్లులు, కొన్ని కార్ఖానాలు నివాస స్థలాల మధ్యలో వుండడం వల్ల అక్కడి ప్రజలు చాలా అసౌకర్యాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ఈ మిల్లుల నుంచి వస్తున్న దుమ్ము, ధూళి వల్ల వృద్ధులు, చిన్న పిల్లలు చాలామంది అస్తమా , ఇతర ఎలర్జిక్ డిజార్డర్స్ తో బాధ పడుతున్నారు. ఈవిషయానికి సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఒక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈరోజుకు కూడా సంబంధిత అధికారులు వచ్చి అక్కడ కాలుష్యాన్ని తగ్గించడం కోసం ఎటువంటి పరికరాలు ఉపయోగించవలసి వుంటుందనే విషయానికి సంబంధించి తగిన సూచనలు చేయడం జరుగలేదు. కావున మంత్రిగారిని కోరేదేమంటే, సంబంధిత అధికారులకు ఈ విషయంపై తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్నపాత్రుడుః అధ్యక్షా, తెనాలి పట్టణంలో గల పాండురంగపేటలో నాలుగు రైస్ మిల్లులు, 6 షా మిల్లులు, 4 దాల్ మిల్లులు, 1 బాయిల్డ్ రైస్ మిల్లు, మొత్తం 15 ఇండస్ట్రీస్ వున్నాయి. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి ఇవి లీస్ట్ కేటగిరిలో వున్నాయి. ఈ ఇండస్ట్రీస్ స్టార్టింగ్ పర్మిషన్‌కు, పిసిబి కు ఎటువంటి సంబంధం లేదు. అందులో వుండే 67 కేటగిరీల నుంచి ఇవి మినహాయింపబడ్డాయి. వీటికి జిల్లా పరిశ్రమల శాఖ నుంచి పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఫిర్యాదులు అందిన వెంటనే మా సంబంధిత అధికారులు 7.9.2000 నాడు మొదటి తణిఖీ చేయడం జరిగింది. 30.10.2000 నాడు రెండవ సారి తణిఖీ చేయడం జరిగింది. 9 పరిశ్రమలకు సంబంధించి నోటీసులు ఇవ్వడం జరిగింది. మూడవసారి 3.2.2001 నాడు తణిఖీ చేయడం జరిగింది. తణిఖీ చేసిన వెంటనే వున్న 15 పరిశ్రమల్లో నాలుగు పరిశ్రమలు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు

వారు ఆదేశించిన మేరకు చర్యలు తీసుకోవడం జరిగింది. మరో అయిదు పరిశ్రమల వారికి షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈవిధంగా ఇచ్చిన తర్వాత వాటిలో ఒక పరిశ్రమ వున్న ప్రాబ్లమ్‌ను రెక్టిఫై చేయడం జరిగింది. మిగిలిన నాలుగు పరిశ్రమలకు లీగల్ నోటీసులు ఇవ్వడం జరిగింది. పొల్యూషన్ కంట్రోల్‌కు సంబంధించి ప్రమాణాలను పాటించడంలో కొంత డీవియేషన్ జరిగిన మాట వాస్తవమే . నోటీసులు ఇచ్చిన వెంటనే 15 రోజుల్లో చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. అయితే స్థానిక అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆవిధంగా జరగులేదు. కావున ఈ నెలాఖరు లోపల ఈవిషయానికి సంబంధించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యురాలికి తెలియజేస్తున్నాను.

## ఇంటర్మీడియట్ (ఒకేషనల్) ఉర్దూ భాషలో రాసుకునేందుకు అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన విద్యార్థులను అనుమతించుట

**షార్ట్ నోటీస్ క్వశ్చన్ నెం . 189-డి(2786-క్యు)**

సర్వశ్రీ అసదుద్దీన్ ఓవైసీ, సయ్యద్ సజ్జాద్ (కార్వన్) , ముంతాజ్ అహ్మద్‌ఖాన్ (యాకత్‌పుర) ః గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా?

అ) ఇంటర్మీడియేట్(వృత్తి విద్య) పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను 2001 ఏప్రిల్, ఆ తర్వాత జరిగే పరీక్షల నుండి అన్ని పరీక్షా పత్రాలను తెలుగులో వ్రాసేందుకు అనుమతించడం జరుగుతుందని, ఇంటర్మీడియేటు విద్యా మండలి వార్తా పత్రికలలో ఒక ప్రకటనను జారీ చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) తెలుగు అభ్యర్థులతోబాటుగా మైనారిటీ విద్యార్థులు సదరు పరీక్షలను ఉర్దూ భాషలో కూడా వ్రాసేందుకు ప్రభుత్వం ఈ సదుపాయాన్ని కల్పించి, అనుమతించడం జరుగుతుందా?
ఇ) లేనట్లయితే, అందుకల గల కారణాలేమిటి?

**ఉన్నత విద్యాశాఖా మంత్రి( శ్రీ కరణం రామచంద్రరావు)ః**

అ) అవునండీ
ఆ మరియు ఇ) ఉర్దూ మీడియంలో ఫ్యాకల్టీ, పాఠ్యపుస్తకాలు లభ్యంగా లేనందున ఉర్దూ మీడియంలో ఈకోర్సులను ప్రవేటపెట్టడం జరుగులేదు.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, through you I want to know from the Hon'ble Speaker what steps the Government is taking to really ensure that Urdu examinations are also conducted for the Intermediate Course for Vocational students, since Urdu has been made the second official language in the twelve districts of the State. Secondly, the Hon'ble Minister says that Courses in Urdu are not introduced as the text books are not available. Madam, text books can be got translated by the Urdu Academy. Let him interact with them and call for a meeting with them because Government policy is that Urdu should be promoted as the second official language. My request to the Government is to see that all steps are taken to conduct Courses in Urdu at least in the next academic year because it will really help all the Urdu knowing people.

SRI K ARANAM RAMACHANDRA RAO: As the suggestion given by Hon'ble Member, we will call for a meeting and we will try to get the text books translated into Urdu. After that we will take necessary steps to have Urdu medium examinations also.

MADAM SPEAKER: Question Hour is over. Now Zero Hour.

## జీరో అవర్

డా . ఎం .వి . మైసూరారెడ్డిః స్పీకర్ మేడమ్, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఫోర్త్ ఎస్టేట్ అయిన పత్రికల మీద దాడులు జరుగుతున్నాయి. ''ఈనాడు'' కంట్రిబ్యూటర్ మచ్చు ఉమాప్రసాద్ అనే వ్యక్తి మీద తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ఆ ప్రజాప్రతినిధుల కింద వుండే వారు దౌర్జన్యం చేశారు. పర్చూర్ మార్కెట్ కమిటీలో కుంభకోణం, ఇంకొల్లు స్పిన్నింగ్ మిల్లు విషయంలో ముడుపులు తీసుకుని ప్రైవేటు వారికి లీజ్ ఇచ్చారని చెప్పి తెలుగుదేశం పార్టీ వారి అవినీతికి వ్యతిరేకంగా, వారి కార్యక్రమాలకు వ్యతిరేకంగా పత్రికల్లో వార్తలు వ్రాశారని కుంచనపల్లికూటి అనే వ్యక్తి అనుచరులు త్రాగి వచ్చి, ఉమా ప్రసాద్ మీద దౌర్జన్యం చేసి, చెయిన్ గుంజుకుని పోయారని పర్చూర్ పోలీసు స్టేషన్‌లో కాంప్లెయింట్ ఇవ్వడం జరిగింది. కాని ఆ కాంప్లెయింట్ మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని మీద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను.

శ్రీ పి . చంద్రశేఖర్ః సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను మేడమ్ .

డా .ఎం .వి. మైసూరారెడ్డిః మేడమ్ మాకు సమాధానం రావడం లేదు. జీరో అవర్‌లో ఏదైనా ఒక సమసను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినపుడు, ఏడు రోజుల తర్వాత సంబంధిత మంత్రుల నుంచి సమాధానం వస్తుందని ఈ సభలో మీరు స్పీకర్ స్థానంలో వుండి ఒక రూలింగ్ ఇచ్చారు. కాని ఏడు రోజుల తర్వాత కూడా మాకు సమాధానాలు రావడం లేదు. ఇప్పటికే ఎన్నో జీరో అవర్స్ అయ్యాయి.

శ్రీ పి . చంద్రశేఖర్ః సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాను మేడమ్ .

డా .ఎం .వి. మైసూరారెడ్డిః మేడమ్ మాకు సమాధానం రావడం లేదు. జీరో అవర్‌లో ఏదైనా ఒక సమసను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినపుడు, ఏడు రోజుల తర్వాత సంబంధిత మంత్రుల నుంచి సమాధానం వస్తుందని ఈ సభలో మీరు స్పీకర్ స్థానంలో వుండి ఒక రూలింగ్ ఇచ్చారు. కాని ఏడు రోజుల తర్వాత కూడా మాకు సమాధానాలు రావడం లేదు. ఇప్పటికే ఎన్నో జీరో అవర్స్ అయ్యాయి.

డా .ఎం .వి. మైసూరారెడ్డిః మేడమ్ మాకు సమాధానం రావడం లేదు. జీరో అవర్‌లో ఏదైనా ఒక సమసను మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినపుడు, ఏడు రోజుల తర్వాత సంబంధిత మంత్రుల నుంచి సమాధానం వస్తుందని ఈ సభలో మీరు స్పీకర్ స్థానంలో వుండి ఒక రూలింగ్ ఇచ్చారు. కాని ఏడు రోజుల తర్వాత కూడా మాకు సమాధానాలు రావడం లేదు. ఇప్పటికే ఎన్నో జీరో అవర్స్ అయ్యాయి.

శ్రీ పి . చంద్రశేఖర్ః సంబంధిత మినిష్టర్‌గారికి ఈ విషయం తెలియజేసి, ఏడు రోజుల్లో రిప్లై ఇచ్చేలా చెబుతాను మేడమ్ .

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మలక్‌పేట, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల నియోజకవర్గాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు శంషాబాదు వద్ద వస్తోంది. అక్కడ అయిదు గ్రామాలలో వుండే రైతులందరూ కూడా ఈ ఎయిర్‌పోర్టు వస్తుందో లేదో, ల్యాండ్ అక్వైర్ చేస్తారో లేదో అనే మీమాంసలో పడి, వ్యవసాయం చేసుకోవాలో వద్దో అనే అయోమయంలో, అంధకారంలో వున్నారు. ఈ వ్యవసాయం చేసుకోవాలంటే బావులు త్రవ్వుకోవాలో వద్దో, బోర్లు వేసుకోవాలో వద్దో, ఎలక్ట్రిక్ మోటార్లు తెచ్చుకుని డెవలప్ చేసుకోవాలో వద్దో తెలియని పరిస్థితిలో వారంతా వున్నరు. మరొక వైపు పంటలు మార్పిడి చేయండి, హార్టికల్చర్ టేకప్ చేయండి, తక్కువ నీరు అవసరమయ్యే పంటలను వేయండని ప్రభుత్వం చెబుతోంది . హార్టికల్చర్ టేకప్ చేస్తే నాలుగు సంవత్సరాల తర్వాత గాని రిజల్ట్స్, ఫ్రూట్స్ రావు . అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవాలా, వద్దా, ఇళ్లు కట్టుకోవాలా వద్దా అనే మీమాంస కూడా వుంది. ప్రభుత్వం తరపున పూర్ పీపుల్‌కు సంబంధించి అక్కడ ఇళ్లు కట్టాలా, వద్దా అనే డౌట్‌తో ప్రభుత్వ యంత్రాంగం ఎటువంటి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ తీసుకోవడం లేదు.

ఉ. 10.10

అదేరకంగా అక్వైర్ చేసినట్లయితే అనేక ప్రపోజల్సు చెబుతున్నారు. ఇక్కడ భూమి తీసుకొని పైసలు కట్టి ఇస్తారని, వేరే చోట భూమి ఇస్తారని అంటున్నారు. డబ్బులు ఇస్తామని అంటున్నారు. డబ్బులు ఇస్తే ఎప్పుడు ఇస్తారు? ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వస్తుంది కాబట్టి ఉద్యోగాలు దొరుకుతాయని అంటున్నారు. వారికి ఉద్యోగాలు ఇస్తారా? భూములు ఇస్తారా? డబ్బులు ఇస్తారా? వీరందరినీ ఊరికి ఊరే తీసుకువెళ్లి సెపరేట్ కాలనీస్ కడతామని అన్నారు. సెపరేట్ కాలనీస్ కడతారా? గవర్నమెంట్ ల్యాండ్ ఉన్న మామిడిపల్లెలో వేల ఎకరాలు పది సంవత్సరాల నుంచి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. బావులు త్రవ్వుకొని, బోర్ వెల్స్ వేసుకున్నారు. మోటర్సు పెట్టుకొని డెవలప్ చేశారు. వీరందరూ అయోమయ స్థితిలో , అంధకారంలో ఉన్నారు. కాబట్టి వెంటనే ఈ విషయాన్ని పరిష్కరించాలని కోరుతున్నాను. లేనట్లయితే వారు చాలా ఇబ్బంది పడతారని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.విజయరామారావుః గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. ఆ వివరాలన్నీ చెప్పగలను. కాని జీరో అవర్ కాబట్టి చెప్పడం లేదు. దీని గురించి తరువాత వారికి తెలియచేస్తాను.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker, on 17/3/2001 the Commissioner of Police had issued a Prohibitory order. He says that he, by virtue of the powers vested in him under the Hyderabad City Police Act with a view to preserve maintenance of public order, public safety and public peace prohibited every kind of procession, dharna, rally and public meetings in any religious places, schools, colleges, function halls, cinema halls, community halls or in any enclosed areas. He has also prohibited making any speech, dissemination of pictures, symbols, placards likely to create religious animosity or hatred between two different communities and individuals and likely to bring about acts of unrest by any individual or individual group.

This prohibitory order was issued in 20 police stations of south zone, entire Asifnagar, Gosha Mahal Division and ten police stations of West Zone and Afzal Gunj in East zone. The Commissioner of Police clearly says that these prohibitory orders necessitated as he had information from certain organisations which are likely to resort to acts of unrest in old city from the current situation arising out of the alleged burning of Purani Delhi recently and also certain groups resorted to violent action on 9-3-2000 in certain parts of old city. I am not going into that as it has been dis-allowed last time.

The point which I would like to stress here is that when the prohibitory orders are issued and when the Commissioner of Police clearly claims that there might be disturbances, yesterday in Bandlaguda which comes under South zone under Chandrayanagutta Police Station limits, the Viswa Hindu Parishad Leader Mr. Surinder Singh had given a speech. It has come in the news papers. The

SP people were also there. He had given such a provocative speech claiming that muslims should cut their connection with Islam. He has committed blasphemy against Prophet Mohammod. It has come in all the news papers. I want to know from this Government whether they have any respect for the religion of Islam or not and whether they have any respect for rule of law. When prohibitory orders were given in the whole of south and in the west zone, these people are targeting a particular community and vitiating the whole atmosphere. He has committed sacrilege. I want to bring this to the notice of this august House. I want all the leaders to condemn. I want all the leaders including the Opposition Leader to condemn this statement. How long can we tolerate this? Madam, Muslaman can tolerate anything. But here he has committed blasphemy against Prophet Mohammod. I don't want to say anything more.

It will not be good to raise here. He has committed sacrilege. He has openly gone and said that Musalman should cut connection with Islam. On earlier occasion when I had raised we had agreed with you. We didn't want discussion here. What you have said is right. But, is this Government deaf and dumb. Why don't they arrest this person and book a case under sections 295(a) and 153 when provocative speeches have been made on Prophet Mohammod. Where is his esteem? Since the start of this session all the speeches of mine, I request the Government to look into. Did I give any provocative speech? When provocative statement has been made and when particular community is targeted what is the Government doing. Can't they book a simple case? Similarly, when some sane people published a photograph and fixed on the walls, they were arrested. Why don't they arrest this person who belongs to Viswa Hindu Parishad. It has come in the news papers. How long can we tolerate all these things?

SRI P. CHANDRASEKHAR: In Zero Hour, it has been raised. I will convey to the Home Minister.

DR. Y.S.RAJASEKHAR REDDY: I will fully appreciate and understand the feelings expressed by Sri Asaduddin Owaisi. It is not only the feelings of Sri Asad, but these are the feelings of everyone in the State. ఎట్టి పరిస్థితిలోను ప్రతి ఒక్కరం కమ్యూనల్ హార్మోనీని మెయింటెయిన్ చేయడానికి కృషి చేయాలి. అటువంటి కమ్యునల్ హార్మోనీని పాడు చేయడానికి ఎవరు ప్రయత్నం చేసినా the Government will have to come forward and put it down firmly and prevent such a sort of thing. ఇటువంటి పరిస్థితులలో అసద్‌గారు చెప్పినట్లుగా అగ్రవర్ణానికి చెందిన వారు ఎవరైనా మైనారిటీ వారి ఫీలింగ్సును హర్టు చేసినట్లయితే, వారిని అరెస్టు చేయాలి. మరల మరల ఇటువంటివి జరగకుండా చూడవలసిన బాధ్యత చాలా ఎక్కువగా ఉంది. మైనారిటీ వర్గానికి చెందిన వారు ఇటువంటి పనులు ఏమైనా చేసినట్లయితే, వారిపై కూడా అంత గట్టిగా చర్య తీసుకోవాలి. మనలో ప్రతి ఒక్కరం దీనిని తీవ్రంగా ఖండించాలి. ఇటువంటివి మరల మరల జరుగకుండా చాలా గట్టిగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ఇంతకుముందు కూడా చెప్పాము. మతాలకు సంబంధం లేకుండా, కులాలకు సంబంధం లేకుండా, ఎవరైనా సరే ఈ రాష్ట్రంలో, ఈ నగరంలో పీస్‌ను డిస్టబ్ చేసినట్లయితే, వారి మీద వెంటనే చర్య తీసుకోవాలి. దీని విషయంలో పీస్‌ను డిస్టబ్ చేయడానికి ఎవరు ప్రయత్నం చేశారో, దాని మీద అవసరమైతే చర్చ పెట్టండి. కల్‌ప్రిట్సు మీద ప్రభుత్వం చర్యలు తీసుకుందా అనే విషయం ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది. అనేక సందర్భాలలో కర్బ్ చేయడంలో మనం వెనుకపడి పోతున్నాము. వాస్తవ విషయాలు బయటకు రావడం లేదనే డిస్కషన్ ఉంది. ప్రభుత్వం వాటిని కర్బ్ చేసి, ఏ రకమైన చర్యలు తీసుకున్నారో చెప్పాలి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, సోదరుడు అసదుద్దీన్ ఒవైసీ చెప్పిన దాని గురించి, శాంతి భద్రతలను పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. ఎవరెవరు ఎంత సహకరిస్తున్నారో వారి మీద చర్య తీసుకోవాలి. సంఘ్‌పరివార్, మరొకరు, మరొకరు డిస్టబ్ చేస్తున్నపుడు వారి మీద చర్య తీసుకోవాలి. అందరూ శాఖాహారులే కాని రొయ్యల బుట్ట

మాయమయ్యిందట. ఎలా మాయం అవుతుంది? ఇటువంటివి కర్బ్ చేయడంలో ప్రభుత్వం వెనుకడుగు వేయవద్దని కోరుతున్నాను.

శ్రీ పి.చంద్రశేఖర్ః అధ్యక్షా, సభ్యులు వెలిబుచ్చిన ఆందోళన అర్థం చేసుకున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని శాంతిభద్రతలు కాపాడడానికి సిద్ధంగా ఉంది. ఏమతం వారు చేసినా, ఏ పొలిటికల్ పార్టీ చేసినా చర్య తీసుకుంటాము. హోమ్‌మినిస్టరుగారికి ఇన్‌ఫార్మ్ చేస్తాము. పరిశీలన చేపిస్తాము. తప్పు చేస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము.

DR. Y.S.RAJASEKHAR REDDY: Sri Asaduddin has specifically alleged that there is a lot of evidence that so and so has committed blasphemy against Prophet Mohammod. భిన్నత్వంలో ఏకత్వం . మన సంస్కృతికి వ్యతిరేకంగా ఏ ఒక్కరు చేసినా, మనందరం ఒక్క త్రాటిపై నిలిచి ఖండించవలసిన అవసరం ఎంతైనా ఉంది.
ఉ.10 . 20

దయచేసి గమనించండి. సభ్యుడు పాజిటివ్‌గా ఎవిడెన్సు ఇస్తున్నప్పుడు వెంటనే చర్య తీసుకుంటాం తప్పనిసరిగా – ఏమాత్రం వెనుకాడము............ .

(ఈ సందర్భంలో హోం మినిష్టరుగారు సభలో ప్రవేశించారు . )

హోం మినిష్టరుగారు వచ్చారు . ఆయన పాజిటివ్‌గా ఎవిడెన్సు ఇస్తున్నప్పుడు కేసు బుక్ చేయండి. వెంటనే అరెస్టు చేయండి? ప్రాసిక్యూట్‌చేయండి, ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడవలసిన పని లేదు . The Home Minister should come forward with some sort of categorical and positive answer.

SRI T. DEVENDER GOUD: Madam Speaker, I will collect the entire information from the Hon'ble Member and I will act on it.

SRI ASADUDDIN OWAISI: Blasphemy he has committed.

MADAM SPEAKER: He will take necessary action.

SRI ASADUDDIN OWAISI: For the last three months, this is happening. He is not taking any action.

(బి .జె .పి . సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః జీరో అవర్‌లో ఒక విషయం గురించి ఒకసారి డిస్కస్ చేస్తారు – ఒకసారి చేయరు . అందువల్ల ప్రాబ్లమ్ వస్తున్నది .

SRI T. DEVENDER GOUD: The Hon'ble Member is here only. I will take information from him. I will definitely act on it.

SRI ASADUDDIN OWAISI: For the last three months it is going on like this. What is he doing?

MADAM SPEAKER: I will not allow. Please resume your seat.

SRI ASADUDDIN OWAISI: This issue hurts the religious sentiments of the Muslims.

MADAM SPEAKER: I will not allow. Please resume your seat.

శ్రీ అసదుద్దీన్ ఓవైసి : తీన్ మహినెసె హోరా .....

MADAM SPEAKER: That's why I have given you opportunity in Zero Hour. I have also given to the Leader of the Opposition and also to Sri Indrasena Reddy. What is this?

శ్రీమతి జి. మరియా కుమారి (నిడుమోలు) : మేడమ్ స్పీకర్ , కృష్ణా జిల్లా నిడుమోలు నియోజకవర్గంలో పంచాయతిరాజ్ రోడ్లు బాగా పాడు అయిపోయాయి ......

( ఎంఐఎం . పార్టీకి చెందిన శ్రీ అసదుద్దీన్ ఓవైసి మరియు శ్రీ సయ్యద్ సజ్జాద్ వెల్‌లోకి వచ్చారు )

శ్రీ నోముల నర్సింహయ్య : రజకులు వారి వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్నారు . వారికి .....

(అంతరాయం )

శ్రీ అసదుద్దీన్ ఓవైసి : ఆప్ బోలో ....

మేడమ్ స్పీకర్ : క్యా బోల్‌నా? ......

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా , సుమారు 10 దోబీ ఘాట్‌లు కట్టిస్తామన్నారు. .....

MADAM SPEAKER: Madam, let them book a case. This is happening for the last three months. How long we will keep quiet ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఇదే ఇష్యూలో మొన్న మేము మాట్లాడడానికి మీరు ఎలౌ చేయలేదు . ఏమి చెప్పుతారండి, మొన్న డిస్టర్బు కాలేదా, మొన్న సిటిలో డిస్టర్బు కాలేదా, అద్దాలు పగుల కొట్టారు .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : చెప్పనీయండి వారికి . చెప్పడంలో మీకు అభ్యంతరం ఏమిటి?
అయం గోయింగు టు ఆన్సర్ – ఇమ్మిడియేట్‌గా నా దగ్గర ఇన్‌ఫర్‌మేషన్ లేదు . తెప్పించుకొంటాను .

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : ఆల్‌రెడి చెప్పారు . బయటకు పోయాయి . చెప్పకూడనవి చెప్పారు .

( తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం )

బస్సులను తగుల పెట్టారు . రోడ్ల మీద డిస్టర్బు చేశారు .

(అంతరాయం )

SRI ASADUDDIN OWAISI: The Minister has all the record. I had given him full report. They can book the case.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః సేమ్ పేపరు- పేపర్లు ఇష్టం వచ్చినట్లు వ్రాస్తున్నాయి . వారిని అరెస్టు చేయలేదు . వారి మీద కేసులు బుక్ చేయలేదు .......

శ్రీ ఎం . ధర్మా రావు ః యాంటి సోషల్ ఎలిమెంట్సు అనేక రకాలుగా అల్లరిచేయడం జరిగింది . ఫొటోగ్రాఫర్ల మీద దాడి చేస్తే ఏమి చేస్తా వుంది ప్రభుత్వం ? ....

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః ఫొటోగ్రాఫర్సను కొట్టినప్పుడు వారి మీద చర్య చేయడానికి ఇష్టపడలేదు . బస్సులు పగుల కొట్టారు . అనేకసార్లు ప్రొవోక్‌చేశారు .

SRI ASADUDDIN OWAISI: Prohibitory orders are defied. It is very important Madam. How long will we keept quiet?

SRI Y. RAMAKRISHNUDU: This is Zero Hour. Sri Owaisi is an educated person. He know how to behave on the Floor of the House. జీరో అవర్‌లో రేజ్ చేశారు . చెప్పాల్సింది చెప్పారు . దానికి లా మినిష్టరుగారు సమాధానం కూడా చెప్పారు . హోం మినిష్టరుగారు కూడా చెప్పారు .
The Government will postively react. గవర్నమెంటు చెప్పేది ఏమిటంటె, జీరో అవర్‌లో ప్రొటెస్టు చేసి వెల్‌లోకి రావడం మంచి సంప్రదాయం కాదు .

SRI ASADUDDIN OWAISI: It relates to communal harmony. It is an important issue.

మేడమ్ స్పీకర్ ః కూర్చోండి

SRI T. DEVENDER GOUD: Madam Speaker, I have told the entire thing. Whatever Hon'ble Member is having further information I will interact with him. I will take whatever information he is having. I am sure. I will get it enquired and definitely take action against persons who are responsible for this.

శ్రీ నోముల నర్సింహయ్య ః అధ్యక్షా, రజక వృత్తివారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం తమరి ద్వారా మనవిచేసేది ఏమిటంటె, ఇప్పటికీ ఈ వృత్తిపై లక్షలాది మంది జీవిస్తున్నారు . అందరిని తెల్ల బట్టలతో వుంచడానికి వీరే కారణం . సుమారు 150 దోబీ ఘాట్‌లు ఇస్తున్నామని ప్రకటించారు . 25 శాతం లబ్దిదారులు భరించాలని అంటున్నారు . అది సాధ్యం కాదు . తమరు ఆలోచించాలి . 11 మందితో సొసైటీ ఏర్పాటు చేస్తే సరిపోదు 70 – 80 మంది కావాలంటున్నారు . వీరు కొద్ది కొద్ది మందితో కొన్ని కుటుంబాలు మాత్రమే గ్రామాలలో వుంటాయి . గ్రామాల్లో సొసైటీ చేసుకోవడానికి వీలు లేకుండా వుంది . దీనిని పరిశీలించాలి . ఆపద్బాంధువు అనవి చెప్పారు . రజకులు ప్రమాద

వశాత్తూ చనిపోతే, వారికి కనీసం ఎక్సుగ్రేషియా లేకుండా వుంది . దీనిని ఆలోచించాలి . రజక వృత్తివారు బట్టలు శుభ్రం చేస్తూ, అనేకరకాలైన ఇబ్బంధులకు గురి అయితే కనీసం వైద్య సౌకర్యం కూడా లేని పరిస్థితి వుంది . అనేకమంది, అనేక సంఘటనలున్నాయి . వారికి కనీసం వైద్యం దొరుకని పరిస్థితి ఇ వుంది . ఇది చాలా ఇంపార్టెంటు అంశం గా ప్రకటించాల్సిన అవసరం వుంది . కరింనగర్ జిల్లాలో దాదాపు 13 గ్రామాలలో రజకులకు ఇచ్చిన డబ్బు సరిపోవడం లేదు . సంవత్సరానికి ఇచ్చే డబ్బు సరిపోవడం లేదు అంటూ వ్రాశారు . ప్రభుత్వం దానిని తీసుకుని, చర్యలు తీసుకోవాలి . కాని ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదు .

మేడమ్ స్పీకర్ : వినండి? సోషల్‌వెల్ఫేర్ డిమాండుపై డిస్కషన్ వుంది . అందులో మీరు డిస్కస్‌చేయవచ్చు . మీరు అన్ని ఇష్యూస్ జీరో అవర్‌లో మాట్లాడతామంటె , డిమాండ్సుపై ఏమి మాట్లాడతారు?

శ్రీ నోముల నర్సింహయ్య : రజకులకు సంబంధించిన టినొపాల్‌గాని, బ్లూ గాని సబ్సిడి మీద ఇవ్వాలని విన్నపము వారు పెట్టారు . ప్రభుత్వం పరిశీలించడం లేదు . ఇది చూడాలని మీద్వారా సవినియంగా మనవిచేస్తున్నాను .
ఉ.10.30

శ్రీ ఎన్. నరసింహారావు: గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. చర్య తీసుకుంటాము.

డా. జి. మరియకుమారి: మేడమ్ స్పీకర్, కృష్ణా జిల్లా నిడుమోలు నియోజకవర్గంలో పంచయతీ రాజ్ రోడ్లు చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నాయి. గత 15 సంవత్సరాల నుంచి ఈ రోడ్లు మరమ్మత్తులకు నోచుకోలేదు. పెద్ద పెద్ద గుంటలు పడి ఉన్నాయి. ఏ మాత్రం చిన్న వర్షం పడినా నీటితో గుంటలు నిండిపోయి, విద్యార్థులు సైకిల్ మీద వెళ్లాలన్నా, స్కూటర్ల మీద ఎవర యినా వెళ్లాలన్నా చాలా ఇబ్బంది పడుతున్నారు. బస్సులు ఆగిపోతున్నాయి. మచిలీపట్నానికి పరీక్షలకు వెళ్లే విద్యార్థులు బాధపడుతున్నారు. ఘంటశాల మండలంలో మాజేరు-చిట్టూరు వయా పూషడం, అట్లాగే ఘంటశాల మండలంలో వేములపల్లి-చల్లపల్లి వయా చిన్నకళ్లేపల్లి, బందరు మండలంలో వాడపాలెం నుండి మచిలీపట్నం వయా పెదయాదర, చినయాదర వద్ద రోడ్లు పూర్తిగా పాడయినాయి. ఈ మధ్యకాలంలో గ్రామంలో ఒక ప్రెగ్నెంట్ లేడీకి పెయిన్స్ వచ్చి, ట్యాక్సీ కోసం ఫోన్ చేస్తే రోడ్డు బాగాలేదని రావడానికి నిరాకరించగా, ఎడ్లబండి మీద తీసుకుపోతుంటే, మార్గమధ్యలో డెలివరీ అయి చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, పంచాయతీరాజ్ రోడ్లను బాగు చేయించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన వివరాలను నోట్ చేసుకున్నాను. తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు: మేడమ్ స్పీకర్: పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించినది. శ్రీకాకుళం జిల్లాలో సెలవులలో గత రెండు రోజులుగా ఉన్నాను. అక్కడ తీవ్రమైన నీటి ఎద్దడి ఉంది. గత నాలుగు సంవత్సరాల నుంచీ జిల్లా మొత్తం కరువుతో ఉంది. ఈ సంవత్సరం కూడా 16 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లాలో 38 మండలాలలో సుమాయ 3826 గ్రామాలున్నాయి. సగానికి పైగా నీటి ఎద్దడికి గురి అయి ఉన్నాయి. ఇప్పటికే జిల్లా యంత్రాంగం సుమారు రు. 4 కోట్లతో ఈ సంవత్సరం నీటి సమస్యను తీర్చడానికి ఒక ప్రణాళికను ప్రభుత్వానికి పంపింది. మా జిల్లాలో తీర ప్రాంతం ఎక్కువగా ఉంది. ఆ గ్రామాలన్నిటిలో చలమలు తీసుకుని,నీరు వాడుకుంటున్నారు. కొన్ని గ్రామాలలో రవాణా సౌకర్యం కూడా లేక చాలా ఇబ్బందిగా ఉంది. కనుక జిల్లా యంత్రాంగం పంపిన ప్రణాళికను ఆమోదించి, కావలసిన డబ్బు మంజూరు చెయ్యాలని కోరుతున్నాను. క్రొత్తగా బోర్స్ వేయడాన్ని ప్రభుత్వం నిషేధించినట్లు జిల్లా యంత్రాగం

చెబుతున్నది కనుక క్రొత్త బోర్స్‌కు అనుమతి ఇవ్వాలి. ఇంత వరకూ నీటిని ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయి. కనుక క్రొత్తగా బోర్స్ వేసేందుకు పర్మిషన్ ఇవ్వాలని కోరుతున్నాను. జిల్లా యంత్రాంగం డబ్బు లేదని అంటున్నది కనుక మంత్రిగారు చొరవ తీసుకుని నీటి సమస్యను నివారించాలని కోరుతున్నాను. జిల్లాలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. నీరు చాలా అవసరం కనుక ముఖ్యమంత్రిగారు, పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు ఈ విషయం దృష్టిలో పెట్టుకుని, వెంటనే నిధులు మంజూరు చెయ్యాలని, క్రొత్తగా బోర్స్ వేయించాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డిః అధ్యక్షా, సభ్యులు ఇచ్చిన వివరాలను నోట్ చేసుకున్నాము. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాము.

## అర్జీల సమర్పణ

శ్రీ పి. కిష్టా రెడ్డి (నారాయణ్‌ఖేడ్) : మేడమ్, జిల్లా పరిషత్, మండల పరిషత్‌లలో పార్ట్‌టైం స్వీపర్స్‌కు జీతాలు రావడం లేదని పిటిషన్ ఇచ్చారు. మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

డా. పి. శంకరరావుః ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలలో ఎస్.సి మరియు ఎస్.టి బాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చెయ్యడం లేదని ఎస్. సి, ఎస్.టి లెక్చరర్స్ అసోసియేషన్ పిటిషన్ ఇచ్చారు. మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎం. మారెప్ప (ఆలూరు) : మేడమ్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలలో స్టేషనరీకి సంబంధించి రు. 80 కోట్ల దుర్వినియోగం జరిగింది. ఎంక్వయిరీ చెయ్యాలి.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : మేడమ్, మెదక్ జిల్లాలో ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ తమకు జీతాలు జడ్.పి ఫండ్స్ నుంచి కానీ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఫండ్స్ నుండి కానీ ఇప్పించాలని కోరుతునా ఇచ్చిన పిటిషన్ మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి (ప్రొద్దుటూరు) : అన్‌ఎయిడెడ్ మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో గ్రాంట్ ఇన్ ఎయిడ్ గురించి పిటిషన్‌ను మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఆర్. గురునాథ రెడ్డి (కొడంగల్) : కొడంగల్ నియోజక వర్గంలో, గౌరారం గ్రామం, మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగిన హత్యపైఎంక్వయిరీ చేయించాలని హోం మంత్రిగారికి మీ ద్వారా పిటిషన్ పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ ఆఫ్ నాన్ క్లినికల్ రిప్రజంటేషన్ ఇచ్చారు. పారామెడికల్ క్లినిక్స్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్స్ ను ట్యూటర్స్‌గా నియామకం గురించి. మీకు పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః బసవన్నపల్లిలో సుగాలీ తాండా, హరిజన కాలనీ నీరు లేక ఇబ్బంది పడుతున్నారు. హనుమక్క అనే పర్సన్-ఇన్-చార్జి దళితురాలని తాండాకు నిధులు ఇవ్వడం లేదు. పిటిషన్‌ను పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

డా. కె. లక్ష్మణ్ః అరవిందనగర్‌లో ఫ్లడ్ ఎఫెక్టెడ్ పీపుల్‌కు ప్రాపర్టీ ట్యాక్స్ వేవ్ చెయ్యడం గురించి పిటిషన్‌ను పంపుతున్నాను.

(పిటిషన్‌ను గౌ. సభాపతికి సమర్పించారు)

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

MADAM SPEAKER: All the papers included in the agend are deemed to have been laid on the Table of the House. All the Reports included inthe agend are deemed to have been presented

1. A copy of G.O.Ms. No. 72, Education (Ser. VI), dt. 03-07-2000 in which the A.P. Direct Recruitment of Teachers (Scheme of Selection) Rules, 2000 and G.O.Ms. No. 169, Education (Ser. VI), dt. 16-12-2000 with which as amendment issued to the said Rules, as required under Sections 78 & 99 of A.P. Education Act, 1982, Section 168 (4) and Section 195 (4) and Section 268 of A.P. Panchayat Raj Act, 1994 and Section 74 of A.P. Municipalities Act respectively.

2. A copy in each of the Notifications issued in G.O.Rt.Nos. 535, 536, 537 and 538 dt. 11-09-2000 of Ind. & Com. (Tex) Dept., as required under Section 3 of the A.P. Relief Undertakings (Special Provisions) Act, 1971.

## సభా సమక్షంలో పెట్టిన పత్రము

3. A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on the 16th March, 2001.

## అంచనాల కమిటీ నివేదిక సమర్పణ

4. A copy of each report of the Committee on Estimates (2000-2001):

* Third Report of the Committee on Estimates on "Dindi Project"

* Fourth Report of the Committee on Estimates on "Kalyani Dam"
* Fifth Report of the Committee on Estimates on "Priyadarshini Jurala Project"

## ప్రభుత్వ బిల్లు

## 2001, ఆంధ్ర ప్రదేశ్ న్యాయస్థాన రుసుములు, దావాల మదింపు (సవరణ) బిల్లు

SRI P. CHANDRASEKHAR: Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2001"

MADAM SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Court Fees and Suits Valuation (Amendment) Bill, 2001".

(Pause)

The motion was adopted and the bill was introduced.

## 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు)

### గ్రాంట్ల కొరకు అభ్యర్థన

| | | | |
|---|---|---|---|
| అభ్యర్థన నెం . | **XVI** | -- | ఇంటర్మీడియట్ విద్య |
| అభ్యర్థన నెం . | **XVII** | -- | కళాశాల విద్య |
| అభ్యర్థన నెం . | **XVIII** | -- | ఉన్నత విద్య |
| అభ్యర్థన నెం . | **XX** | -- | క్రీడలు, కళ మరియు సంస్కృతి |
| అభ్యర్థన నెం . | **XV** | -- | పాఠశాల విద్య |
| అభ్యర్థన నెం . | **XIX** | -- | సాంకేతిక విద్య |

SRI KARANAM RAMACHANDRA RAO: I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 249,95,98,000/- under Demand No. XVI - Intermediate Education"

"That the Government be granted a sum not exceeding Rs. 393,94,79,000/- under Demand No. XVII - Collegiate Education"

"That the Government be granted a sum not exceeding Rs. 230,11,15,000/- under Demand No. XVIII - Higher Education"

SRI T. SITARAM: I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 149,20,27,000/- under Demand No. XX - Sports, Art and Culture"

SRI KARANAM RAMACHANDRA RAO (Depusiting the Minister for School Education, Sri Kadiam. Srihari ): I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs, 3112,99,73,000/- under Demand No. XV - School Education" and

SRI KARANAM RAMACHANDRA RAK (Depusiting the Minister for Technical Education) : Sir, I beg to move

"That the Government be granted a sum not exceeding Rs. 97,14,10,000/- under Demand No. XIX - Technical Education".

MADAM SPEAKER: The Demands moved.

MADAM SPEAKER: Cut Motions from 458 to 552 are deemed to have been moved.

The House is adjourned for tea break for fifteen minutes.

(The House then adjourned at 10.39 a.m. for tea break)

---

( సభ తిరిగి ఉదయం 11.03 నిముషములకు సమావేశమైనది)

(డా. ఎమ్.వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

## 304వనియమము క్రింద ప్రస్తావించబడిన అంశము

### మహబూబ్‌నగర్ జిల్లాలో వలస కార్మికుల కోసం జీవనోపాధిని కల్పించడం గురించి

శ్రీ పి. రాములు:- అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో వలస కూలీలకు జీవనోపాధిని కల్పించడానికి 304 క్రింద చర్చకు అనుమతించినందుకు తమకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా భారత దేశంలో కరువుతో పేదరికంతో ఉన్నటువంటి జిల్లాలలో మహబూబ్ నగర్ జిల్లా మొదటి స్థానంలో ఉంది. మహబూబ్‌నగర్ జిల్లా వైశాల్యంలో పెద్ద జిల్లా. జిల్లా జనాభా 35 లక్షలు కలిగి ఉంది. దాదాపు 300 హేబిటేషన్స్, 64 మండలాలు కలిగి ఉంది. దీనలో ఎస్‌సి జనాభా 7 లక్షలు, ఎస్‌టి జనాభా 2 1/2 లక్షలు, మహిళలు దాదాపు 15 లక్షల మంది ఉన్నారు. ఈ జిల్లాలో దాదాపు 6 లక్షల మంది కూలీలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. వాస్తవంగా ఈ జిల్లాలో 100 కి 90 మంది వ్యవసాయం పైన ఆధార పడి జీవనోపాధిని సాగిస్తున్న సంగతి తమకు తెలియనిది కాదు. అందుకొరకు ఈ జిల్లాలో కేవలం ఖరీఫ్ సీజన్ పైన మాత్రం ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఆ 3, 4 నెలలు మాత్రమే ఉన్న వ్యవసాయం చేసుకుంటూ స్థానికంగా ఉండడం జరుగుతున్నది. రబీ సీజన్‌లో కాని, మిగతా కాలంలో కాని ఇతర ప్రాంతాలకు తమ జీవనం గడుపుకోవడానికి వలస వెళుతున్న సంగతి తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఈ నాడు దేశంలో ప్రాజెక్టుల నిర్మాణం కాని, ఇతర నిర్మాణాలు ఏవి చేపట్టాలన్నా మహబూబ్ నగర్ జిల్లా కూలీలు ప్రధమ స్థానంలో వస్తున్నారు. ప్రతి ప్రాజెక్టు పనిలోనూ పాలమూరు కూలీలుగా పేరు గాంచి వారి చెమట ధారపోసి ప్రాజెక్టులు నిర్మించడం జరుగుతున్నది. ఈ నాడు ప్రాజెక్టు నిర్మాణాలను కాని, ఇతర నిర్మాణాలను కాని చేపట్టి దేశాభివృద్ధికి

ఎంతో కష్టపడి చేయూతనిచ్చిన  పాలమూరు లేబర్ నిత్యము సమస్యలతో సతమతమవుతున్నారు అని ఈ సందర్భంగా గమనించవలసిందిగా కోరుతున్నాను.

ముఖ్యంగా మహబూబ్ నగర్ జిల్లాలో 300 కి. మీ కృష్ణా, తుంగభద్రా  నదులు ప్రవహిస్తూ పుష్కలంగా నీళ్లతో నిండి ఉండినా అక్కడి ప్రజల కళ్లల్లో కన్నీళ్లు నిండుతున్నాయి తప్ప వారి కష్టాలు తీరడం లేదు.  ప్రకృతి పరంగా సహజ సిద్ధంగా  ఉన్న వనరులు సద్వినియోగం చేయడంలో  వెనుకబడి ఉంది.  శాశ్వత నిర్మాణ పనులు చేపడితే వలస వెళ్లవలసిన అవసరం లేదు. అక్కడ  ఉన్న వనరులను సమీకరించుకుని అక్కడే జీవనాధారం చేసుకునే అవకాశం ఉంటుంది.  ఈనాడు చాలామంది కంట్రాక్టర్లు  ఈ యొక్క పాలమూరు కూలీల యొక్క అమాయకత్వాన్ని, అజ్ఞానాన్ని ఆసరా చేసుకుని వారికి లేనిపోని ఆశలు కలిగించి వేలాది రూపాయలు ఇస్తామని, ప్రాజెక్టుల క్రింద పని ఉంది అని చెప్పి వారిని మోసం చేసి, దగా చేసి ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్న విషయం తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.  ముఖ్యంగా ప్రాజెక్టు నిర్మాణ సమయంలో చాలా మంది కూలీలు ప్రమాదాలకు గురవుతున్నారు.  ప్రాణాలు కోల్పోతున్నారు.  దహన సంస్కారాలు చేయడానికి కూడా అవకాశం లేని సంఘటనలు చూడడం జరిగింది.  ఇటువంటి పరిస్థితులలో కనీసం వారి కుటుంబాలను ఆదుకోవడానికి సంబంధించిన అధికారులు కాని, కంట్రాక్టర్లు కాని తీసుకుంటే వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి రాదు.  ఈ రోజు వారి కుటుంబాలు వీధినుడి దిక్కు తోచని పరిస్థితిలో ఉన్న సంగతి తమరి దృష్టికి తీసుకు వస్తున్నాను.  ఈనాడు కూలీల అజ్ఞానాన్ని ఆసరా చేసుకుని, వారి అమాకత్వాన్ని ఆసరా చేసుకుని వారిపైన అత్యాచారాలు, దౌర్జన్యాలు చేస్తున్నారు.  భార్యాభర్తలను విడగొట్టడం ఇవన్ని వలస కూలీలు నిత్యమూ ఎదుర్కుంటున్న సమస్యలు అని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఉ. 11.10

అదే విధంగా , కరువు నివారణ చర్యల్లో భాగంగా  జిల్లాలోని చిన్న నీటివనరులన్నింటినీ, అంటే చెరువులు, కుంటలు మొదలైన వాటికన్నింటికి మరమ్మత్తులు చేయించినట్లయితే వలసలు తగ్గి కూలీలు ఆ ప్రాంతంలోనే పనులు చేసుకోవడానిక అవకాశం వుంటుంది.  గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ జిల్లాను శాశ్వతంగా కరువునుండి కాపాడాలనే వుద్దేశంతో వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ కొరకు ఈ జిల్లాను ఎంపిక చేయడం జరిగింది.  దాని ఫలితాలు యిప్పుడిప్పుడే ఆ జిల్లాలో కనబడుతున్నాయి.  వాటర్ షెడ్ ప్రోగ్రామ్స్ ద్వారా భూగర్భ జలమట్టం పెరిగి, తద్వారా బావులు, బోరుబావుల నీటిమట్టం కూడా పెరుగుతోంది.  వాటర్ షెడ్ ప్రోగ్రామ్ క్రింద  ఈ జిల్లాలో ఎన్ని గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది?  భవిష్యత్తులో  జిల్లా మొత్తానికి ఈ కార్యక్రమాన్ని విస్తరింపజేసినట్లయితే  కూలీలకు పనులు దొరకడమే కాకుండా, రైతాంగానికి ఎంతో మేలు చేకూరుతుంది.  భూగర్భ జలాలు పెరుగుతాయి.  అందువల్ల రాబోయే కాలంలో జిల్లా మొత్తంలో వాటర్ షెడ్ పనులు చేపట్టవలసిందిగా కోరుతున్నాను.  తద్వారా కూలీల వలసల నివారణ జరుగుతుంది.  ఎంపిక చేసిన గ్రామాల్లో వాటర్ షెడ్  పనుల కోసం గతంలో ఎంత ఖర్చు చేశారు? భవిష్యత్తులో ఎన్ని నిధులు ఖర్చు చేయబోతున్నారు?  దయచేసి తెలియజేయవలసిందిగా తమ ద్వారా గౌరవమంత్రిగారిని కోరుతున్నాను.  ఈ జిల్లాలో పేదరికం ఎక్కువగా వుంది.  యస్సి, యస్టి, బిసి, బడుగు, బలహీన వర్గాల జనాభా ఈ జిల్లాలో ఎక్కువగా వున్నందువల్ల  అక్కడ పేదరికం తాండవిస్తోంది.  పేదరిక నిర్మూలన కొరకు '' వెలుగు '' కార్యక్రమం చేపట్టడం కోసం ఈ జిల్లాను ఎంపిక చేశారు.  అందుకు ధన్యవాదాలు.  ఆ కార్యక్రమాన్ని ఎప్పుడు మొదలుపెట్టబోతున్నారు?  పేదరిక నిర్మూలన కొరకు చేపట్టే ఈ కార్యక్రమం కొరకు ఎన్ని మండలాలను ఎంపిక చేస్తున్నారు?  ఎన్ని  గ్రామాలు ఆ పథకం ద్వారా లబ్దిపొందబోతున్నాయి?  ఎన్ని కుటుంబాలు, ఎన్ని సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్  ''వెలుగు'' పథకం ద్వారా లబ్దిపొందబోతున్నాయి?  ఎన్ని కోట్ల రూపాయలను ఈ పథకం కొరకు ఖర్చు చేయబోతున్నారో తెలియజేయవలసిందిగా తమ ద్వారా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.  దీని ద్వారా పేదరిక నిర్మూలన ఏవిధంగా సాధ్యమో కూడా తెలియజేయవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఈనాడు ''నీరు-మీరు'' కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టడం జరుగుతోంది. గతంలో కూడా ''నీరు-మీరు'' పథకం క్రింద కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కానీ కరువుకు నిలయమైన మహబూబ్‌నగర్ జిల్లాలో శాశ్వత కరువు నివారణ కొరకు ఇంకా ఎక్కువగా నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. ప్రతి గ్రామంలో రెండు, మూడు చెక్ డ్యామ్స్ నిర్మించడమే కాకుండా , ఉన్న చెరువుల్లో కూడా పూడికలు తీయించాలి. చిన్న తరహా నీటి ప్రాజెక్టుల మరమ్మత్తులను కూడా చేపట్టాలి. భవిష్యత్తులో ప్రతి చినుకు, ప్రతి నీటిబొట్టు భూమిలో యింకి, చెరువులు నిండి, ఆ ప్రాంతం సశ్యశ్యామలం కావడం కోసం ప్రత్యేక చర్యలను చేపట్టాలి. అప్పుడే వలసల నివారణకు అవకాశం వుంటుంది. '' నీరు-మీరు '' కార్యక్రమంలో రెండవ దశ క్రింద ఎన్ని నిధులు ఖర్చు చేయబోతున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

వలస నివారణ కార్యక్రమాల్లో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాలో నెదర్లాండ్ ప్రభుత్వ సహాయంతో '' ఏపి వెల్ ప్రాజెక్ట్ ''క్రింద పథకం అమలు జరుగుతోంది. ఈ ప్రాజెక్టు ద్వారా ఐడెంటిఫై చేయబడిన ప్రతి కుటుంబానికి లక్ష రూపాయలతో బోర్‌వెల్, పైప్‌లైన్ వేసి, ఆ కుటుంబానికి సంబంధించిన భూమిని సాగుచేసే ప్రయత్నం చేయడం జరుగుతోంది. ఈ ప్రాజెక్టు క్రింద ఎన్ని బోరుబావులు తవ్వారు? ఎంతమంది లబ్దిదారులను ఎంపిక చేశారు? ఎన్ని గ్రామాలలోని ఎన్ని కుటుంబాలు ఈ ప్రాజెక్టు ద్వారా లబ్దిపొందడం జరిగింది? ఈయొక్క '' ఏపి వెల్ ప్రాజెక్ట్'' ను జిల్లా అంతటికీ వర్తింపజేసి అక్కడి సన్నకారు, చిన్నకారు రైతులకు చేయూత యివ్వవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇఎయస్ నిధులను కూడా కరువు నివారణ కొరకు కేటాయిస్తున్నారు. ఈనిధులు వాస్తవంగా ఏరకంగా కూలీలకు చెందుతున్నాయి? గతంలో ఎన్ని నిధులు కేటాయించారు? భవిష్యత్తులో ఎన్ని నిధులు కేటాయించబోతున్నారు? ఈ నిధుల ద్వారా ఎన్ని పని దినాలు కూలీలకు పనులను కల్పిస్తున్నారు? ఈ నిధులతో ఏయే చర్యలను చేపడుతున్నారనేది తెలియజేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈయొక్క ఉపాధి హామీ పథకం క్రింద ప్రస్థుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యిస్తున్న ఇఎయస్ నిధులను మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి భవిష్యత్తులో రెట్టింపు చేసి , ఆ జిల్లాలోని కరువును, వలసలను నివారించవలసిన అవసరం వుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

(బెల్)

అదే విధంగా భవిష్యత్తులో ఈయొక్క వలసల నివారణకు ఏయే చర్యలు చేపట్టబోతున్నారు? కరువు నివారణకు శాశ్వత పథకాలను చేపట్టడం కోసం ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటోంది? ఏయే రంగాలలో బడ్జెట్ ద్వారా ప్రభుత్వం కరువు నిధులను కేటాయించి పాలమూరు జిల్లాను ఆదుకుంటుందో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

(బెల్ )

ఈ కరువు జిల్లా విషయంలో ప్రభుత్వం స్పందించి కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వుంది. అధ్యక్షా, మరొక పది నిముషాల టైమ్ అయినా కేటాయించండి. మాకు ఏ ప్రాజెక్టులు, శాశ్వత వనరులు లేవు. వర్షాధారమైన మహబూబ్‌నగర్ జిల్లాను ఆదుకోవలసిన అవసరం ఎంతయినా వుంది. సాగునీటి పెండింగ్ ప్రాజెక్టులైన సంగంబండ, భీమా, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వున్నాయి. గతంలో ముఖ్యమంత్రి కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. భీమా, సంగంబండ ప్రాజెక్టులను పూర్తి చేస్తే కూలీలకు వలస వెళ్లవలసిన అవసరం వుండదు. మా జిల్లా ప్రజానీకం వలస పోకుండా మా జిల్లాలోనే ప్రాజెక్టులను నిర్మించుకొని,శాశ్వతంగా వుండే అవకాశంవ ఏర్పడుతుంది కాబట్టి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయవలసిన అవసరం వుందని, ప్రభుత్వానికి తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా ఉపాధికల్పన కొరకు చిన్న చిన్న పరిశ్రమలను కూడా నెలకొల్పవలసిన

అవసరం వుంది. ఎందుకంటే మహబూబ్‌నగర్ జిల్లాలో నల్లమల ఫారెస్ట్ వుంది. అది ఆసియాలోనే పెద్ద ఫారెస్ట్. అక్కడ కావలసినంత అటవీ సంపద వుంది. వెదురు దొరుకుతుంది. అందువల్ల కాగితం పరిశ్రమను ఏర్పాటు చేస్తే కొంతమందికి ఉపాధి కల్పించినట్లవుతుంది. ప్రభుత్వం ఈ విషయం కూడా ఆలోచించవలసిన అవసరం వుందని తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా మా జిల్లాలో యస్‌సిలు, యస్‌టిలు ఎక్కువగా వున్నారు. వీరి ఉపాధి కొరకు ప్రత్యేక ప్రాజెక్టు కావలసిన అవసరం వుంది. మా అచ్చంపేట నియోజకవర్గంలో 8000 చెంచు జనాభా వుంది. ఐటిడిఎ, ఇతర ప్రాజెక్టుల ద్వారా చెంచులకు శాశ్వతంగా జీవనాధారం కల్పించవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు దాదాపు 30 పర్యాయాలు ఈ జిల్లాను సందర్శించడం జరిగింది. ఈ జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి, జిల్లా వాసులకు ఊరట కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందనే అభిప్రాయం ఈ పర్యటనల వల్ల మా జిల్లా వాసులకు కలిగింది. ముఖ్యమంత్రిగారు వచ్చినప్పుడల్లా ఏదో ఒక పథకం ప్రారంభించడం, ప్రజలకు ధైర్యం కల్పించడం జరిగింది. నేను కోరేది ఒకటే. ప్రభుత్వ పరిశీలనలో వున్న పథకాలకు సంబంధించి వెంటనే వాటిని చేపట్టి, నిత్యం కరువుకాటకాలతో అల్లాడుతున్నటువంటి పాలమూరు ప్రజానీకానికి ఊరట కలిగించండి. ఇతర జిల్లాలకు, ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు వారు వలస వెళ్లకుండా, జిల్లాలోనే శాశ్వతంగా నిర్మాణం పనులు చేపట్టి , ఆ జిల్లాలోనే కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేస్తే కరువు నివారణ సాధ్యమవుతుందని, ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖామాత్యులను ఒకటి కోరుతున్నాను. కరువు కాటకాలతో అల్లాడుతున్న ఈ జిల్లాలో త్రాగడానికి మంచినీరు కూడా లేదు. చాలా గ్రామాల్లో నీటి కొరత వుంది. చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యం కూడా లేదు. రవాణా సౌకర్యాలు లేవు. వీటన్నింటికొరకు నిధులు కేటాయించి , గ్రామాలకు రవాణా సౌకర్యం, మంచినీటి సౌకర్యం, పాఠశాలలు మొదలైనవన్నీ ఏర్పాటు చేసినట్లయితే వలసల నివారణ సాధ్యమవుతుంది. అక్కడి ప్రజలు జీవనాధారం పొందే అవకాశం వుంటుంది.

ఉ.11.20

నేను ముఖ్యంగా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, మహబూబ్‌నగర్ జిల్లాలోని వలస నివారణకు గాను ఒక ప్రత్యేకమైన ప్యాకేజీని ఏర్పాటు చేసి వలసను నివారించి, రైతాంగాన్ని, పజల్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. అలాగే, రైతాంగానికి ఖరీఫ్ సీజన్‌లో పని దొరికినప్పటికీ, రబీ సీజన్‌లో ఉండదు. కాబట్టి రబీ సీజన్‌లో కూడ పని కల్పించేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అందుకు గాను ముఖ్యంగా ప్రభుత్వం మహబూబ్‌నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేసేందుకు గాను అధిక మొత్తంలో నిధుల్ని కేటాయించినట్లయితే మహబూబ్‌నగర్ జిల్లా రైతాంగం, వ్యవసాయ కూలీలు ఈ ప్రభుత్వానికి సర్వదా కృతజ్ఞులై ఉంటారని దాని వల్ల ముఖ్యమంత్రిగారు చేపడుతున్న వివిధ కార్యక్రమాల్ని బలోపేతం చేయడానికి అవకాశం ఉంటుందని మనవి చేసుకుంటూ, దయచేసి కరవు జిల్లా అయిన మహబూబ్‌నగర్‌ను ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా మంత్రిగారికి గుర్తు చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.కృష్ణారావు (కొల్లాపూర్) : అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాకు మరోపేరు పాలమూరు. పాలమూరు లేబర్ అంటే దేశంలోనే ప్రసిద్ధి కాని అభివృద్ధిలో మాత్రం శూన్యం . ఈ రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్ జిల్లా అతి పెద్ద జిల్లా . మరియు తెలంగాణాలో అతి పెద్ద జిల్లా . వర్షపాతం విషయానికి వస్తే, దేశంలోనే మూడవ జిల్లా . మొదటిది జైసల్మేర్, రెండవది అనంతపురం మూడవది మహబూబ్‌నగర్ జిల్లా. మహబూబ్‌నగర్ జిల్లా యొక్క సగటు వర్షపాతం 754 ఎం .ఎం . కాగా, 600 ఎం .ఎం . వర్షపాతం కూడ ఎప్పుడూ దాటలేదు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే వర్షాలు కురుస్తాయి. అటువంటి పరిస్థితి మహబూబ్‌నగర్ జిల్లా వాస్తులకు ఏర్పడింది. రాష్ట్రంలో 70 శాతం రూరల్ పాప్యులేషన్ ఉంటే, మహబూబ్‌నగర్ జిల్లాలో 88 శాతం ఉంది. అంటే అధిక జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవించే కూలీ జనం . అదే విధంగా ఇరిగేషన్ రంగానికి వస్తే, రాష్ట్రంలో 40 శాతం యావరేజ్ ఇరిగేటెడ్ ఏరియా కాగా, మహబూబ్‌నగర్ జిల్లాలో మాత్రం 10 శాతం

మాత్రమే.  86 శాతం జనాభా వర్షపాతంపై ఆధారపడేటటువంటి పరిస్థితి ఏర్పడింది.  దీనికి కారణం మహబూబ్‌నగర్ జిల్లా బీదది కాదు.  మహబూబ్‌నగర్ జిల్లా వాసుల్ని పేదవాళ్లుగా చేయబడారు .  అనేక దశాబ్దాలుగా జిల్లాలో ఎటువంటి ప్రాజెక్టులు చేపట్టకుండా అన్నీ ఉన్నా  అల్లుని నోట్లో శని అన్న మాదిరిగా  జిల్లాలో కృష్ణా, తుంగభద్ర వంటి జీవనదులు ఉన్నా కూడ  ఏ ఒక్క ప్రాజెక్టును కూడ పూర్తి చేయకుండా, జిల్లా వాసులు వలస పోయే పరిస్థితిని కల్పించడం జరిగింది.  20 సంవత్సరాల క్రిందట ప్రారంభించిన జూరాల ప్రాజెక్టు క్రింద 1,22,000 ఎకరాల ఆయకట్టుకు గాను ఇప్పటి వరకు కేవలం 25 వేల ఎకరాలకు కూడ నీరుపారడం లేదు.  అదే విధంగా ఆర్.డి.ఎస్.  క్రింద లక్ష ఎకరాల ఆయకట్టుకు గాను 40 వేల ఎకరాలకు కూడ నీరు పారడం లేదు.  నెట్టంపాడు, కల్వకుర్తి, భీమా  ప్రాజెక్టులన్నీ కూడ కాగితాలకే పరిమితమై, సర్వే దశలోనే ఉన్నాయి తప్ప  ఇప్పటికీ ప్రాజెక్టులను టేకప్ చేయలేదు.  సంవత్సరన్నరం క్రితం కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నిర్మాణం కొరకు 15 కోట్ల రూ.లను బడ్జెట్‌లో కేటాయించినా, ఒక్క రూపాయి కూడ ఖర్చు చేసిన పరిస్థితి లేదు.  ఇటువంటి పరిస్థితుల్లో పాలమూరు లేబర్ పొట్టకూటి కోసమై, దేశంలో మహారాష్ట్ర, కర్ణాటక, మధ్యప్రదేశ్  వంటి ఇతర రాష్ట్రాలకు వలసపోతున్నారు.    మన రాష్ట్రంలో నాగార్జునసాగర్, శ్రీశైలం వంటి ప్రాజెక్టులను నిర్మించి మనకు అన్నం పెట్టి , ఈనాడు వారి అన్నం కోసం ఇతర రాష్ట్రాలకు పొట్టచేతపట్టుకొని వలస పోతున్నారని చెప్పేందుకు నాకు విచారంగా ఉంది.  తరతరాల నుండి ఈ పరిస్థితి కొనసాగుతూనే ఉంది.  రెండు, మూడు ఎకరాలున్న రైతులు కూడ ఈ రోజున వ్యవసాయ కూలీలుగా మారి, వలస పోయే పరిస్థితి ఏర్పడింది.   పేదరికం వల్ల వెట్టి చాకిరీ చేసే వాళ్లు కొందరు అయితే, బాల కార్మికులుగా పని చేసే వాళ్లు కొందరు. ఆకలి చావులతో వృద్ధులు చనిపోవడం, మరికొంత మంది ఆత్మహత్యలు చేసుకోనే వారు కొందరు ఇటువంటి పరిస్థితులు మా జిల్లాలో తాండవిస్తున్నాయి. అదే విధంగా చదువుకొన్న వాళ్లు, పట్టాలు పుచ్చుకొన్న వాళ్లు కూడ ఉద్యోగాలు లేక వలసపోవడం, అండర్ ఎంప్లాయిమెంట్ అంటే బి.ఎ.,  ఎం ఏ. చదువుకున్న వాళ్లు కూడ కూలీ నాలీ చేసుకొనే పరిస్థితి ఏర్పడింది.    ఈనాడు చదువుకున్న యువత నిరాశ, నిస్ప్రహలతో తీవ్రవాదం వైపు మొగ్గు  చూపి తుపాకులు చేతపట్టే పరిస్థితి వచ్చింది. ఆపద్బంధు,  రోష్నీ , ఆదరణ  వంటి కార్యక్రమాల్ని ఎన్ని చేపట్టిన, పరిస్థితిలో మార్పు లేదు.  ఆపద్బంధు విషయానికి వస్తే, జిల్లాలో గత సంవత్సరం 450 మంది చనిపోతే,  100 మందిని మాత్రమే ఆదుకోవడం జరిగింది.  మిగతా 350 మందికి ఒక్క రూపాయి కూడ దక్కలేదు.  అదే విధంగా ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్ స్కీమ్ క్రింద వేల సంఖ్యలో అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి.  ఎన్ని స్కీమ్స్ తీసుకొని వచ్చినా, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా, పాలమూరు ప్రజల జీవన స్థాయిలో మార్పు రాలేదు. రాష్ట్ర మొత్తం ఆదాయం 25 వేల కోట్ల రూ.లు కాగా అందులో 20 శాతం మాత్రమే మనం బడ్జెట్ కేటాయింపులకు ఉపయోగిస్తూ ఉండగా, 60 శాతం సిబ్బంది జీతభత్యాలకు, మిగిలిన 20 శాతం తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికి మాత్రమే సరిపోతున్నది.  అటువంటి పరిస్థితిలో మహబూబ్‌నగర్ జిల్లా వాసుల సంక్షేమానికి ఏ విధంగా ఎంత మేర ఖర్చు పెట్టినా, జిల్లా వాసులు లేబర్‌గానే ఉండిపోయే పరిస్థితి వస్తున్నది. పాలమూరు జిల్లాను దత్తతకు తీసుకొన్నటువంటి ముఖ్యమంత్రిగారు  ఈ జిల్లాను ఆదుకోవడానికి గాను ప్రపంచ బ్యాంక్ నుండి గాని ఇతర ఋణ సంస్థల నుండి కాని ఋణం తీసుకొని వచ్చి   జూరాల, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలకు క్లియరెన్స్ ఇచ్చి ,పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని  మూడు, నాలుగు సంవత్సరాల్లో  పూర్తి చేయాలని కోరుతున్నాను.  అదే విధంగా భీమా ప్రాజెక్టు స్టేజ్ 1అండ్ 2 లకు సరిపడ బడ్జెట్ కేటాయించాలని కూడ ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఉ. 11.30

నీటి సర్వే పూర్తి చేయించి, వచ్చే రెండు మూడు సంవత్సరాలలో వీటిని పూర్తి చేయండి.  అదే విధంగా ఈ నెట్టెం ప్రాజెక్టు పూర్తి చేయడం చాలా అవసరం.  జిల్లాలో ఖనిజ సంపద ఉంది.  అటవీ సంపద ఉంది. కుటీర పరిశ్రమలు, భారీ పరిశ్రమలు స్థాపించి, యువకులలో నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయాలని కోరుకుంటున్నాను.   పాలమూరు లేబరు కొన్ని లక్షల సంఖ్యలో వలస పోతున్నారు.  వీరికి ఇన్సూరెన్సు చట్టాలు గాని, కనీస వేతనాలు గాని లేవు.  కాంట్రాక్టర్సు లేబరును తీసుకువెళ్లి, ఏ యాక్సిడెంటు

అయినా, కాలూ చెయ్యీ పోయినా, వారు తిరిగి పాలమూరుకు వచ్చి మినిమం స్టాండర్డ్ ఆఫ్ లివింగ్ కూడా లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇన్సూరెన్సు లేని కారణంగా వారి బ్రతుకులు భారం అవుతున్నాయి. వారి జీవన స్థితిగతులలో మాత్రం మార్పు రావడం లేదు. అదే విధంగా ఈయొక్క లేబరు వలస పోయిన కారణంగా వారి పిల్లలు చదువులు లేక, రెసిడెన్షియల్ స్కూల్సు లేక దుర్భరమైన పరిస్థితులలో ఉన్నారు. బానిస బ్రతుకులు బ్రతుకుతున్నారు. ఈ పరిస్థితులలో మార్పు రావడానికి బడ్జెటులో మహబూబునగరు జిల్లాను ప్రత్యేక జిల్లాగా భావించి, ప్రత్యేక ప్యాకేజీని శాంక్షను చేసి, మహబూబునగరు జిల్లా రైతులను, లేబరును ఆదుకోవలసిందిగా ఈ సభాముఖంగా మనవి చేసుకుంటూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

డా. ఆర్. రవీంద్రనాధ్‌రెడ్డి :- అధ్యక్షా, మహబూబునగరు జిల్లా నుంచి వలసపోతున్న లేబరును రిహేబిలిటేట్ చేయడానికి ఈ ఒక్క మినిస్టరు గారు ఉంటే సరిపోదు, వారు చేసినా అది తాత్కాలికమే అవుతుంది కనుక, పర్మినెంటుగా చేయాలంటే ఇరిగేషను, మంత్రి గారు కూడా రావాలి. ఇరిగేషను మంత్రి గారు కూడా వుంటే వీరిద్దరూ కలసి శాశ్వత పరిష్కారం చేయడానికి అవకాశం ఉంటుంది. '' మెహబూబ్'' అంటే ప్రేమ అని అర్థం. కాని ఈ మెహబూబ్‌నగరు జిల్లాలో ప్రేమ లేదు. మీదుమిక్కిలి కరువు, బాధలు, ఏడ్పు, కంటి నీరు ఇవన్నీ మిగిలాయి. జిల్లాలో ప్రేమ లేకపోవడమే కాదు, ప్రభుత్వానికి కూడా ఈ జిల్లాపై ఎటువంటి ప్రేమా లేదు. సుహృద్భావంతో ముందుకొచ్చి ఆదుకునే ప్రయత్నం లేదు. భారతదేశంలోనే భాక్రానంగల్, శ్రీశైలం వంటి పెద్ద ప్రాజెక్టులు కట్టిందెవరయ్యా అంటే పాలమూరు లేబరే. మహబూబునగరు సినానిమ్ కరువు జిల్లా అని. ఆకలి జిల్లా అని. ఆ రకంగా ఇది ప్రసిద్ధి. ఈ రకంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన లేబరుకు ఈనాడు కనీసం పని కల్పించకపోతే ఏ విధంగా ప్రభుత్వంలో అందరికీ సహాయం చేస్తున్నామని చెప్పుకోగలుగుతారు? పాలమూరు జిల్లా నుంచి పాలమూరు లేబరుకు ప్రతి నిధులమని, ఎమ్మెల్యేల మని చెప్పుకోవడం బాధగా ఉంది. ఆ పేరు తుడిచిపెట్టడానికి వారికి ప్రభుత్వం ఎటువంటి సహాయం చేయగలుగుతుందో చెప్పాలి.

అధ్యక్షా,పాలమూరు లేబరు మైగ్రేషను అనేది సోషియో ఎకనామిక్ ప్రాబ్లెం. ఎవరైతే యువకులు శక్తి కలిగి వున్నారో వారు వారి ముసలి తల్లిదండ్రులను, పిల్లలను ఇంటి వద్ద విడిచి, దూర ప్రాంతాలకు వెడుతున్నారు. సుమారు 9 నెలల పాటు కుటుంబ భారం, పిల్లల భారం తల్లిదండ్రుల మీద వదలివేసి, ఎక్కడో జీవనం చేసి, కూలి పని చేసి, ఆ రకంగా ఆదా చేసిన డబ్బుతో కుటుంబ పోషణ చేసుకుంటున్నారు. వారు వదలి వెళ్లిన కొద్ది రేషను సరిపోక పోతే, ప్రక్క వారు గానీ, ప్రభుత్వం గాని సహకరించకపోతే ఆకలి చావులకు గురవుతున్నారు. ఆ రకంగా ఆకలి చావులకు మాజిల్లా ప్రసిద్ధి. గతంలో చాలా జరిగేయి. ఇప్పుడు కూడా జరుగుతున్నాయి, రికార్డుల్లోకి రాకుండా. ఇది సోషల్ ప్రాబ్లెం. అదే విధంగా పిల్లలలో ఇల్లిటరసీ రేటు ఎక్కువగా వుంటోంది. పిల్లలను చదివించడానికి ఎవరూ ఉండటం లేదు. తల్లిదండ్రులు దూర ప్రాంతాలలో ఉంటారు. ముసలి తాతలు, అమ్మమ్మలకు వారి మనుమల భవిష్యత్తుపై దృష్టి ఉండదు. ఆ విధంగా లిటరసీ రేటు తగ్గిపోతోంది. ఫలితంగా పిల్లలు లేబరుగా పోవడం, కూలి పని చేసుకోవడం జరుగుతోంది. కనుక సోషల్ ప్రాబ్లెంతో బాటు ఎకనమిక్ ప్రాబ్లెం కూడా ఇందులో ఇమిడి ఉంది. దీనిని అరికట్టవలసిన అవసరం వుంది.

ఇందాకా మా కొలీగ్స్ చెప్పినట్లు 1/3 వంతు జాభా ప్రతి సంవత్సరం ఇక్కడ నుండి మైగ్రేట్ అవుతున్నారు. సుమారు 8.5 లక్షల జనాభా బయటి ప్రాంతాలకు వెడుతున్నారు. కొందరు దుబాయి ప్రాంతాలకు కూడా వెడుతున్నారు. ఈనాడు ఇరిగేటెడ్ ఏరియా తీసుకుంటే, ఆంధ్రప్రదేశ్‌లో 40 శాతం ఉంటే, మాది 20 శాతం మాత్రమే. అంత తక్కువగా ఉంది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ రోజున మహబూబునగరు జిల్లాకు కృష్ణా, తుంగభద్రా నదులు ఉన్నందువల్ల సస్యశ్యామలంగా అవుతుందని ఆశించాము. ఆ విధంగా ప్యాకేజీలు కూడా ఉన్నాయి. కర్ణాటక ప్రాంతంలో గద్వాల, ఆలంపూరు రాయచూరు

జిల్లాలో ఉండేవి. మాకు ఈనాడు నీళ్లు పుష్కలంగా వుంటే తెలుగుతో బాటు అన్ని భాషలూ నేర్చుకుని వుండేవాళ్లం. ఈనాడు తెలుగుకే పరిమితమై, ఇతర భాషలు రాని అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాం. గద్వాల, ఆలంపూరు ప్రాంతానికి నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా, అప్పర్ కృష్ణా ద్వారా, లిఫ్ట్ కెనాల్ ద్వారా నాలుగున్నర లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలి. కాని ఇంతవరకూ నెట్టెంపాడు ద్వారా ఇస్తున్నది 29 వేల ఎకరాలకు మాత్రమే. జూరాల ప్రాజెక్టు ద్వారా ఒక లక్ష ఎకరాలకు మాత్రమే ఇస్తున్నారు. అంటే 1/4 వంతు మాత్రమే వాటర్ ఆంధ్రప్రదేశ్ అవతరణ వల్ల మాకు లభించిందని మనవి చేస్తున్నాను. తాత్కాలికంగా మీరు వాటర్‌షెడ్ కార్యక్రమాలు తీసుకున్నా, ముందడుగు కార్యక్రమం తీసుకున్నా ఇవి తాత్కాలిక చర్యలే. ప్రతి 3 సంవత్సరాలకు మాకు కరువు వస్తోంది. ప్రతి 3 సంవత్సరాలకు ఆకలి చావులు చస్తున్నారు. ప్రతి 3 సంవత్సరాలకు లేబరు పెద్ద ఎత్తున వలస పోతున్నారు. కనుక శాశ్వతంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. There is a proverb. మీరు విజన్ 2020 అంటున్నారు. If you have vision of one year, you should cultivate flowers, if you have vision of ten years, you should cultivate trees and if you have vision of eternity you should cultivate the people. You should cultivate the people of Mahaboobnagar district by constructing the projects. ప్రాజెక్టు కన్‌స్ట్రక్షనుకు రెండు కోట్లో మూడు కోట్లో పెట్టేస్తే సరిపోదు. 1981లో మొదలు పెట్టిన జూరాల ప్రాజెక్టు 5 సంవత్సరాలలో పూర్తి కావలసి వుండగా 20 సంవత్సరాల తర్వాత కూడా 40 శాతం మాత్రమే పూర్తి అయింది. కారణం ఏమిటంటే మీరు ఎలకేట్ చేయకపోవడమేనని మనవి చేస్తున్నాను. ఇప్పుడు 40 వేల ఎకరాలకు యుటిలైజ్ చేసుకోలేకపోతున్నాము. జూరాల ప్రాజెక్టు కింద నీరు కేటాయించవలసిన అవసరం ఉంది. రూ.10 కోట్లో, 20 కోట్లో ఇస్తే పూర్తి కాదు. 2003 నాటికి జూరాల ప్రాజెక్టును పూర్తి చేసి ఒక లక్షా 3 వేల ఎకరాలు సాగు కావడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ 11 . 40

ఆ విధంగా ఆర్‌డియస్ విషయంలో మీరు చాలా చిన్నచూపు చూస్తున్నారు . ఇది ఇంటర్‌స్టేట్ ప్రాజెక్టు . ఆలంపూర్, గద్వాల కర్ణాటక స్టేట్‌లో వున్నప్పుడు సఫిషియెంట్ వాటర్ వచ్చేది . 87 గ్రామాలకు రావలసిన నీరు 40 కే వస్తున్నది . లింక్ ఛానల్‌కు ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్ వేశారు చాలా సంతోషం . కొన్ని నిధులు కేటాయించారు . గత సంవత్సరం నుండి ఇప్పటివరకు స్ట్రక్చర్ నిర్మాణం చేయనిదానికి ఈ 2001 రబీ క్రాప్‌కు అయినా నీళ్లు అందించడానికి సిద్ధంగా వున్నారా ? దానికి రు 2 కోట్లు ఇచ్చారు . అది సరిపోదు . ఇది కూడా ఆర్‌డియస్ రీ గ్రేడేషన్ కార్యక్రమం వరకు ఆగాలి . దాని కొరకు కనీసం రు 5 కోట్లు ఇస్తే గానీ ఇది పూర్తి కాదు . అప్పటికి గానీ ఆర్‌డియస్ కెనాల్‌కు నీళ్లు వెళ్లదు . కె సి కెనాల్ మోడరనైజేషన్ జపాన్ సహాయంతో తీసుకున్నారు . ఆ ప్యాకే జి పూర్తయింది . అదేవిధంగా ఆర్‌డియస్ కెనాల్ మోడరనైజేషన్ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందా ? 17 . 1 టిఎంసి మహబూబ్ నగర్‌కు ఆడియస్ కెనాల్‌ద్వారా ఎలాట్‌మెంట్ వుంటే 7 టిఎంసి కంటే ఎక్కువనీరు రావడంలేదు . అంటే 60 శాతం కంటే ఎక్కువ నీరు రిలీజ్ కావడంలేదు . కారణం ఏమిటంటే మోడరనైజేషన్ కాకపోవడం వలన ట్యాంపరింగ్ కావడం వలన, కర్ణాటక వారు ఎక్కువ యుటిలైజ్ చేసుకోవడం వలన , దీనికి డిస్ట్రిబ్యూటరీ లైనింగ్ కావలసిన అవసరం ఉంది . లిఫ్ట్ ఇరిగేషన్ కావలసిన అవసరం ఉంది . కాబట్టి దీనికి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను . సరళాసాగర్, కోయిల్‌సాగర్ బ్రహ్మాండమైన వెలుగు వెలిగిన పరిస్థితి ఉంది . అది సౌత్ ఈస్ట్ ఆసియాలోనే ప్రత్యేకంగా సైఫన్ సిస్టంతో నీరు వాడే పరిస్థితి . దానికి ఈనాడు నీరురాక ఆర్కియోలాజికల్ డిపార్ట్‌మెంట్‌వారికి పనికివచ్చేవిధంగా ఉంది . ఇది ఒక మ్యూజియం పీస్‌గా మిగిలిపోయింది . మొన్న ఉల్ఫన్‌సన్‌గారు వచ్చినప్పుడు చెప్పడం జరిగింది . కోయిల్‌సాగర్ ప్రాజెక్టుకు నేను ఫండ్స్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నానని చెప్పడం జరిగింది . ప్రాజెక్టును చేపట్టమని కూడా చెప్పడం జరిగింది . కోయిల్‌సాగర్‌లో నీళ్లు నింపడానికి ప్రయత్నం చేయండి . ఈ సరళాసాగర్, కోయిల్‌సాగర్ మోడరనైజ్ అయితే, సుమారు 30 వేల ఎకరాల ఆయకట్టు స్టెబిలైజ్ అవుతుంది . అది ఈనాడు స్వాలోగా మిగిలిపోయింది . దానిని స్టెబిలైజ్ చేయండి .

భీమా ప్రాజెక్టు పేరుకు మాత్రమే, నామమాత్రంగా భీమా ప్రాజెక్టు ఉంది . 1, 2 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా భీమా ప్రాజెక్టును ఇచ్చామని చెప్పారు . కొత్తకోటలో శంకరసముద్రానికి ముఖ్యమంత్రిగారు ఫౌండేషన్‌స్టోన్ వేశారు . బ్రహ్మాండమైన గ్రానైట్‌రాయి . దానిని ఒక్క సంవత్సరంలో పూర్తిచేస్తామని చెప్పారు . ఇప్పటివరకు నాబార్డు శాంక్షన్ కూడా కాలేదు . పనులు పూర్తికాలేదు . ఈ శంకర సముద్రానికి లిఫ్ట్ ఎప్పుడు పూర్తవుతుందో చెప్పాలని కోరుతున్నాను . లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ తుంగభద్ర .......

(బెల్ )

దీనికి కొంత సమయం ఇవ్వాలి . ఇంతకుముందు క్వశ్చన్ అడిగితే ఎలా చేయలేదు . ఒక్క సప్లిమెంటరీ మాత్రమే వచ్చింది . లిఫ్ట్ ఇరిగేషన్ water water every where, but no water for fields.

జిల్లాలో కృష్ణ ఉంది, తుంగభద్ర ఉంది మొత్తం 300 కిలోమీటర్లు లెంగ్త్ వుండి ప్రతిచోట లిఫ్ట్ ఇరిగేషన్ తీసుకునే అవకాశం ఉంది . కానీ ఫండ్స్ కొరత ఉంది . మీవైపు నుండి రావాలి . పొలిటికల్ విల్ ఉండాలి . ప్రభుత్వ సహకారం ఉంటే కానీ మనం వీటిని తీసుకోడానికి అవకాశం లేదు . ఇవి కాకతీయ రాజులు కట్టిన చెరువులు ఒక్కొక్కసారి చెరువు నిండితే మూడు, నాలుగువేల ఎకరాలకు సరిపోయే అవకాశం ఉంది . వీటన్నింటికీ ఇన్‌ఫ్లోస్ లేవు . వూకశెట్టి వాగునుండి లిఫ్ట్‌చేస్తే ఈ చెరువులు నిండడానికి అవకాశం ఉంది . తక్కువ ఖర్చుతో ఈ విధంగా 4,5 లక్షల ఆయకట్టు స్టెబిలైజ్ కావడానికి అవకాశం ఉంది . నెట్టెంపాడు ప్రాజెక్టును కుదించారని చెప్పారు . 2 లక్షల ఎకరాల నుండి 29 వేలకు కుదించారు .

శ్రీశైలం ప్రాజెక్టు 1981 లో ప్రారంభించినపుడు మహబూబ్ నగర్ జిల్లాలో 58 గ్రామాలు నీట మునిగిపోతే వారికి కొంత ప్యాకేజి ఇచ్చారు . గ్రామాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇస్తామని అన్నారు . ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పారు . జివో 98 ప్రకారం స్మాల్, మార్జినల్ రైతులకు ఉద్యోగాలు ఇస్తామని అన్నారు . ఇప్పటికి ఎంత మందికి ఇచ్చారు ? కేవలం 13 మందికి మాత్రమే ఇస్తే ఇంకా 110 మంది వెయిటింగ్ లిస్ట్‌లో వున్నారు . వారికి ఏజ్ బార్ అయ్యే సమయం వచ్చింది . పోయినసారి గౌరవ మండవ వెంకటేశ్వర రావుగారు మీటింగ్ పెట్టినపుడు అందులో చర్చకు రావడం జరిగింది . ఇవన్నీ డిస్కస్ చేశాము . ఇది ఎకడమిక్‌గా మాత్రమే మిగిలిపోయింది తప్ప యాక్షన్ టేకెన్ రిపోర్టు లేదు . దీనిపై యాక్షన్ ఏమిటి ? చెప్పండి ? జివో 98 ప్రకారం ఎంతమందికి ఉద్యోగాలు, మునిగిపోయిన వారికి పునరావాసం ఎప్పటివరకు ఇండ్లు కట్టించి ఇస్తారు ? లిటిగేషన్, నాన్ లిటిగేషన్లు కూడా ఇప్పటికి 20 సంవత్సరాలవుతున్నా ఇప్పటికి కూడా కాంపెన్సేషన్ కొరకు ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు . వారికి కాంపెన్సేషన్ ఎప్పుడు ఇచ్చేది చెప్పవలసి ఉంది . జూరాలలో కూడా చాలా పెండింగ్ కేసులు ఉన్నాయి . వాటికి ఎప్పటివరకు పేమెంట్ చేస్తారు ? వీటన్నింటిగురించి పంచాయతి రాజ్ మంత్రిగారు ఎడ్ హాక్ బేసిస్, 1,2 సంవత్సరాల కార్యక్రమమయితే వారు చెబుతారు . ప్రాజెక్టులకు సంబంధించి గౌరవ ఎం . వెంకటేశర రావుగారు ఉంటే చెబుతారు . వీటిని వార్‌ఫుట్టింగ్ బేసిస్‌లో పాలమూరు లేబర్ మీద సింపతీ ఉంటే, జాలి ఉంటే, వారి కన్నీరు మీద సింపతీ ఉంటే వెంటనే ప్యాకేజి తీసుకోండి . ఎక్స్‌ట్రీమిస్ట్ ఎఫెక్టెడ్ ఏరియా అని కరీంనగర్‌కు వరంగల్ ప్యాకేజి ఇస్తున్నారు . కొని వేల కోట్ల రూపాయలు పెట్టి రోడ్లు తీసుకుంటున్నారు . కొన్ని వేల కోట్లు వెచ్చించి మిగతా కార్యక్రమాలు తీసుకుంటున్నారు . మహబూబ్ నగర్ జిల్లాకు కూడా ఒక ప్యాకేజి ఇవ్వండి . ఇక్కడ కూడా ఎక్స్‌ట్రీమిస్ట్ ఇన్‌ఫెస్టేషన్ ఉంది . అచ్చంపేట, కొల్లాపూర్ మిగతా ప్రాంతాలలో ఎక్స్‌ట్రీమిస్ట్‌లు వున్నారు . అక్కడ డెవలప్‌మెంట్ లేకపోవడం వలన విచ్చలవిడిగా వున్నారు . లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు తీసుకున్నా దశాబ్దాల తరబడి పెండింగ్ ఉంది . తగిన నిధులు కేటాయిస్తే ఎప్పుడో పూర్తయే పరిస్థితి ఉంది . ప్యాకేజి విషయంలో

ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవాలని మనవిచేస్తూ, జివో ద్వారా ప్రభుత్వం నుండి ఉద్యోగాలకు, రిహ్యాబిలిటేటెడ్ ప్రాంతాలలో ఐఏపై ద్వారా కొంత పర్సంటేజి కేటాయిస్తామని అన్నారు . వీటికి కొంత కేటాయించమనీ, ప్యాకేజి ఎటువంటి ప్యాకేజి ఇస్తారు ? వారికి కూలి, జీవనభృతి కల్పించడానికి ప్యాకేజీ విషయంలో మంత్రిగారు సెలవివ్వాలని కోరుతూ, ఈ మహబూబ్ నగర్ జిల్లా బాండెడ్ లేబర్‌ను ఆదుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన కూలీల విషయానికి వస్తే మొత్తం ఆంధ్రదేశంలో ' సస్తా ' గా దొరికేది ఇక్కడ ఉండే పాలమూరు లేబరు అంటారు . రాష్ట్రవ్యాప్తంగా పేరు ఉంది, దేశవ్యాప్తంగా కూడా ఈ పేరు వచ్చే పరిస్థితి ఉంది . డెడ్ చీప్‌గా ఈ వర్కర్లు మనకు కనిపించే పరిస్థితి పరిశీలించితే కంట్రాక్టర్లు రోడ్లు పని చేసే దగ్గర బాండెడ్ లేబర్ అంటే బాధపడతాము గానీ, అంతకంటే దారుణంగా పనిచేస్తున్న విధానం ఉంది . వీరికి చిన్న పిల్లలు ఉంటే ప్రిఫర్ చేయరు . ముసలివారు ఉంటే వదిలివేసి రమ్మని చెబుతారు . పిల్లలు, ముసలివారిని వదిలివేసి రావడం వలన వారంతా జిల్లాలో మిగిలిపోతుంటారు . ఒకసారి మహబూబ్ నగర్ జిల్లాకు సంబంధించిన విశ్లేషణ చేస్తే మూడువంతులు గ్రామాలు మొత్తం ఖాళీగా వున్నాయి . అనేక సంస్థలు దీనిని ఎనలైజ్ చేయడం జరిగింది . పెద్దలు మన దగ్గర వున్న పౌర సరఫరాల మంత్రిగారి స్వంత జిల్లా . అక్కడ అనేకమంది అనేక సమస్యల గురించి మాట్లాడుతూ వాటికి అనేకరకాల చర్యలు తీసుకోడానికి వీలుందని మిత్రులు చెప్పారు . కాకతీయ రాజులు కాలంలో చెరువులు త్రవ్వాలనే ఆలోచనతో త్రవ్వలేదు . కరువులు రాలేదని చెప్పడానికి లేదు . ఇంతకంటే ఎక్కువ కరువు వచ్చింది . వారికి ఏదో రకమైన పని కల్పించడం కోసం ఆ రోజులలో చెరువులు త్రవ్వించారు, అనేక పనులు చేయించారు . మహబూబ్ నగర్ జిల్లాకు కరువు రాని సంవత్సరం లేదు . మనం ఏదో 10, 15 సంవత్సరాలకు ఒకసారి వస్తుందని అనుకుంటాము. మహబూబ్‌నగర్ జిల్లా దానిని ఆనుకుని మా దేవరకొండ ఎప్పుడూ చూస్తాము దాని పరిస్థితి . ప్రభుత్వం క్యాటగరికల్‌గా ఏమి నిర్ణయం తీసుకుంటుందనేది చెప్పాలి. పాలకులు గతంలో ఎవరయినా, ఇప్పుడు ఎవరున్నా మన బాధ్యత ఏమిటని ఆలోచించాల్సిన అవసరం ఉంది . పునరావాస చర్యలు కల్పిస్తాము అంటే తమరి ద్వారా కోరేది ఏమిటంటే, పునరావాస చర్యలు నేను చెప్పడం ఏమిటి అధ్యక్షా .

ఉ.11.50

పునరావాస చర్యలను మేము చెప్పడం ఏమిటి? మనం దారిద్ర్య నిర్మూలన మిషన్ అనే దానిని పెట్టాము. ఆ మిషన్‌కు పని చెప్పాలి. ఆ మిషన్‌ను అక్కడ ఆపరేట్ చేస్తే, ఇంటర్నెట్ ద్వారా మీరు తెలుసుకుంటే, దారిద్ర్యం అక్కడ వుందా లేదా అనేది తెలుస్తుంది. ఆ విషయాలన్నిటినీ ఆలోచించుకుంటే, ఆ మిషన్‌ను అక్కడ ఆపరేట్ చేయడం లేదు. ఆ మిషన్‌ను అక్కడ ఆపరేట్ చేయండి. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి ఒక్కొక్క గ్రామాన్ని పరిశీలన చేసినపుడు అధ్వాన్నమైన పరిస్థితి వుంది.

శ్రీరంగనాయక స్వామికి సంబంధించిన శ్రీరంగాపురం అనే ఏరియా పచ్చగా వుండేదని చరిత్రలో వుంది. సుమారు 5,000 ఎకరాల ఏరియాలో 61000 కుటుంబాలు బ్రతికేవి. ఇప్పుడు అక్కడ కూడా నీరు లేదు. ఆకలి చావులు ఎక్కడ చస్తున్నారంటే, ఆ గ్రామంలోనే అని పత్రికలలో వచ్చింది. దీని తీవ్రత ఎంత వుంది అనేది ఆలోచించుకుంటే, తీవ్రతకు సంబంధించి మాకు ఎవరూ చెప్పలేదు, తీవ్రత ఏమిటి, మాకు రిపోర్ట్ రాలేదు అని ప్రభుత్వం అనకూడదు. మీకు రిపోర్ట్ రాకపోవడం ఏమిటి? ప్రభుత్వం మీది, ప్రభుత్వ యంత్రాంగమంతా మీ దగ్గరే వుంది. రిహాబిలిటేషన్ కల్పించడంలో ప్రభుత్వం సరియైన చర్యలు తీసుకోవడం లేదు. ఇది ఆలోచించవలసిన అవసరం వుంది.

6 లక్షల మంది వ్యవసాయ కూలీలు వలస వెళ్లారని రాములులుగారు చెప్పారు. మా దగ్గర వున్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం సగానికి సగం జనాభా వెళ్లిపోయారు. అధికార పక్షం నుంచి కాని, ప్రతిపక్షం నుంచి కాని ఎవరు కోరినా, అక్కడ శాశ్వతమైన పరిష్కారం కావాలని కోరుతున్నాము. శాశ్వత పరిష్కారం కోసం ఏ రకమైన చర్యలను మీరు తీసుకోబోతున్నారు? దానికి ప్రాతిపదిక ఏ రకంగా పెట్టబోతున్నారనేది చెప్పాలని నేను కోరుతున్నాను. ఇంకొక విషయం, మా మంత్రి జనార్ధన రెడ్డిగారికి కోపం వస్తుంది, నేను అక్కడ ఆకలి చావులు వున్నాయంటే. విపరీతమైన ఆకలి చావులున్నాయని మా సి.పి.ఐ.(ఎం) పార్టీ పేద వారికి అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసింది. 'ఆకలి చావులు కమ్యూనిస్టుల సృష్టి – నాగం' ఇది పత్రికలలో వచ్చింది. పరమాన్నంతో భోజనాలు దొరికే వారికి అంబలి కేంద్రాలతో పనేముంది?

మీరు వితంతు పెన్షన్లు, వృద్ధాప్య పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, కరువు భత్యాలు ఇచ్చారని అంటున్నారు. ఇవ్వలేదని నేనూ అనడం లేదు. కాని ఆ ఇచ్చింది వారికి దొరకకపోవడంవల్ల వారు అంబలి త్రాగడానికి ముందుకు వచ్చారు. నాగం జనార్ధన రెడ్డిగారు వింటే బాగుండదనేమో వినడం లేదు. అనేక విషయాలు నేను చెప్పేవి వారి జిల్లాకు సంబంధించినవే. మనం స్వర్ణాంధ్ర అనుకునేది, ఆకలి చావులకు అగ్రభాగాన నిలబడుతున్నది. శాశ్వతమైన చర్యలను తీసుకోడానికి వనరులు వున్నాయి. సోదర సభ్యులు రవీంద్రనాథ్ రెడ్డిగారు చెప్పారు. మీరు ఖచ్చితమైన చర్యలను తీసుకోండి. నేను చెబితే, నెగెటివ్‌గా చెప్పేనంటారు. వాటిని మీరు పాజిటివ్‌గా తీసుకుని, శాశ్వతమైన చర్యలను తీసుకోవాలి.

వలసలు వెళ్లిపోవడంవల్ల పిల్లలు, వృద్ధులు మిగిలిపోతున్నారు. మేము వెళ్లి చూసినా, మీరు వెళ్లి చూసినా, స్వచ్ఛంద సేవా సంస్థలు వెళ్లి చూసినా, అక్కడ లెఫ్ట్ ఓవర్ ముసలివాళ్లు పిల్లలు వుంటున్నారు, వారే ఎక్కువ చచ్చిపోతున్నారు. దానికి ఖచ్చితమైన ప్రాతిపదిక ఏమిటి? వారేమీ బలిసిపోలేదు. వారికి పునరావాసం కోసం ఏర్పాటు చేస్తే తప్పేముంది? అక్షరాస్యత లేదని చదువుకుందాం, బడికి పోదాం రండని కార్యక్రమాలు పెడుతున్నారు. ఆ పిల్లలకు ప్రత్యేకమైన పాఠశాలలు ఏర్పాటు చేసి ఎడ్యుకేషన్, తిండి, వంటి వసతులను ఏర్పాటు చేయడంలో తప్పులేదు. స్వర్ణాంధ్ర సాధనకు ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించదలచుకుంటే, 20 సంవత్సరాల కాలాన్ని గురించి ఆలోచిస్తే, మహబూబ్‌నగర్ జిల్లా అసలు కనపడదు. ఒక సంవత్సరాన్నే మీరు లెక్కలోకి తీసుకుని అన్ని వాస్తవాలను ఆలోచించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, కరువు విషయంలో శాశ్వతమైన ప్రాతిపాదికను చేపట్టాలని, రిహాబిలిటేషన్ తోపాటు శాశ్వత ప్రాతిపదిక ఏమిటనేదానిని సభ ద్వారా ప్రజలకు తెలియజేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలోని వలస కూలీలకు జీవనోపాధి గురించి గౌరవ సభ్యులు రాములు గారు, కృష్ణారావుగారు, రవీంద్రనాథ్ రెడ్డిగారు, నర్సింహయ్య గారూ చాలా విషయాలను చెప్పారు. వాస్తవంగా మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదు చేయబడిన జిల్లా. విస్తీర్ణంలో చూసుకుంటే, మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలోనూ, తెలంగాణా జిల్లాల్లో మొదటి స్థానంలోను వుంది. అదే విధంగా జనాభా కూడా అదే ప్రపోర్షన్‌లో వుంది.

ఈ జిల్లాను కరువు బారి నుంచి రక్షించడానికి, శాశ్వతమైన ఉపాధి కల్పించడానికి, ఈ జిల్లాలో, రాబోయే రోజులలో వున్న వనరులను సద్వినియోగపరుచుకోడానికి, రాష్ట్ర ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక చక్కటి ప్రణాళికను తయారు చేసి, మహ బూబ్‌నగర్ జిల్లా నుంచి వలస వెళ్లే పేద ప్రజానీకాన్ని వలస వెళ్లకుండా ఆపుచేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. నేను ఈ సందర్భంలో గౌరవ సభ్యులకు మనవి చేసేది, ఈ జిల్లాలో విస్తీర్ణం గురించి నేను ఇప్పుడే చెప్పాను. జాగ్రఫికల్‌గా 18.47 లక్షల హెక్టార్లు వుంది. ఇందులో ఫారెస్ట్ 3 లక్షల హెక్టార్లు వుంది. కాని చెట్లు లేవు. పేరుకు అటవీ ప్రాంతం, కాని, దేరార్ నో ట్రీస్.

అదే విధంగా అన్‌కల్టివబుల్ లాండ్ 92,678 హెక్టార్లు వుంది. నాన్ అగ్రికల్చర్ యూజ్‌లో 7.76 లక్షల హెక్టార్లు వుంది. అదర్ ఫ్యాలో లాండ్స్ 11,231 హెక్టార్లు వుంది. నెట్ ఏరియా సోన్ ఔటాఫ్ దిస్ ఏరియా 9.19 లక్షల హెక్టార్లు. ఈ విధంగా ఫ్యాలో లాండ్స్ అన్నీ ఒక్కొక్క క్యాటగిరీ క్రింద వున్నాయి. రవీంద్రనాథ్ రెడ్డిగారు మాట్లాడుతూ, పంచాయతీరాజ్, రూరల్ డవలప్‌మెంట్‌కు సంబంధించిన కార్యక్రమాలతోపాటు మధ్య తరహా, పెద్దతరహా ప్రాజక్టుల గురించి ప్రస్తావన చేసారు. వారు అన్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి మహబూబ్‌నగర్ జిల్లాపై ప్రేమ లేదని. వారి ప్రసంగంలో, వారి ప్రేమంతా మధ్య తరహా, మీడియం ఇరిగేషన్ గురించి మాత్రమే చూపించారు, పంచాయతీరాజ్ మీద తక్కువ ప్రేమ చూపించారు.

అదే విధంగా గౌరవ సభ్యులు రాములు గారు మాట్లాడినపుడు కొన్ని వివరాలను అడిగారు. ఈ జిల్లాలో, ప్రత్యేకంగా మా శాఖకు సంబంధించి, పంచాయతీరాజ్ టాంకులు ఎన్ని వున్నాయి, వాటి క్రింద ఎంత ఆయకట్ట వుంది, మీరు ఏమి చేయబోతున్నారు అని గౌరవ సభ్యులు రాములు గారు అడిగారు. మా డిపార్ట్‌మెంట్ మాటలతో కాక చేతలతో అభివృద్ధిని చూపిస్తున్నది. ఈ సంవత్సరం ఈ జిల్లాలో వుండే రైతులు, రైతు కూలీలు, మైనర్ ఇరిగేషన్ స్కీమ్స్ ఫంక్షన్ చేయలేకపోవడంవల్ల వలసలకు వెళ్లవలసిన ప్రమాద పరిస్థితిని కాపాడడానికి ప్రభుత్వం చర్యలను తీసుకున్నది. జిల్లాలో 5,374 పంచాయతీరాజ్ టాంకులున్నాయి. వాటి క్రింద 41,740 హెక్టార్ల విస్తీర్ణం వుంది . అయితే ఇందులో, గత సంవత్సరం ఒక్క రోజు పడ్డ అధిక వర్షపాతం వల్ల 442 టాంకులు బ్రీచ్ అయ్యాయి.
మ.12.00

వీటికి 196 బ్రీచ్‌లు ఇప్పటికే శాశ్వతపరిష్కారం క్రింద క్లోజ్ చేశాము. అదే విధంగా, 246 రింగ్ బండ్స్ కూడా చేశాము. వీటన్నింటిని ఈ వర్షాకాలం వరకూ బ్రీచ్ అయిన ట్యాంక్స్‌ని బ్రీచ్ ఫిల్లింగ్ చేసి ఆయకట్టును రెస్టోర్ చేయడానికి కావలసిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అంతేకాకుండా శాశ్వతంగా ఇటీవల చర్చిల్లో ఉంది. నాబార్డ్ అధికారులతో చర్చించి బ్రీచ్ ఫిల్లింగ్ ట్యాంక్స్ కాకుండా రేపు రాబోయే రోజులలో 5,374 ట్యాంక్స్ మహబుబ్‌నగర్‌లో ఇంకా కొన్ని ట్యాంక్స్ గత ఎన్నో సంవత్సరాల నుండి మరమ్మత్తులకు నోచుకోకుండా తిరిగి వరదలు వచ్చినప్పుడు ప్రమాదం నుండి రక్షించుకోవడానికి అవకాశం ఉంది. గండ్లుపడే మొదటి దశలో 50 ఎకరాల నుండి 100 ఎకరాల లోపు ఉన్న ట్యాంక్స్ అన్నింటిని నాబార్డ్ వారితో చర్చించాము. వాటిని ఇంప్రూవ్‌మెంట్ చేయడానికి స్ట్రెంగ్తెన్ ఆఫ్ బండ్స్, ఎనీ రిపేర్ టు విఆర్ఎమ్ స్లుయిస్ ఆర్ రెక్టిఫైడ్ ఎనీ ఫీడర్ ఛానల్స్ అటువంటి ప్రధానమయిన చర్యలు తీసుకొని ఈ ఆయకట్టు క్రింద చెరువులు మరమ్మత్తు చేయడానికి ఇటీవల నాబార్డ్ అధికారులతో చర్చించాము. అతి త్వరలోనే వాటన్నింటిని వారి దృష్టికి తీసుకువెళ్లి మిగతా చెరువులకు శాశ్వత పరిష్కారం కోసం నిధులు కూడా సమకూర్చడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు రాములు గారు పంచాయితీరాజ్ ట్యాంక్స్ వాటితోబాటు వాటర్ షెడ్స్ గురించి చెప్పారు. వాస్తవమే. మా డిపార్ట్‌మెంట్ ద్వారా పంచాయితీరాజ్‌ట్యాంక్స్‌కి ఆ విధంగా చేపట్టి తద్వారా ఆయా ప్రాంతాల నుండి వలస వెళుతున్న ప్రజలను అరికడుతున్నాము. ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నాము. గౌరవ ముఖ్యమంత్రిగారు 1997లో ఈ రాష్ట్రంలో ఉన్న బీడు భూములలో , షాలో ల్యాండ్స్‌లో వివిధ రకాల ట్రీట్‌మెంట్ ఇచ్చి ఆయా ప్రాంతాలలో శాశ్వత కరువు పరిష్కారం కోసం చర్యలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా, మహబూబ్‌నగర్ జిల్లాలో రు.24,75,00,000లతో డిపిఏపి ప్రోగ్రామ్ విషయం అందరికి తెలిసినదే. దీనికింద ఈ జిల్లాలో 414 వాటర్‌షెడ్స్, ఇఏఎస్ క్రింద 212 మొత్తం ఈ రెండు పద్దుల క్రింద ఇంతవరకూ రు.12,52,00,000 ఖర్చు పెట్టి మహబూబ్‌నగర్ జిల్లాలో దాదాపు రు.15 లక్షల పనిదినాలను లేబర్‌కి కల్పించడం జరిగింది.

సభ్యులు రాములుగారుమరొక ప్రశ్న అడిగారు. డిపిఏపి కార్యక్రమం క్రింద జిల్లాలో 10 సంవత్సరాల కార్య క్రమం చేపట్టడం జరిగింది. 556 వాటర్‌షెడ్స్ కాకుండా, ఇంకా మిగతావి ఫేజ్డ్ మ్యానర్‌లో తీసుకుంటాము. ఈ జిల్లాలో 8 లక్షల

హెక్టార్లను వాటర్‌షెడ్ క్రింద తీసుకోవాలనేది మా లక్ష్యం . ఇంతవరకూ, మేము చేసింది 2,72,00,000 హెక్టార్ల ట్రీట్‌మెంట్ జరుగుతోంది. మిగతా బ్యాలెన్స్ కార్యక్రమం చెపట్టడానికి కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాము. డిపిఏపి పథకం ద్వారా ఈనాడు అనేక కార్యక్రమాలు తీసుకొంటున్నాము. చెక్ డ్యామ్స్, పర్క్యులేషన్ డ్యామ్స్, డీసిల్టింగ్ కార్యక్రమాలు తీసుకోవడం జరుగుతోంది. తప్పకుండా మహబుబ్‌నగర్ జిల్లాలాంటి కరువుకి గురయిన గురవుతున్న జిల్లాలకు మా డిపార్ట్‌మెంట్ ద్వారా ఈ వాటర్ షెడ్ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది. నేను ఇటీవలే మహబుబ్‌నగర్ జిల్లా పర్యటించాను. అక్కడ చాలా మంచి ఫలితాలు వస్తున్నాయి. రైతులు అక్కడున్న ప్రజలు భాగస్వామ్యులవుతున్నారు. రాబోయే రోజులలో ప్రజల పార్టిసిపేషన్‌తో ఇంకా మంచి ఫలితాలు వస్తాయని తెలియచేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు డిపిఏపి ప్రోగ్రామ్ క్రింద కరువు జిల్లాలను, అందులోనూ ముఖ్యంగా మహబుబ్‌నగర్ జిల్లా అందులో ఒకటిగా ప్రత్యేకమయిన అవకాశాన్ని కల్పించడానికి చొరవ తీసుకున్నారని తెలియచేస్తున్నాను. ఇంకొక కార్యక్రమం గురించి అడిగారు. డిపిఐపి గురించి కూడా అందరికి తెలిసినదే. రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రిగారి కృషి మేరకు ఈ వెనకబడిన జిల్లాలను గుర్తించడం జరిగింది. ఇప్పటికి 6 జిల్లాలను గుర్తించారు. అందులో మహ బూబ్‌నగర్ ఒకటి. ఈ జిల్లాలో 35 మండలాలు దీని క్రిందకు తీసుకున్నాము. ఇదీని కోసం వెలుగు ప్రోగ్రామ్ పెట్టాము. దాని క్రింద అక్కడున్న పేదరికాన్ని నిర్మూలించడం కోసం శాశ్వత పరిష్కారం క్రింద రు.113 కోట్ల 40 లక్షలు దీని క్రింద కేటాయించాము. దీనికిగాను నర్సింహయ్యగారు మాట్లాడారు. ఈ ప్రోగ్రామ్ క్రింద ఇన్స్‌ట్యూషన్ ఆఫ్ వుమెన్ కెపాసిటి డెవలప్‌మెంట్ క్రింద రు.23 కోట్ల 50 లక్షలు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ ఎవాల్యూషన్ క్రింద రు. 5కోట్ల 50 లక్షలు, అడిషనల్ సపోర్ట్ ఫర్ గర్ల్ ఛైల్డ్ లేబర్ డ్రాపౌట్‌కి రు. 14 కోట్ల 70 లక్షలు , కమ్యూనిటి ఇన్వెస్ట్‌మెంట్ ప్రోగ్రామ్ క్రింద రు.55 కోట్లు ఈ విధంగా ఈ జిల్లాలో ఒక లక్ష కుటుంబాలకు ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోంది. ఈ కార్యక్రమం 5 సంవత్సరాలు కొనసాగుతుంది.

ఈ వెలుగు ప్రోగ్రామ్ ద్వారా మహబుబ్‌నగర్ జిల్లాలో పేదలకు వివిధ యాక్టివిటీస్ క్రియేట్ చేసి లక్ష కుటుంబాలు 7,000 గ్రూప్స్ తయారుచేసి ఈ కార్యక్రమం చేయాలని ముందుకు పోతున్నాము. గౌరవసభ్యులు నర్సింహయ్యగారు చెప్పారు. ఈ జిల్లాలో డ్రాపౌట్స్‌కి గర్ల్ ఛైల్డ్‌కి విద్యావకాశాలు కల్పించడానికి ఎస్టాబ్లిష్‌మెంట్ ఆఫ్ 3 బిట్స్ కోర్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఈ జిల్లాలో ప్రారంబించబోతున్నాము. అదే విధంగా, ఒక రెగ్యులర్ రెసిడెన్షియల్ స్కూల్ కూడా దీనిలో ఉంది. అదే విధంగా, రాములుగారు నీరూ, మీరు గురించి అడిగారు. దీని క్రింద ఇంతవరకూ ఈ జిలాకు 17 కోట్ల 41 లక్షలు ఫైనాన్షియల్ టార్గెట్ ఇచ్చాము. దీనితో 71.26 క్యూబిక్ మీటర్ వాటర్ సామర్ధ్యం పెంచుకోడానికి టార్గెట్ ఇచ్చాము. ఇప్పటికి దీని క్రింద రు.650 లక్షలు ఖర్చు చేసి 29 లక్షల క్యూబిక్ మీటర్ సామర్ధ్యాన్ని పెంచుకోవడానికి ప్రయత్నం జరిగింది.

డిపిఏపికి సంబంధించి ఇటీవలే ఈ జిల్లాలోతిరిగి వచ్చాను. 9 నియోజకవర్గాలలో ఈ ఏపి బోర్ వెల్స్ కార్యక్రమం చేపట్టాము. దీని క్రింద 1000 బోర్స్ డ్రీల్ చేశాము. 728 బోర్స్ సక్సెస్ అయినాయి. దీని క్రింద 940 మెంబర్స్ కవర్అయినారు. 550 ఎకరాలు కవర్ అయ్యింది. ఇటీవల ఆత్మకూరు మండలం, పామిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లాను. అక్కడున్న కార్మికులతో ఇంటర్‌యాక్ట్ అయినాను. వారు చాలా సంతోషాన్ని వ్యక్తపరచారు. బోర్స్ డ్రిల్ చేయడంవల్ల, ఈ వాటర్‌షెడ్స్ కార్యక్రమంవల్ల కాంటూర్ ఫెన్సింగ్స్, చెక్‌డ్యామ్స్ ఈ చుట్టుప్రక్కల ప్రాంతాలలో రావడంవల్ల తామంతా హైదరాబాదుకో బొంబయికో వలసపోయేవారము. అవన్నీ వచ్చినందున పుష్కలంగా నీరు లబించినందున పంటలు పండించుకుంటున్నాము. ఈ కార్యక్రమంవల్ల వలసపోకుండా ఇక్కడే సంతోషంగా బ్రతుకుతున్నాములని వారు నా దృష్టికి తీసుకువచ్చారు.

మ. 12.10

అదే విధంగా ఇ.ఎ.ఎస్. గురించి సభ్యులు శ్రీ రాములు గారు అడిగారు. జిల్లాకి 7 లక్షలు కేటాయించడం జరిగింది. అందులో రూ. 4లక్షల48 వేలు ఖర్చు చేశాము. 4 లక్షల 40 వేల పనిదినాలు కల్పించాము. ఇంకేమైనా ఇతర కార్యక్రమాలు ఉన్నాయా అని అడిగారు. 11వఆర్థిక సంఘం ద్వారా రూ. 119 లక్షలు చెరువుల మరమ్మత్తుల కోసం ఇచ్చారు. వాటర్‌షెడ్ ప్రొగ్రాం కి అదనముగా రూ.9 లక్షలు ఇవ్వడం జరిగిందని, దీని ద్వారా 31,924 హెక్టార్లు ఈ ట్రీట్‌మెంట్ ఇవ్వడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. రోడ్లు మరియు డ్రింకింగ్ వాటర్‌కి గాను ప్రాధాన్యతనిస్తున్నాము. ఆపద్భంధు పథకం గురించి కృష్ణారావు గారు చెప్పారు. ఇంతవరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి గారు చేశారని తెలియజేస్తున్నాను. ప్రమాద వశాత్తు కుటుంబానికి ఆదాయం సమకూర్చి వ్యక్తి చనిపోతే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్ధేశ్యముతో ఈ ఆపద్భంధు పథకాన్ని ప్రవేశ పెట్టారు. దీని ద్వారా వేలాది మంది లబ్ది పొందారు. ఇంకా కొన్ని అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉన్నాయి. కానీ, ఈ కార్యక్రమం వల్ల మేలు జరుగుతోందని తెలియజేస్తున్నాను. రవీంద్రనాథరెడ్డి గారు సోషియో ఎకనమిక్ కండీషన్స్ గురించి మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సెంట్రల్ ఓల్డేజీ పెన్షన్స్ క్రింద 23670లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 40,225లు ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. మహబూబ్‌నగర్ జిల్లాలో ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ క్రింద 1530 మందికి ఇవ్వడం జరుగుతోంది. నర్శింహయ్య గారు స్కూల్స్ గురించి చెప్పారు. అది ఎక్కువగానే చేశాము. ఈ జిల్లాలో ఆటవి భూమి ఎక్కువగా ఉన్నప్పటికీ వర్షపాతం తక్కువగా ఉండడానికి కారణం ఎక్కువగా చెట్లులేకపోవడమని తెలియజేస్తున్నాను. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎక్కువగా చెట్లునాటే కార్యక్రమాన్ని జిల్లాలో చెపట్టినపట్లయితే ఎక్కువగా వర్షపాతము రావడానికి అవకాశం ఉంటుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం ద్వారా చిత్తశుద్ధితో పనిచేస్తే జిల్లాలో ఎక్కువగా వర్షం పడే అవకాశం ఉంటుంది. విజన్ గురించి రవీంద్రనాథ రెడ్డి గారు చెప్పారు. ఈ ప్రభుతానికి విజన్ ఉంది కాబట్టే 10 సంవత్సరాల కాల వ్యవధిలో చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆలోచించి తీసుకొన్నాము. ప్రభుత్వానికి విజన్ కనుక లేకపోయినట్లయితే వాటర్ షెడ్ కార్యక్రమం, నీరు –మీరు తదితర కార్యక్రమాలను చేపట్టేది కాదు. ప్రభుత్వానికి దూరదృష్టి, విజన్ ఉన్నాయి. కాబట్టే ఈ కార్యక్రమాలన్ని చేస్తున్నామని తెలియజేస్తున్నాను. భారత దేశములో ఏ రాష్ట్రము ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదు. చంద్రబాబునాయుడు గారి ఆధ్వర్యములో గ్రామీణ ప్రాంతాలలోని పేదలకు న్యాయం చేయాలని 'వెలుగు' , ' వాటర్‌షెడ్ ' 'ఇ.ఎ.ఎస్' కార్యక్రమాలు చేపట్టి ముందుకు పోతున్నాము. తప్పనిసరిగా మా శాఖ ద్వారా పేదలు వలస బారిన పడకుండా రక్షించడానికి అన్ని చర్యలు తీసుకొంటామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి.జయపాల్ యాదవ్ :- మహబూబ్‌నగర్ జిల్లా పేద జిల్లా. అవిద్యతో, ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ప్రజానీకం అనేక కష్టనష్టాలకు గురౌతున్నారు. ఇక్కడి ప్రజానీకం రోజు రోజుకి దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటూ రాష్ట్రములోనే కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా వలస వెళుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పరిస్థితులను గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. జిల్లాలో వ్యవసాయ వసతులు ఉన్నాయి. ఇవి గత సంతవ్సరాల నుండి నేటివరకు ఉపయోగంలోకి రాక జిల్లా పేదరికం బారిన పడింది. వర్షపాతము తక్కువగా ఉంది. జిల్లా ప్రజలానీకం ముఖ్యంగా ఎస్.సి. ఎస్.టి. బి.సి. మరియు ఆర్థికంగా ఇబ్బందులతో ఉన్న ఇతర కులాల వారు పలు ప్రాంతాలకు వలస వెళుతున్నారు. జిల్లా నుండి 7 నుండి 8 లక్షల మంది వలస వెళ్లడం జరుగుతోంది బాల కార్మికులు ఒకలక్షా, 20వేల మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. ఈ వలస వెళ్లిన కూలీలు ఇతర ప్రాంతాలలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రమాదాలకు గురై, అంగవికలురై, ప్రాణాలు కోల్పోతున్నారు. ఉదాహరణకి ఈనాడు హైదరాబాద్‌లో భవన నిర్మాణాలు, రోడ్లు వేయడం వంటి కష్టతరమైన పనులెక్కడ కనిపించినా అక్కడ పాలమూరు కార్మికులే ఉంటున్నారు. మన రాష్ట్రములోనే కాకుండా, ఇతర ప్రాంతాలలో కూడా చాలా మంది ఈ వలస కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారు. దీని గురించి ఇంటర్‌స్టేట్ మైగ్రేషన్ రెగ్యులేషన్ యాక్ట్‌ని 1970 లో రాష్ట్ర ప్రభుత్వం చేసింది. ఆ చాట్టాన్ని ఏ స్థాయిలోనూ అమలు చేయకపోవడం వల్ల ఇటువంటి ప్రమాదం సంభవించిన వారికి ఎటువంటి ఉపయోగం లేకుండా పోయింది. నేషనల్ కమీషన్ ఫర్ రూరల్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కేంద్రప్రభుత్వం చేసిన యాక్ట్

సక్రమంగా అమలు చేయడం లేదు. అందువల్ల మహబూబ్‌నగర్ జిల్లా ప్రజానీకం ఇబ్బంది పడుతున్నారు. మహారాష్ట్ర గవర్నమెంట్ ఎంప్లయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ 1972 ఏర్పాటు చేసి అమలు చేస్తున్నందు వల్ల అక్కడున్న లేబర్‌కి ప్రమాదం సంభవించినా, నిరుద్యోగులకు చేయాల్సిన కార్యక్రమాలు చేస్తున్నది. ఇటువంటి కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ప్రవేశ పెడితే పూర్తిగా ఈ వలస పోతున్న కూలీలకు కొంత వరకు ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. వీరికి గాను ఒక ప్రత్యేకమైన సంస్థను ఏర్పాటు చేసి, ఆ సంస్థ ద్వారా ప్రమాదానికి గురౌతున్న కార్మికులకు భీమా సౌకర్యం కల్గచేయాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నాను. జిల్లాలో ఉన్న తుంగభద్ర, కృష్ణా, వంటి జీవనదులపై సర్వే జరిపి ప్రాజక్టులు చేపట్టాల్సినవి చాలా ఉన్నాయి. నెట్టెంపాడు, భీమ, జూరాల, కల్వకుర్తి మరియు చిన్న చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ చేపడితే జిల్లాలో 12 లక్షల ఎకరాలకు సాగౌతుంది. కార్మికులకు పని కల్పించడం జరుగుతుంది. నిరుద్యోగ యువతకు వ్యవసాయ అనుబంద పరిశ్రమలు వచ్చి వలస నివారణ జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాల కోరుతున్నాను. వీటి ని చేపట్టడంలో జరుగుతున్న జాప్యం వల్లనే జిల్లాలో కరువు కోరల్లో చిక్కుకొంటోందని తెలియజేస్తున్నాను. జిల్లాలో 80 శాతం రైతుకూలీలు ఉన్నారు. కాంగ్రేస్ పార్టీ వారి కాలంలో ప్రవేశ పెట్టిన జూరాల ప్రాజక్టుని మన ముఖ్యమంత్రి గారు ఈ మధ్య కాలంలో కొంత వరకు పూర్తి చేసి రైతులకు అంకితం చేయడం జరిగింది. జిల్లాలో ఉన్న 529 గ్రామాల్లో వాటర్ షెడ్ వర్తింపజేశారు. చంద్రబాబునాయుడు గారు రెండవ ధఫా ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన తరువాత ఆరు జిల్లాలకు సంబంధించిన డి.ఎఫ్.ఐ.డి పధకాన్ని 329 కోట్ల రూపాయలతో మహబూబ్‌నగర్ జిల్లాలో లాంఛ్ చేయడం జరిగింది. 5 సంవత్సరాల కాలంలో మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న ప్రతి రెవెన్యూ గ్రామంలో వాటర్ షెడ్ కార్యక్రమాన్ని విస్తరింపజేసి నీటిని వృ ధా కాకుండా, సముద్రములోకి పోనీయకుండా రైతులు వ్యవసాయం చేసుకొడానికి వినియోగపడే విధంగా, బోర్సు ద్వారా ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మైనర్ మరియు మేజర్ ఇరిగేషన్ పంచాయతీరాజ్ ట్యాంకుల మొత్తం బ్రీచెస్ ఫిలింగ్ చేయించే కార్యక్రమాలు చేపట్టాలి. మహబూబ్ నగర్ జిల్లాలో అవిద్య ఎక్కువగా ఉంది. అందర్ని విద్యావంతుల్ని చేయడానికి ప్రయత్నిస్తే పేదరికం నిర్మూలన చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి విద్య విషయంలో ఈ జిల్లాపై దృష్టి కేంద్రీకరించాలని కోరుతున్నాను. మా జిల్లాలో రోడ్లు బాగుగా లేవు. ఎక్స్‌ట్రిమిస్ట్ యాక్టివిటీలు ఎక్కువగా ఉన్న నాగర్‌కర్నూలు, కొల్హాపూరు, అచ్చంపేట, కల్వకుర్తి రోడ్లు బాగుచేయించాలి. రోడ్లు బాగుచేసి రవాణా సౌకర్యాలను మెరుగుపర్చడానికి గాను స్పెషల్ ఫండ్స్ కేంద్రం నుండైనా తెప్పించి చేయాలి. వాటిని బి.టి. రోడ్లుగా మార్చాలి. రోడ్లను మెరుగుపరచి రవాణా సౌకర్యాలు కల్పిచాలని కోరుతున్నాను.

మ.12.20

ఈ మహబూబ్ నగర్‌లో డ్వాక్రా, మహా లక్ష్మి గ్రూపులన్నీ వున్నాయి. లేబర్‌లో సగం మంది ఆడవారు కాబట్టి, వారు ఉపాధి చేసుకుని, వారి కుటుంబాల వారిని పోషించవలసిన అవసరం ఉంది. కాబట్టి ఈ మహా లక్ష్మి గ్రూపుకు మ్యాచింగ్ గ్రాంటు ఎక్కువగా విడుదల చేయవలసిన బాధ్యత మన మీద వుంది. చాలా మంది గీత కార్మికులు, చేనేత కార్మికులు , అదేవిధంగా అన్ని కులాలకు సంబంధించిన వారు ఎక్కువగా వున్నారు. వారికి జీవనోపాధి కల్పించడానికి ప్రత్యేకమైన స్కీమ్స్ ప్రవేశపెట్టి ఈ రోజు ''చైతన్య'', ''ముందడుగు'', ''చేయూత'', ''ఆదరణ'' వంటి వాటిని కూడా ఎక్కువ సంఖ్యలో మహబూబ్‌నగర్ జిల్లాకు వర్తింప చేసి మైగ్రేట్ అయ్యేటువంటి లేబర్‌ను అరికట్టడానికి, వారికి ఉపాధి కల్పించి, అక్కడ వున్నటువంటి ముసలి వారిని, చిన్న పిల్లలను వారు వదలి వెళ్లకుండా వుండే విధంగా చూడాలి. అక్కడ ఆకలి చావులని అంటున్నారు. కానీ అవి ఆకలి చావులు కావు, ముసలివారిని, చిన్నపిల్లలను వారి పిల్లలు ఉపాధి నిమిత్తం బయటకు వెడుతూ అక్కడ వదలి వెళ్లడం మూలంగా, ముదుసలి వారిని చూసుకునే వారు లేక అలా జరిగింది. ఈ విధంగా మహబూబ్ నగర్ జిల్లాలో అన్ని రంగాలలోనూ కరువు ఏర్పడుతున్నందున దానిని గౌరవ ముఖ్య మంత్రి గారు దత్తత తీసుకోవడం జరిగింది.

డా. పి.శంకర్ రావు :– అధ్యక్షా, మా జిల్లా శాసన సభ్యులు చాలా సంగతులు తెలియజేసారు. ప్రభుత్వం తరఫున మంత్రివర్యులు అన్నీ జనరల్ సంగతులే చెప్పారు తప్ప స్పెసిఫిక్‌గా చెప్పలేదు. స్పెసిఫిక్‌గా జిల్లా గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారన్న దానిని తెలియచేయలేదు. ముఖ్యంగా నేను తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి వాస్తవాలను తెలియజేయదలచుకున్నాను.

భారత దేశంలో సుమారు 550 జిల్లాలు వున్నాయి. ప్రతి సంవత్సరం కేవలం 7 జిల్లాలలో క్రానిక్ డ్రాట్ ప్రోన్ ఏర్పడుతున్నదనే విషయంలో భారత ప్రభుత్వం ఒక రిపోర్టును యిచ్చింది. ఇందులో మహబూబ్ నగర్ జిల్లా కూడా వుంది. అదే విధంగా ముఖ్య మంత్రిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత మహబూబ్ నగర్ జిల్లా పర్యటనకు వచ్చినపుడు మా జిల్లా అతి వెనుకబడ్డ జిల్లాగా గుర్తించారు. అది ఇప్పుడు కరువు కాటకాలు జిల్లాగా ఏర్పడుతున్నది. అక్కడ వున్న లేబర్ మైగ్రేట్ అవుతున్నది. వాళ్ల జీవనోపాధి గురించి మా జిల్లాను అడాప్ట్ చేసుకున్నారనే సంగతి వారు తెలియజేశారు. మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి మనని చేస్తున్నాను. మీరు మహబూబ్ నగర్ జిల్లా గురించి ఏమయినా స్పెషల్ ప్యాకేజీని తీసుకున్నారా? మీరు చెప్పిన దానితో అంతా జనరల్‌గా చెప్పారు. ఇవాళ మా జిల్లాను సర్వే చేసి చూడండి మా జిల్లా జనాభాలో సుమారు 30 శాతం వివిధ రాష్ట్రాలకు వలస వెళుతున్నారు. మరి ఈ విషయంలో ప్రభుత్వం స్పెసిఫిక్‌గా ఏమి చేస్తున్నది? నేను క్రిటిసిజం లోకి పోను. మాగ్జిమమ్ ఫండ్స్ ప్రొవైడ్ చేయండి. **Be kind in action not in theory-** అని మీ ద్వారా మాట్లాడుతున్నాను. ముఖ్యంగా కాంక్రీట్ యాక్షన్ ప్లాన్ మహబూబ్ నగర్‌కు చేయాలన్న ఉద్దేశ్యంతో , ముఖ్యమంత్రి గారు అడాప్ట్ చేసుకున్నామని చెప్పారు. వారు తీసుకున్న చర్యలేమిటి? స్పెసిఫిక్‌గా ఏమి చర్యలు తీసుకుంటారో, ఏమి యాక్షన్ తీసుకుంటారన్నది చెప్పవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా. జి. చిన్నా రెడ్డి (వనపర్తి) :– అధ్యక్షా, రాష్ట్రంలో వున్నటువంటి 23 జిల్లాలలో మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా . నిరక్షరాస్యులు కూడా చాలా ఎక్కువగా వున్నారు. గౌరవ మంత్రి గారు చెప్పినట్లు అడవుల శాతం చాలా తక్కువగా వుంది. అదే విధంగా నీటిపారుదల క్రింద వుండే పొలాల శాతం చాలా తక్కువగా వుంది. అనుకూలంగా వున్నటు వంటి విస్తీర్ణంలో కేవలం 14 శాతం మాత్రమే నీటి వసతి వుంది. మిగతా 86 శాతం పొలాలు ఈనాడు వర్షాలపైన ఆధారపడి వున్నాయి . ఈ జిల్లాలో 4 సంవత్సరాలుగా చూసినట్లయితే ఒక సంవత్సరం మాత్రమే అనుకోకుండా వర్షాలు పడినాయి. మిగతా 3 సంవత్సరాలు కరువు రావడం వల్ల వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కూలీలు వాళ్లకు , స్థానికంగా కూలీ దొరకక, తమ పెద్దలైన ముసలి వారిని, చిన్న పిల్లలను ఊరిలో వదలి పెట్టి జీవనోపాధికి దూర ప్రాంతాలకు వెళ్లడం ఈ జిల్లాలో ఆనవాయితీ. అందువల్ల ఎన్ని సహాయక చర్యలు చేపట్టాలన్నా కూడా యివన్నీ కేవలం తాత్కాలికం మాత్రమే. ఈ జిల్లాలో వర్షపాతం పెరగడానికి కారణం ఏమైతే వుందో ఆ ఎకలాజికల్ బ్యాలన్స్ వుండటానికి 33 శాతం అడవులతో కప్పబడి వుండాలనే విధంగా మీరు ఒక ప్రత్యేక ప్యాకేజీని తీసుకుని 16 శాతం నుండి 33 శాతానికి పెంచడానికి ప్రయత్నాలు చేయాలని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా నీటిపారుదల రంగంలో యావరేజ్ 40 శాతం ఉండగా, మహబూబ్ నగర్ జిల్లాలో కేవలం 14 శాతం వుంది. దానికి జిల్లాలో వున్నటువంటి పెండింగు ప్రాజెక్టులు, జూరాల, నెట్టంపాడు, కల్వకుర్తి గానీ యివన్నీ పూర్తి చేసిన నాడే ఈ వ్యవసాయం సాగుబడి కావడానికి అవకాశం వుంటుంది. అదే విధంగా అక్షరాస్యతలో కూడా ఈ జిల్లా వెనుకబడే వుంది. అందువల్ల అక్షరాస్యతా శాతం పెంచాలంటే దానికి ప్రాధాన్యత యివ్వవలసిన అవసరం వుంది అని కూడా నేను మనవి చేస్తున్నాను. అందువల్ల మహబూబ్ నగర్ జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ఈ జిల్లాలో వున్న వలస కూలీలను వలస పోకుండా ప్రయత్నం చేయాలి. అలా కాకపోవడం వల్ల వారు తమ జీవనోపాధి కొరకు , ముసలి వారిని, పిల్లలను వదలి బయటకు వెళ్లి పోతున్నారు. అందువల్ల ఆ ముసలి వారు ఆలనా పాలనా లేక, గత వేసవి కాలంలో దాదాపు 11 మంది చనిపోయారు. ఈవిధంగా ఈ జిల్లాలో ఆకలి చావులు కలిగేయి. శ్రీరంగ పురం, పాతపల్లి,, వెంకటాపురం, కంచిలపల్లి వంటి చోట్ల ముసలి వారు 70 సంవత్సరాలుపైబడిన వారు కూలి పని చేయడానికి దొరకక, తినడానికి లేక స్టార్వేషన్ డెత్స్ జరిగాయని తెలియజేస్తున్నాను.

ఆలానాపాలనా లేక, చదువు లేక అక్కడి పిల్లలు స్ట్రీట్ చిల్డ్రన్‌గా మారుతున్నారని మీ దృష్టికి తెస్తున్నాను. కనుక ముసలి వారిని చూడటానికి ఓల్డేజ్ హోమ్స్‌ను ఏర్పాటు చేయాలి. పిల్లలు చదువుకునేందుకు ఆశ్రమ పాఠశాలలు గానీ లేక రెసిడెన్షియల్ స్కూల్స్ గానీ ఏర్పాటు చేయవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. అదే విధంగా వ్యవసాయానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించి, ఈ వలస పోయే పద్ధతిని ఆపుచేయగలిగితేనే అది శాశ్వత పరిష్కారం అవుతుంది. ఆ దిశలో ప్రయత్నించవలసిందిగా తమ ద్వారా తెలియజేస్తున్నాను.

డా. ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :- అధ్యక్షా, యిప్పుడు నేను పార్షియల్‌గా సమాధానాన్ని పొందాను. తాత్కాలిక రీహెబిలిటేషన్ మంత్రి గారు చూస్తారు. మన గౌరవ పంచాయతీ మంత్రి గారు , మేజర్ ఇరిగేషన్ మంత్రి గారు వెంకటేశ్వర రావు గారు చెప్పాలి. తరువాత మంత్రి కె.ఇ.ప్రభాకర్ గారు ఇప్పుడు సభలో లేరు. కనుక నేను సగం మాత్రమే పంచాయత్ రాజ్ మంత్రి గారిని అడిగాను. దీనికి ఎవరి నుంచి ఏమి సమాధానం వస్తుందో చెప్పండి . మా జిల్లా పైన నిజమైన మొహబ్బత్ వుంటే మంత్రి గారు మీరు డిక్లేర్ చేయండి. కరీంనగర్, వరంగల్‌కు ఎక్స్ట్రీమిజమ్ వుందని వారికి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి గారి హయాములో రిమోట్ రూరల్ డెవలప్‌మెంట్ క్రింద ఒక ప్యాకేజ్‌ను ఏర్పాటు చేశారు. అదే యిప్పటి వరకు కొనసాగుతూ వుంది. రోడ్స్, ట్యాంక్స్ మిగతా వాటర్ షెడ్స్ తీసుకుంటూనే వున్నారు. అనేక రకాల కార్యక్రమాలు చూస్తున్నాము. మీరు మాకు ప్రత్యేకంగా ఎటువంటి స్కీములు చేపట్టలేదు. వెలుగు , ముం దడుగు, ఆదరణ మిగతా కార్యక్రమాలన్నీ కూడా జనరల్ స్కీములే, అందరితో బాటు మాకూ కొనసాగిస్తున్నారు. అన్ని జిల్లాలతోబాటు మాకు కూడా కొనసాగుతున్నాయి. స్పెసిఫిక్‌గా మా జిల్లాకు ప్రత్యేకమైన విధానాలు ఏమైనా వున్నాయా చెప్పండి? డిఎఫ్ఐడి ప్రోగ్రాము వుంది కదా, మీరు చెప్పిన వాటర్ ప్రోగ్రాము, వెలుగు ప్రోగ్రాము ఆరు జిల్లాలతో బాటు మాకూ వుంది. రోష్నీ, ఆదరణ వంటివి 24 జిల్లాలతో బాటు మాకు కూడా వున్నాయి. ప్రత్యేకంగా మాకు ఏవీ లేవు. ముఖ్యమంత్రి గారు మా జిల్లా అభివృద్ధి విషయమై హామీ ఇచ్చారు. ఆ కమిట్‌మెంట్ ఉంది. గత సంవత్సరం డిసెంబర్ వరకు నీరు ఇస్తామని చెప్పారు. లింక్ ఛానల్ ద్వారా ఆర్.డి.ఎస్.కు ఇప్పటివరకు మూడు స్ట్రక్చర్స్‌కు మాత్రమే టెండర్స్ పిలవటం జరిగింది. మిగిలిన వాటికి ఎప్పుడు పిలుస్తారు? మీరు రెండు కోట్లు ఇస్తే రెండు స్ట్రక్చర్స్ మాత్రమే పూర్తవుతాయి, కాని రీగ్రెడేషన్ ఎప్పుడు చేస్తారు? మొత్తం ఏడు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తేనే కాని ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి నీరందదు. ఆ కార్యక్రమం ఎప్పటిలోపల చేస్తారు? మీరు పార్షియల్‌గా సమాధానం చెప్పినట్లయితే మమ్మల్ని మోసపుచ్చినట్లే అవుతుంది. అయితే మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలను మీరు మోసపుచ్చలేరు. అలాకాకుండా స్పష్టంగా మాకు ఒక ప్యాకేజ్‌ను ఇస్తామని చెప్పండి . అప్పుడే మేము మా జిల్లాకు వెళ్లినా అక్కడి ప్రజలకు ధైర్యంగా చెప్పగలము. ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలోనో, పంచాయితీరాజ్ మినిష్టర్ ఆధ్వర్యంలోనో, మేజర్ ఇరిగేషన్ మినిష్టర్ ఆధ్వర్యంలోనో, కె.ఇ. ప్రభాకర్ గారి ఆధ్వర్యంలోనో ఈ పనులు నెరవేర్చినట్లయితే మేము ధైర్యంగా మా జిల్లాకు వెళ్లి మీకు సన్మానాలు చేయించటానికి అవకాశం ఉంటుంది.

శ్రీ కె. దయాకరరెడ్డి: అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా మరియు కరీంనగర్ జిల్లాల విషయంలో చాలామంది సభ్యులు మాట్లాడారు. మంత్రిగారు సమాధానం ఇచ్చారుగాని నాకొక ధర్మ సందేహం ఉన్నది.

మ.12.30

ఈ సమస్య లేబర్ , సోషల్‌వెల్ఫేర్, పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు సంబంధించినవి. పంచాయతీరాజ్ మంత్రిగారు సమాధానం ఇస్తున్నారు. అందరు సభ్యులు చెప్పినట్టు ఎక్కడా క్లారిటీ లేదు. మాకు గ్యారెంటీ ఎక్కడ దొరకడం లేదు. అసలు ఎంత మంది కార్మికులు వలస పోతున్నారు. ఈ కార్యక్రమాలు చేపట్టిన తరువాత ఎంతమంది కార్మికులను ఆపగల్గుతున్నారు అనేది చెప్పలేకపోతున్నారు. ఇ.ఎ.ఎస్., డి.పి.ఎ.పి. పావర్టీ ఎరాడికేషన్ ప్రోగ్రాము ఇవి అన్నీ చెప్పారు మంత్రిగారు. ఈ పావర్టీ ఎరాడికేషన్ కార్యక్రమంలో 35 మండలాలను తీసుకున్నామని చెప్పారు. ఇప్పటి దాకా ఏ మండలంలో కూడా ఏ కార్యక్రమం

చేపట్టలేదు. మొత్తం పాలమూరు జిల్లా కూలీలు వలస పోతుంటే 35 మండలాలను తీసుకోవడం న్యాయం కాదు. దానిని మొత్తం 64 మండలాలకు వర్తింప చేస్తారా? ప్రపంచ బ్యాంక్ స్కీమ్ ఎన్నో వచ్చాయి. పి.హెచ్. సెంటర్సు , అక్షర సంక్రాంతికి ఎన్నో ఫండ్సు వచ్చాయి. అక్కడ చదువుకోడానికి పిల్లలు లేనప్పుడు, మందులు ఇవ్వడానికి మనుష్యులు లేనప్పుడు ఎవ్వరికి మందులు ఇస్తారు, ఎవ్వరికి చదువులు చెబుతారు? వలస పోకుండా ఆపగల్గితేనే న్యాయం జరుగుతుంది దీనిని ఆపాలంటే ఒకటే ఒక్క మార్గం . జిల్లాకు మొత్తం సాగునీరు కల్పించాలి. జిల్లాలో రెండు నదులు పారుతున్నాయి ఆ నీటిని ఆ ప్రాంతాలకు పారిస్తే తప్ప ఇది సాధ్యం అయ్యేది కాదు. ప్రపంచ బ్యాంకు నిధులు చాలా వేస్టు అవుతున్నాయి . ఆ మొత్తం డబ్బును సాగునీటికి ఉపయోగిస్తేనే ఆటోమ్యాటిక్‌గా వలసలు అన్నీ ఆగిపోతాయి. ఈ జిల్లాను ప్రత్యేక ప్యాకేజి క్రిందకు తీసుకొని నీటిని ఎంతవరకు ఉ పయోగించగలిగే కార్యక్రమం చేపడతారో చెప్పండి. బాల కార్మికులు అందరూ వలసపోతున్నారు. మొన్న 15 రోజుల క్రితం వలస కూలీల వెంట వెళ్లిన 13 సంవత్సరాల బాలిక అత్యాచారానికి గురైనది. దానిని పట్టించుకొనే నాధుడు లేడు . ఈ అత్యాచారాలు జరిగినప్పుడు ఆ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్యలో ట్రాన్‌జాక్షన్సు జరిగి న్యాయం చేసేటటువంటి గురించి ఆలోచనచేయాలి. మొట్టమొదట సాగునీరు ఇవ్వాలి వీలైనంత ఎక్కువ ప్యాకేజి ఇచ్చి ఈ జిల్లాను ఆదుకుంటే తప్పా ఇవి అన్నీ కూడా ఆగేటటువంటి పరిస్థితి లేదు. బాలా కార్మికులు లక్షా 80వేల మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా 10 రాత్రి పూట స్కూల్సు తెరచారు. 30 రెసిడెన్షియల్ స్కూల్సు ఉన్నాయి. ఒక్కక స్కూలో 50 మందిని మాత్రమే తీసుకుంటారు. ఆ పరిస్థితిలో 2 వేల మందికి మాత్రమే చదువు చెప్పగల్గుతున్నాము. మండలానికి ఒక స్కూలు తెరిస్తే తప్పా కార్మికుల పిల్లలను చదువు చెప్పించే పరిస్థితికి తీసుకురాగల్గుతాము. కాబట్టి ఈ విషయం ఆలోచించమని కోరుతున్నాను. ముఖ్యంగా పారుతున్నటువంటి నీటిని ఆ ప్రాంతానికి పరిమితం చేసి వీలైనంత ఎక్కువగా సాగునీరు ఇచ్చి ఆ జిల్లాను ఆదుకుంటే తప్పా ఈ వలస ఆగదు. మూడు విషయాలు కలిసి ఉన్నాయి కాబట్టి ముగ్గురు మంత్రులు సమాధానం చెప్పగల్గితే బాగుంటుంది. ఇక్కడ ముఖ్యమంత్రిగారు వుంటే స్పందించే వారు. సాగునీరు ఇవ్వాలి, దాని కోసం ప్రయత్నం చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ పి.రాములు: అధక్షా, మంత్రిగారు తమ సమధా నాన్ని సుదీర్ఘంగా చెప్పడం జరిగింది. ప్రభుత్వ చేపట్టిన కార్యక్రమాలు చెప్పారు చాలా సంతోషం . రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయాలనే దిశలో మన ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించిన శాసన సభ్యులలో, కాంగ్రేస్, బి.జె.పి. తాము ఉన్నాము. మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధి చేయడానికి అందరు శాసన సభ్యులు సహకరించాలని కోరుతున్నాను. అభివృద్ధి చెందిన జిల్లాలను మేము కాదనడం లేదు. అవి అభివృద్ధి చెందినా మాకు సంబంధం లేదు, మేము కూడా సంతోష పడతాము. ఈ వెనుకబడిన జిల్లాకు ఇంకా ఎక్కువ నిధులు కేటాయించి జిల్లాను ఆదుకోడానికి శాసన సభ్యులు అందరిని సహకరించమని అర్థిస్తున్నాను. శాశ్వత పథకాలతోబాటు తాత్కాలిక పథకాలను రెండింటిని అమలు చేసినప్పుడే అభివృద్ధి చెందుతని ముఖ్యమంత్రిగారు చెప్పడం జరిగింది. జిల్లాలో ఒక రెసిడెన్షియల్ స్కూలు మంజూరు చేయడం . పేదరికం నిర్మూలన క్రింద ఎక్కువగా వెనుకబడ్డటువంటి అచ్చంపేటలో ఎస్.సి., ఎస్.టి.లు ఎక్కువగా ఉన్నారు, చైల్డు లేబర్ కూడా ఎక్కువగా ఉన్నారు. ప్రతి మండలానికి ఒక రెసిడెన్షియల్ స్కూలు ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా.పి.శంకర్‌రావు: అధ్యక్షా, మైగ్రేషన్ లేబర్ ఉన్నదా?లేదా? మంత్రిగారిని స్పెసిఫిక్‌గా చెబితే బాగుంటుంది అని కోరుతూ మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ పి.శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, జయపాల్‌యాదవ్, శంకర్‌రావు, చిన్నారెడ్డి, దయాకరరెడ్డి, రాములు , రవీంద్రనాద్‌రెడ్డి, వీళ్లు అందరు క్లారిఫికేషన్ అడిగారు. నేను చాలా స్పెసిఫిక్‌గా చెప్పాను . ఈ జిల్లాకు ప్రత్యేకమైనటువంటి ప్యాకేజి ఏమి చేస్తారని అడుగుతున్నారు. రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లాతోబాటు ఇంకా కొన్ని జిల్లాలు ఉన్నాయి. అనంతపురం జిల్లా ఉన్నది.

11 జిల్లాలో డిపిఎపి క్రింద, డిడిఇపి క్రింద వాటర్‌షెడ్ కార్యక్రమం తీసుకుంటున్నాము. గౌరవ సభ్యులు అడిగినవి అన్నింటినీ నోటే చేసుకున్నాను. అంతా ఓపిగ్గా వింటే నేను అన్నీ చెబుతాను. జయపాల్ యాదవ్‌గారు 3,4 ప్రశ్నలు అడిగారు. బాల కార్మికులు చాలామంది ఉన్నారు. ఈ జిల్లాలో చదివేటటువంటి వసతి లేకపోవడంవలన కార్మికులుగా మారిపోతున్నారని చెబుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో బాలా కార్మికులకు విద్యాభ్యాసం కల్గించడానికి గరల్సు చైల్డు లాంగ్‌టర్మ్ బ్రిడ్జి కోర్సు రెసిడెన్షియల్ స్కూలు గట్టులో ఒకటి, రెండవది జడ్చర్లలో, మూడవది చలకపల్లి మండలంలో నెలకొల్పడానికి వెలుగు కార్యక్రమంలో ప్లాన్‌లో ఉన్నది. ముఖ్యంగా రెగ్యులర్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్ చైల్డ్ ధ నవాడ మండలంలో మరెకల్ గ్రామంలో కూడా ఏర్పాటు చేయబోతున్నాము. బాల కార్మికుల కోసం సరైన విద్యాభ్యాసం కల్గించడానికి దాదాపు 13 కోట్లరూపాయలు వెలుగు ప్రోగ్రాములో పొందుపర్చడం జరిగిందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

మ.12.40

అదేవిధంగా ట్యాంక్స్‌గురించి అడిగారు. ఇదివరకే జవాబు చెప్పాను. మహబూబ్‌నగర్ జిల్లాలోని పంచాయితీరాజ్ చెరువులన్నీ బాగుచేస్తాము. మొదటి ఫేజ్‌లో చెరువులను మరమ్మత్తు చేయటానికి ఏర్పాట్లుచేస్తున్నాము. ఇప్పటికే చెరువుల బ్రీచెస్ ఫిల్ చేస్తున్నాము. దీని తరువాత మిగిలిన కార్యక్రమాలన్నీ టేకప్‌చేస్తాము. రోడ్ల విషయానికొస్తే రాబోయే 2005 సంవత్సరంనాటికి వెయ్యి జనాభాకంటే అధికంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలకు బి.టి. రోడ్లు వేయాలనేది గౌరవ ముఖ్యమంత్రిగారి అభిప్రాయం. అదేవిధంగా ప్లాన్ తయారుచేసి ఈ కార్యక్రమం పూర్తిచేయటానకి ప్రయత్నిస్తున్నాము. డ్వాక్రా గురించి అడిగారు. మే నెలలో జరగబోయే జన్మభూమిలో డ్వాక్రాలో ఒక్క సంవత్సరంలో పూర్తిచేసిన మహిళలకు రివాల్వింగ్ ఫండ్ ఇవ్వటం జరుగుతుంది. అదేవిధంగా బ్యాంకులనుండి, నాబార్డ్‌నుండి లోన్స్ ఇప్పిస్తున్నాము. మహబూబ్‌నగర్ జిల్లాలోని డ్వాక్రా మహిళలకు దీనిక్రింద పెద్దయెత్తున చేయూత ఇవ్వటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. శంకరరావుగారు మాట్లాడుతూ స్పెషల్ ప్రోగ్రామ్ అడిగారు. మహబూబ్‌నగర్ జిల్లాలో పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో మిగిలిన కొన్ని ప్రాంతాల్లో కూడా ఆవిధంగా పరిస్థితులు ఉన్నాయి. గత ప్రభుత్వాలు స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి నిజంగా పేదరికం నిర్మూలన చేయాలనే చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే, ఆ జిల్లానుండి కూలీలు వలస వెళ్లటానికి గతంలోనే పరిష్కారం ఆలోచించి ఉండి ఉంటే ఈనాడు మహబూబ్‌నగర్ జిల్లాకు ఈ పరిస్థితి పట్టి ఉండేది కాదు. కేవలం మంత్రాలు వేస్తే అప్పటికప్పుడు పనులు జరగవు కదా? పనికావాలి, శ్రమకావాలి, ప్లాన్ అవసరం. కేవలం మాట లు చెబితే సరిపోదు. పేదరికాన్ని నిర్మూలించాలనే చిత్తశుద్ధితో ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. గత ప్రభుత్వాలు పనిచేయలేదు కాబట్టే ఈ భారం అంతా ఈనాడు ఈ ప్రభుత్వంపైన పడింది.

డా. పి. శంకరరావు: అధ్యక్షా, ..............

( అంతరాయం )

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: శంకరరావుగారూ, గతంలో మంత్రాలు వేసినా వర్షాలు పడలేదు, పొగపెట్టారు. మా వద్ద మంత్రాలు లేవు. మేము పనిచేస్తున్నాము, మేము శ్రమిస్తాము. రాత్రికి రాత్రి జిల్లాలో పరిస్థితి అంతా మార్చాలంటే మావద్ద ఎటువంటి మంత్రాలు లేవు. ఈ ప్రభుత్వం కష్టపడి పనిచేస్తోంది.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, ఈ 304పైన మాట్లాడిన ప్రతి శాసనసభ్యుడు జిల్లానుండి పెరిగిపోతున్న వలసలను ఆపటానికి నీటివసతి కల్పన ఒక్కటే సరైన మార్గమని ముకుమ్మడిగా చెప్పటం జరిగింది. సాగినీటికొరకు ఉద్దేశించబడిన పెండింగ్ ప్రాజెక్టులను అన్నింటినీ పూర్తిచేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంత్రిగారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఉన్నది, స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి నిన్నమొన్నటి వరకు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేసి ఉంటే బాగుండేదని

అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆర్.డి.ఎస్., జూరాల, కోయిల్ సాగర్, సరళా సాగర్, శంకర సముద్రం, రంగ సముద్రం మొదలగున్నవి ఎవరి హయాంలో కట్టారో తెలపాలని మంత్రిగారిని కోరుతున్నాను. మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ఒక క్రొత్త ట్యాంక్ ఏదైనా కట్టారా? గతంలో జరిగినవి కాకుండా మీరు చేసేది చెప్పమని కోరుతున్నాను.

శ్రీ కె. దయాకరరెడ్డి: జూరాల ప్రాజెక్ట్‌కు ఫౌండేషన్ వేశారు. అక్కడితో వదిలేశారు. సంవత్సరాల తరబడి అది అంతే ఉంది. ఈ ముఖ్యమంత్రి వచ్చిన తరువాత దానిని పూర్తిచేసి నీటిని అందించారు. ఈ ప్రభుత్వమే కృష్ణా నదీ జలాలను పొలాల్లోకి రప్పించటం జరిగింది. వారు పనిచేసింది రెహబిలిటేట్ చేయటానికి మాత్రమే.

(అంతరాయం)

డా. పి. శంకరరావు: గతంలో మైగ్రేషన్ ఎంత ఉండేది? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మైగ్రేషన్ ఎంతకు పెరిగింది? ఈ వివరాలు చెప్పమనండి.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: వాస్తవాలు ఎవరూ కప్పిపుచ్చలేరు. ఎవరు ఏమిచేశారు, ఎవరే మి చేస్తున్నారు, ఎవరేమి చెబుతున్నారనేది ప్రజలకు తెలుసు. దానికి ప్రత్యేకంగా ఋజువులు అవసరం లేదు. మహబూబ్‌నగర్ జిల్లాలోని పేద ప్రజానీకం వలసపోతున్నారు. ఆ జిల్లాలో సరైన ఉపాథి కల్పించి తద్వారా ఈ వలసలను ఆపటానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. అందులో సందేహం లేదు. చిన్నారెడ్డిగారు ఒక సలహా ఇచ్చారు. ఇ జీట్చు జ్బుచ్ఛి ్చజూటౌ. ఎందుకంటే మూడు లక్షల హెక్టార్లు ఉన్నప్పటికీ మూడు మొక్కలు కూడా మొలకెత్తటంలేదు. మంత్రాలు వేస్తే వర్షాలు పడవు. హెలికాప్టర్‌లో వెళ్లి మందులు చల్లితే వర్షం పడదు. మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షపాతం పెరగాలంటే ఈ మూడు లక్షల హెక్టార్లలో చెట్లు పెంచాలి. గౌరవసభ్యులు చిన్నారెడ్డిగారు చెప్పిన సలహా మంచి సలహా. జిల్లాలో ఎక్కువ చెట్లు పెరిగితే, పచ్చని చెట్లను బ్రతికించే కార్యక్రమం చేపడితే తప్పనిసరిగా ఇతర జిల్లాల మాదిరిగా ఆ జిల్లాలో కూడా వర్షపాతం పెరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం కూడా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతోపాటు పెద్దయెత్తున మొక్కలు పెంచే కార్యక్రమం చేపడుతోంది. కాంటూర్ ట్రెంచస్ పెంచుతున్నాము. ఆ జిల్లాకు చెందిన గౌరవసభ్యులు కూడా దీనిపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని కోరుతున్నాను. అక్షరశాతం గురించి కొంతమంది మాట్లాడారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో 16 సంవత్సరాలనుండి 60 సంవత్సరాల వయసు ఉన్నటువంటి ప్రజలకు విద్య నేర్పించే నిమిత్తం అక్షర సంక్రాంతి అనే కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఇది మూడు సంవత్సరాల కార్యక్రమం. ఇందులో 60 లక్షలమందిని ఎంపికచేసుకోగా వారిలో సుమారు 40 లక్షలమంది ఇప్పటికే విద్య నేర్చుకున్నారు. ఆకలి చావులగురించి చెప్పారు. ఎవరు ఎట్లా చచ్చినా అది ఆకలి చావు క్రిందే ముడిపెట్టడం మంచిది కాదు. ప్రకృతిసిద్ధంగా చనిపోయినవారుంటారు. చనిపోయిన ప్రతి వ్యక్తీ ఆకలితో చనిపోయాడని చెప్పటం మంచిది కాదు. దయాకరరెడ్డిగారు 'వెలుగు' పథకం గురించి చెప్పారు. ఇది 5 సంవత్సరాల ప్రోగ్రామ్. ఈ ప్రోగ్రామ్ త్వరలోనే ప్రారంభించి దీని క్రింద నేను చెప్పిన పథకాలను, ప్రాజెక్ట్‌లను అమలుచేస్తాము. ఇదొక ప్రత్యేకమైన ప్రాజెక్ట్. రవీంద్రనాథరెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. ఇటువంటి పరిస్థితులు 6 జిల్లాల్లో ఉన్నాయి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కువగా ఉండి ఉండవచ్చును. ఇతర జిల్లాలో కూడా ఈ పరిస్థితులు ఉన్నాయి. శాశ్వతంగా పేదరికం నిర్మూలించటానికి పేదరికా నిర్మూలన కార్యక్రమం క్రింద నిధులు కేటాయించి ఈ కార్యక్రమాలు చేపడతాము. ఇటీవల ఈ జిల్లాలో కేంద్రప్రభుత్వ సహకారంతో కొన్ని ప్రతిపాదనలు తయారుచేశాము. టోటల్ శానిటేషన్ క్యాంప్ క్రింద ఈ జిల్లాకు ప్రత్యేకమైన స్థానం కల్పించబోతున్నాము. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు మరుగుదొడ్లు నిర్మించటానికి, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుపరచటానికి ప్రత్యేకంగా రూ.20 కోట్లు ఈ టోటల్ శానిటేషన్ క్యాంప్ క్రింద ఖర్చుచేయబోతున్నాము.
మ 12.50

చివరగా, గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో, అన్ని హేబిటేషన్స్‌లో, ఒక్క కిలోమీటర్ వరకు కూడా నడిచిపోకుండా, స్కూల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో స్కూల్ ఏర్పాటు చేయడంలో, పేదరికాన్ని నిర్మూలించి ఆ జిల్లా ప్రజానీకం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఆపుజేసి, వారిని అన్ని విధాలా కాపాడడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోంది. చేపట్టిన కార్యక్రమాలయొక్క ఫలితాలు త్వరలోనే ఆ జిల్లా ప్రజానీకానికి అందుతాయని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

డా . పి. శంకర్‌రావుః పెండింగు ప్రాజెక్టుల విషయంలో మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని సమాధానం చెప్పమని చెప్పండి సార్ . వున్న ఇబ్బంది అంతా దానితోటే . దానికి సంబంధించి ఏమైనా చర్యలు తీసుకుంటారో లేదో చెప్పమనండి. ఫండ్స్ కూడా ప్రొవైడ్ చేయడం లేదు.

డా. జి. చిన్నారెడ్డిః మేజర్ ఇరిగేషన్ మంత్రిగారిని రెస్పాండ్ అవ్వమని చెప్పండి, జిల్లాలో ఇరిగేషన్ వస్తే వలసలు ఆగిపోతాయి.

CHAIRMAN: Second 304 is postponed. First Call Attention Motion is also postponed.

డా. జి. చిన్నారెడ్డిః మంత్రిగారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా వున్నారు. మీరు పర్మిషన్ ఇస్తే సమాధానం చెబుతారు.

CHAIRMAN: He had already given an elaborate answer. Why do you insist again?

(ఈ దశలో డా.ఆర్ .రవీంద్రనాథ్‌రెడ్డి, డా. జి. చిన్నారెడ్డి, డా .పి .శంకరరావు, శ్రీ జె. కృష్ణారావు లు తమతమ సీట్లనుంచి లేచి నిలబడినారు)

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి : పెండింగ్‌లో వున్న ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మేజర్ ఇరిగేషన్ మినిష్టర్ చెప్పాలి.

డా. జి. చిన్నారెడ్డి: అధ్యక్షా ..........

ఛైర్మన్ః మినిష్టర్‌గారు ఇంతకుముందే ఆన్సర్ చేశారు, చెప్పాల్సింది ఇక ఏమీ లేదు, దయచేసి కూర్చోండి.

( డా .ఆర్ .రవీంద్రనాథ్‌రెడ్డి, డా. జి .చిన్నారెడ్డి, డా .పి. శంకరరావు, శ్రీ జె. కృష్ణారావు లు తమతమ సీట్లలో కూర్చున్నారు.)

శ్రీ కె . దయాకర్ రెడ్డిః అధ్యక్షా, జిల్లా అంతా కరువు తాండవిస్తోంది. ప్రజలు వలస పోతున్నారు. మాజిల్లాలో ''వెలుగు'' పథకాన్ని 64 మండలాలకు వర్తింపజేయాలి. ఇప్పటివరకు కేవలం 17 మండలాలకు దీన్ని వర్తింపజేశారు. మిగతా కొన్ని మండలాలకు కూడా ఇస్తామన్నారు. ఎవరైతే వలస పోతున్నారో వారికి అక్కడ సేఫ్టీ వుండడం లేదు. పిల్లలు బాలకార్మికులుగా ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. వలస పోయిన వారికి వుండడానికి ఇళ్లులేవు . కావున అటువంటి వారికి మెడికల్ ఫెసిలిటీస్, ఇళ్ల నిర్మాణం తదితర అవసరమైన కార్యక్రమాలను చేపట్టేవిధంగా ప్రభుత్వం ఆలోచించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ జి . జైపాల్ యాదవ్‌: అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రభుత్వం ద్వారా అనేక పథకాలను చేపట్టడం జరిగింది. డిఎఫ్ఐడి, డిపిఏపి క్రింద, అదేవిధంగా పంచాయితీ రాజ్ క్రింద, మైనర్ ఇరిగేషన్ క్రింద పనులు టేకప్ చేయడం జరుగుతోంది. ఇక్కడ కొన్ని లేబర్ సొసైటీలున్నాయి, అందులో అనేక సొసైటీలు రిజిష్టర్ చేబడ్డాయి. లేబర్‌కు సంబంధించి సమస్యల పట్ల ఈ సొసైటీలు సరిగా స్పందించడం లేదు, అందువల్లే ఈ సమస్యలన్నీ వస్తున్నాయి. దానికి సంబంధించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా 1.30 లక్షల మంది పిల్లలు బాలకార్మికులుగా తల్లిదండ్రుల వెంట వలస పోతున్నారు, కాబట్టి ముందు తల్లిదండ్రుల వలసను ఆపుజేస్తే, పిల్లలు కూడా పోకుండా వుంటారు. ఆ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా .పి. శంకర్‌రావుః అధ్యక్షా, మా జిల్లాకు సంబంధించి మేజర్ ఇరిగేషన్ విషయంలో స్పెసిఫిక్‌గా మినిష్టర్‌గారు హామీ ఇవ్వాలని కోరుతున్నాను. ప్యాకేజీలో లీకేజీ వున్నందున వారు చెప్పిన దాంట్లో ఒక్కటి కూడా అమలుకావడం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ జె. కృష్ణారావు : జిల్లాలో వుండే సమస్య తీవ్రతను అర్థం చేసుకుని మేము ఒక ప్యాకేజి అడుగుతున్నాం . మినిష్టర్‌గారు ఎన్నో స్కీముల గురించి చెప్పారు. జిల్లాలో వున్న సమస్యలకు మూల కారణం ఇరిగేషన్ లేకపోవడమే. కాబట్టి జిల్లాలో ఇరిగేషన్‌కు సంబంధించి ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్ల చొప్పున అయిదు సంవత్సరాలపాటు రూ.25వేల కోట్లతో ఒక ప్యాకేజీ ను ఎనౌన్స్ చేస్తే బాగుంటుందని కోరుతున్నాం . ఎన్నో స్కీములు టేకప్ చేయనవసరం లేదు, మేము కోరిన విధంగా రూ.25వేల కోట్లతో ఒక ప్యాకేజీ ఎనౌన్స్ చేసి ఇంప్లిమెంట్ చేస్తే పరిస్థితులు చక్కబడడానికి అవకాశం వుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

డా .ఆర్ .రవీంద్రనాథ్‌రెడ్డిః మినిష్టర్ గార్కి థ్యాంక్స్ చెప్పాలి ఎందుకంటే ఎన్నో స్కీములు మాజిల్లా కోసం టేకప్ చేయడం జరిగిందన్నారు. ఈ మహబూబ్‌నగర్ జిల్లా తప్ప రాష్ట్రంలోని 22 జిల్లాల్లో ఎక్కడైనా లేబర్ మెగ్రేట్ అవుతోందా? అనంతరపురం జిల్లా కూడా బ్యాక్‌వర్డ్ ఏరియానే, అక్కడ కూడా వర్షాలు లేవు, కాదనను, కాని ఆ జిల్లా నుంచి లేబర్ మైగ్రేషన్ వుందా? లేదు. మీరు ఇంతకుముందు చెప్పిన ఆరు జిల్లాల్లో లేబర్ మైగ్రేషన్ వుందా? మహబూబ్‌నగర్ జిల్లాలో one third of the population migrated. ఈవిషయంలో మేమంతా పార్టీలకు అతీతంగా మాట్లాడుతూ, ఒక ప్యాకేజీ అడుగుతున్నాం . ఎక్స్‌ట్రిమిజం వున్న ప్రాంతాల్లో రిమోట్ రూరల్ డెవలప్‌మెంట్ క్రింద గతంలో కొన్ని ప్యాకేజీలు ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రిగారి దత్తత జిల్లా ఈ మహబూబ్‌నగర్ జిల్లా . మాకు కూడా ప్యాకేజీ ఇవ్వండి . అలా ఇవ్వకుండా అది చేశాం, ఇది చేశామంటే ఎలా? మేము అడిగిన విధంగా మీరు ఇవ్వకపోతే రెండు గంటల సేపు నుంచి మాట్లాడినదంతా ఒట్టి ప్రయాసే అవుతుంది. It is just like a cry in the wilderness. అటు తెలుగుదేశం పార్టీ నుంచి, మా వైపు నుంచి అందరమూ కలసి యునానిమస్‌గా అడుగుతున్నాం . లేబర్ మెగ్రేషన్‌ను అరికట్టడానికి జిల్లా అభివృద్ధికి సంబంధించి ఇరిగేషన్‌కు గాని ఇతర వాటికి ఒక ప్యాకేజీ ఎనౌన్స్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి .రాములుః అధ్యక్షా, మాకు వున్నది ఒక్కటే ఒక్క ఆశ . గతంలో ఈ జిల్లా నష్టపోయింది, ఈ ముఖ్యమంత్రిగారి హయాంలో ఈ జిల్లాకు న్యాయం జరుగుతుంది, అభివృద్ధి అవుతుందని అనుకుంటున్నాము. చిన్నారెడ్డిగారు మాట్లాడుతూ వారి ప్రభుత్వ హయాంలో రంగసముద్రం, శంకర సముద్రం తదితర ప్రాజెక్టులు కట్టామన్నారు. కాని ఈ ప్రభుత్వ హయాంలోనే జిల్లాకు సంబంధించి దశ,దిశలను నిర్దేశించడం వల్ల అభివృద్ధి జరిగే అవకాశం వుంది. జిల్లాలో వున్న పెండింగు ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులను కేటాయించి, యుద్ధ ప్రాతిపదికన పనులను చేపట్టి, వాటిని పూర్తి చేసి ఈ జిల్లా ప్రజానీకాన్ని ఆదుకోవాలని ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.00

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రధానంగా ఇరిగేషన్ గురించి ప్రస్తావించారు. ఇరిగేషన్ డిమాండ్ కూడా ఉన్నది. ఆ డిమాండ్ సందర్భంలో ఆ జిల్లాకు చెందిన శాసనసభ్యులు పాల్గొన్నట్లయితే సంబంధిత గౌరవ మంత్రిగారు సమాధానం ఇస్తారు. దయాకరరెడ్డిగారు మాట్లాడుతూ 'వెలుగు' పథకం అన్ని మండలాలకు ఇవ్వాలని అన్నారు. కొన్ని ప్రపోజల్స్ ఉన్నాయి. వాటి ప్రకారం ఈ జిల్లాలో మొదటి ఫేజ్‌లో 17, రెండవ ఫేజ్‌లో 18 మండలాలు తీసుకున్నాము. మొత్తం 35 మండలాలు తీసుకున్నాము. జైపాల్‌యాదవ్‌గారు మాట్లాడుతూ మెషీన్స్ వాడకం కంటే లేబర్‌కు ఉపాధి కల్పించాలని కోరారు. ఈవిధంగా ఎవరైనా, ఎక్కడైనా ముందుకు వస్తే ఆ పనిని మెషీన్స్‌కు బదులు లేబర్‌కు ఇవ్వటానికే ప్రధాన్యం ఇస్తున్నాము. వలస వెళ్లేవారికొరకు ఒక ప్రత్యేకమైన ప్యాకేజ్‌ను చెప్పమని కోరారు. ఈ కార్యక్రమాలన్నీ ఇంకా ఉధృతం చేసి గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడివారికి అక్కడే మౌళిక సదుపాయాలు కల్పించటానికి, రోడ్లు, స్కూల్ బిల్డింగ్స్, చిన్న నీటి వనరులు, వాటర్‌షెడ్ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి వలసలను తగ్గించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. దానికి కావలసిన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందని మీ ద్వారా తెలియపరుస్తున్నాను.

CHAIRMAN: Now, I call the attention of the Minister for Food and Civil Supplies regarding the issue of new rations cards.

## ప్రభుత్వ దృష్టికి తేబడిన అత్యవసర ప్రజాప్రాముఖ్యంగల అంశము
## కొత్త రేషన్ కార్డుల జారీ గురించి

SRI N. JANARDHANA REDDY: At present there are 1,67,57,250 Household Supply (Ration) Cards existing against the total Households of 1,68,53,169 as indicated in Multi Purpose Household Survey Dats. Out of them 1,13,60,090 are Below Poverty Line and 53,97,160 are Above Poverty Line.

In order to ensure that the essential commodities like rice and kerosene are made available to the genuine card holders, coupon system was introduced in addition to the cards vide G.O.Ms.No.84, Food , Civil Supplies and Consumner Affairs (CS-I) Departgment, dated 12-10-2000. Under this system, coupons are issued to all the Below Poverty Line card holders for the drawal of the commodities from Fair Price Shops at their convenience. This system has given encouraging results.

Under the above system 95,78,171 coupons were issued so far aginst the existing 1,13,60,090 Below Poverty Line (White) cards. As a result of introduction of coupon system, there is a saving of 15,569 M.Ts of Public Distribution System rice, and 7,098kilo litres of Public Distributions System kerosene per month, resulting in the saving of subsidy amounts to the Government.

Since the distribution of coupons in all the districts at 100% is not yet been completed, orders have been issued not to issue any new / exchange ration cards in order to ensure that all the genuine card holders are identified first.

Government is contemplating that after the Multi Purpose Household Survey, data is finalised and the issue of new ration cards to the needy families will be considered.

శ్రీ కె. హరిబాబు: అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో 1,13,60,000 తెల్లకార్డులు ఉన్నాయని, 53,97,000 పైచిలుకు పింక్‌కార్డులు ఉన్నాయని మంత్రిగారు ప్రకటించారు. ఈనాడు రాష్ట్ర జనాభాను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రంలో ఉన్నటువంటి కుటుంబాల సంఖ్య దృష్టిలో పెట్టుకుని ఈ 1,13,60,000 తెల్లకార్డులు జారీచేయబడ్డాయి. ఒక కుటుంబంలో నలుగురు, అయిదుగురు సభ్యుల లెక్కన తీసుకున్నప్పటికీ ఈ రాష్ట్ర జనాభాలో ఉన్నటువంటి 80 శాతం మంది ప్రజలు పేద తరగతులకు చెందినవారు, సంవత్సరానికి రూ.11,000 ఆదాయం కంటే తక్కువ ఉన్నవారని చెబుతున్నట్లుగా తెలుస్తోంది. ఇది యదార్థం కాదని, ఈ రేషన్ కార్డుల జారీలో సరైన మార్గదర్శక సూత్రాలు మనం పాటించటంలేదని తెలుస్తోంది. ఎవరు అనర్హులో, ఎవరు పేద కుటుంబానికి చెందినవారో వారెవరికీ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు చేరటంలే దని మంత్రిగారు చేసిన ప్రకటనవల్ల తెలుస్తోంది. తెల్లకార్డులయొక్క జారీ విధానం సరిగాలేదని ప్రభుత్వం గ్రహించి నిజంగా ఈ కార్డులు ఉన్నాయా, దొంగకార్డులు ఉన్నాయా, బోగస్ కార్డులు ఉన్నాయా అనేది పరిశీలించి ఏరివేయాలనే ఉద్దేశ్యంతో కూపన్ విధానాన్ని ప్రవేశపెట్టటం జరిగింది. కార్డుహోల్డర్లు స్వయంగా వచ్చి తమను తాము ఋజువుచేసుకున్నట్లయితేనే ఈ కూపన్లు మంజూరుచేయటం జరుగుతుందని, ఆవిధంగా దానిని ప్రక్షాళన చేసి బోగస్ కార్డులను ఏరివేసి వాటిని క్రొత్తగా అర్హులైనవారికి ఇస్తామని పదేపదే చెప్పటం జరిగింది. ఇంకొన్ని జిల్లాల్లో నూటికి నూరుశాతం కూపన్ విధానం రాలేదు కాబట్టి మాకు ఇంకా కొన్ని సంవత్సరాలు పడుతుందని ప్రభుత్వం చెబుతోంది. మల్టీపర్పస్ హౌస్‌హోల్డ్ సర్వేను నిర్వహించి క్రొత్త కార్డ్స్ గురించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మల్టీపర్పస్ హౌస్‌హోల్డ్ సర్వేను నిర్వహించి కంప్యూటరైజ్ చేస్తామని, దీనిపై సమగ్రమైన నివేదికను తెప్పించుకుంటామని చెప్పారు. ఈ మల్టీపర్పస్ హౌస్‌హోల్డ్ సర్వే యొక్క డేటాన్ కంప్యూటరైజ్ చేయటం ఎంతవరకు వచ్చింది? ఎప్పటిలోగా పూర్తిచేస్తారు? సేకరించిన డేటాలో యదార్థమైన డేటా ఎంతవరకు ఉన్నది? ఎంతవరకు సక్రమమైన వివరాలు సేకరించుకోగలిగామనేది ఆలోచించుకోవాలి. సమగ్రమైన సమాచారాన్ని సేకరించిన తరువాత 1,13,60,000 మంది తెల్లకార్డుదారులలో 95,78,171 మందికి కూపన్స్ జారీచేయడమైనదని చెబుతున్నారు. మల్టీపర్పస్ సర్వే ఆధారంగా మీరు ఈ 95 లక్షలమంది అర్హులు కారా అనే విషయం ఆలోచిస్తున్నారు. అందులో అర్హులు, పేదవారు ఉన్నారనే విషయాన్ని పరిశీలనకు తీసుకుంటారా? లెక్క సుమారు 95 లక్షలకు ఇచ్చాము. మల్టీ హౌస్‌హోల్డ్ సర్వే ద్వారా సంవత్సరానికి రూ.11,000 ఆదాయానికి తక్కువ వస్తుంటే, ఆవిధంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి క్రొత్త కార్డులు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నాము. ఈ వివరాలన్నీ స్పష్టంగా చెప్పాలి.
మ. 1.10

ఈ రోజు తెల్లకార్డు, పింకు కార్డు కాని లేని వారు మాకు కార్డులు కావాలని దరఖాస్తు చేసుకున్నవారు అన్ని జిల్లాలలో లక్షల మంది ఉన్నారు. అన్ని జిల్లాలలో అధికారులు తనిఖీ చేసి వెరిఫై చేసి ఇన్ని వేల మంది అర్హులైన వారున్నారు, కొత్తగా కార్డులు మంజూరు చేసి, వారందరికీ కార్డులు ఇస్తామని అధికారులు ప్రకటించారు. అంత్యోతదయ అన్న పథకం ద్వారా 6,22,000 నీలి రంగు కార్డులు మంజూరు చేయడం జరిగింది. ప్రభుత్వ విధానం ఏమిటి? సమగ్రమైన దర్యాప్తు జరిపి ఆయా కుటుంబాలను స్పష్టంగా గుర్తించి వారికే అందచేస్తామని, ఆ విధంగా చేస్తామనే విషయాన్ని మంత్రిగారు స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ డి.నాగేందర్:అధ్యక్షా, ఈ రేషన్ కార్డుల విషయంలో శాసనసభ సమావేశాలు అయినప్పటి నుంచి రోజూ ఎజెండాలో రావడం, పోవడం జరుగుతుంది. ఈ కార్డుల విషయంలో బిలో ది పావర్టీ లైన్ ఉన్న ప్రజలు రేషన్ కార్డుల గురించి నిరీక్షిస్తున్నారు. దాని గురించి వారు ఇన్ని రోజులు నిరీక్షించవలసి వచ్చింది. ఈ రోజు చర్చకు వచ్చినందుకు స్పీకర్‌గారికి ధన్యవాదాలు చెబుతున్నాను. గౌరవనీయులైన మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో హౌస్ హోల్డ్ సప్లై రేషన్ కార్డ్స్ ఎగ్జిస్టింగ్ ఉన్న దానిలో at present there are 1,67,57,250 house holders in existence. ఉన్నాయని చెప్పడం జరిగింది. తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. బిలోది పావర్టీలైన్ ఉన్నటు వంటి వాటి గురించి మంత్రిగారు ఈ మధ్య కాలంలో పేపర్‌లో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. బిలోది పావర్టీలైన్‌లో ఉన్న వారికి రేషన్ కార్డ్స్ ఇచ్చే విషయంలో వారికి కావలసిన

సదుపాయలు అందించే విషయంలో చెప్పడం జరిగింది. ఆర్థిక పరిస్థితులతో సామాన్య కుటుంబాల వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ రోజు రాష్ట్రంలో వీడింగ్ అవుట్ ఆఫ్ కార్డ్సు క్రింద చాలా రేషన్ కార్డులు ఏరిపారవేయడం జరిగింది. దానిలో సమగ్రమైన దర్యాప్తు జరపకుండా ఉండడం వల్ల ఇంత ఎక్కువ సంఖ్యలో ఉన్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వం మీద ఆర్థిక భారం పడుతుందని, తప్పించుకోవాలనే ఆలోచనతో చేసినట్టుగా కనిపిస్తుంది. ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ పేద ప్రజలకు అంకిత భావంతో పని చేస్తుందని, పేద ప్రజలకు అన్ని రంగాల వారికి అందుబాటులో ఉంటుందని అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. ఈ ప్రభుత్వం పూర్తిగా కమిట్‌మెంట్‌తో ఉంటుందని చెప్పడం జరిగింది. మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. No kerosene for poor forget about LPG, rice etc. అదే విధంగా రైస్ స్కీమ్. The Government feels pinch again. హిందూలో ఫిబ్రవరి, 10, 1999 పేపర్‌లో వచ్చిందని తమరి ద్వారా అడుగుతున్నాను. ఈ తెలుగుదేశం ప్రభుత్వం పేద ప్రజల యొక్క మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటుందని భావించినట్లయితే, పేద ప్రజల వీడ్ అవుట్ పేరు మీద బోగస్ కార్డులు తీసివేయడం జరిగింది. బోగస్ కార్డ్స్ వీడ్ అవుట్ జరిగినప్పుడు మేము కూడా సహకరించాము. ఆ బోగస్ కార్డుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం మీద ఆర్థిక భారం పడుతుందనే ఆలోచన పేరు మీద , వీడ్ అవుట్ కార్యక్రమాన్ని మేము కూడా సహకరించాము. బోగస్ కార్డుల పేరు మీద బిలో ది పావర్టీ లైనులో ఉన్న వారికి వైట్ కార్డులు కాడా లేవు. వారికిచ్చే రైస్, కిరోసిన్ కాకుండా వారికి అనారోగ్యం వచ్చినా ప్రభుత్వం ద్వారా నిమ్స్ హాస్పిటల్‌లో వచ్చే ఫెసిలిటీస్ పోయాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని ఉంచవలసిన అవసరం ప్రభుత్వం మీద ఎంతైనా ఉంది. మీరు పేరా–2లో under the above system, 97,78,117 were issued so far against the existing 1,13,60,900 people below the poverty line. అని చెప్పడం జరిగింది. రైస్ ప్రొక్యూర్‌మెంట్ విషయంలో గోడౌన్సులో లేవు. చాలా హడావిడిగా రైస్ ప్రొక్యూర్ చేశారు. మూడవ పేరాలో under the above system 97,78,117 coupons were issued. డిస్ట్రిబ్యూషన్ రైస్ ఎంత ఉంది? ఎంత సేవ్ చేయగలిగారు? ఈ సిస్టమ్‌ని పెట్టింది ఎందుకు? పేద ప్రజలకు ఇవ్వవలసినవి ఇవ్వండి. అవి చెడిపోతే సముద్రంలో వేయడానికి పనికి వస్తాయి. గోడౌన్సులో ఎలుకలకు పందులకు ఇంకా దేనికి, దేనికి వేస్తున్నారో మీకు తెలుసు. మీరు ప్రొక్యూర్ చేసినవి ప్రజలకు ఇచ్చినట్లయితే, అమౌంట్ ఫిక్సప్ చేయాలి. ఒకసారి రు.2 లేక 3.50 కిలో బియ్యం అన్నారు. మీరు పెట్టే గవర్నమెంట్ రేటు ప్రభుత్వం మీద ఆర్థికభారం పడకుండా చూసుకుంటూ చేయండి. ప్రజలకు వాగ్దానం చేసి వచ్చాము. వారి బాగోగులు చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. రిక్షా తోలే వాడికి కూడా నెలకు దాదాపు వెయ్యి రూపాయలు వస్తాయి, సంవత్సరానికి రు.11 వేలుంటాయి. రిక్షావాడికి కూడా ఈ విధానం పెట్టారు. వారికి రేపో మాపో బిచ్చమెత్తుకునే పరిస్థితి వచ్చింది. వైట్ కార్డ్ హోల్డర్సు వీడ్ అవుట్ పేరున తీసివేసిన వారిలో జెనియన్ ఉన్న వారికి ఏదైనా సిస్టమ్ పెట్టారా? బిలో ది పావర్టీలైన్‌లో ఎన్ని కుటుంబాలున్నాయి? The white card-holders are availing the rice at Rs. 3.50 per k.g. అని చెప్పడం జరిగింది. ఈ బిపిఎల్ క్యాటగిరీ క్రింద ఐడెంటిఫై చేసిన 36 లక్షల ఫ్యామిలీస్‌కు ఏదైనా చేస్తారా? బిపిఎల్ క్యాటగిరీ క్రింద అని చెబుతున్నారు. మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో కాంట్రడిక్షన్ ఉంది .

ను.1 . 20

మంత్రిగారు అప్పుడు లేనని అంటున్నారు . ఒప్పుకుంటున్నాను . మంత్రిగారు మంత్రి పదవి చేపట్టిన తరువాత ఆ డిపార్టుమెంటుకు సంబంధించిన పేపర్ కటింగ్స్ వున్నాయి . లక్ష్మీపతిగారు వ్రాసింది వుంది . రేషన్‌కార్డుల విషయంలో క్వశ్చన్ వస్తే సమాధానం ఇంచుమించుగా చెప్పారు . అప్పుడు సింగిల్ సప్లిమెంటరీస్ వుంటాయి కాబట్టి, డీటేల్డుగా పోలేదు . ఇప్పుడు నాకు అవకాశం వుంది . ఇన్ని రోజులు నిరీక్షణ చేసిన తరువాత ఈ సమస్యను ఈ సభ ద్వారా ప్రజల దృష్టికి తేదల్చుకున్నాను . ఆ బాధ్యత నామీద వుంది . సి . ఎం . గారు ఒక ఆర్డర్ ఇచ్చారు. Acting on

the report, the Chief Minister has suspended Sri V.S.R. Prasad Sastry and others on 3rd June, 1999 and ordered a CBI inquiry into the affair in February, 2000. ఈ ప్రసాద్ శాస్త్రిగారిని ....

(అంతరాయం )

రు . 50 – 60 లక్షలు దుర్వినియోగం చేశారు . గవర్నమెంటుయొక్క డబ్బును దుర్వినియోగం చేసినట్లుగా మేము అంతా చెపుతున్నాము . దాని మీద ముఖ్యమంత్రిగారు ఆర్డర్ ఇచ్చారు . Based on the report of the Vigilance and Enforcement Directorate, the Chief Minister has suspended the Deputy Director, Technical, Sri V.S.R. Prasad Sastry and few others who were connected with the deal and which was resulted in excess payment of about Rs. 50 to 60 lakhs. నేను ఏమి అంటున్నాను అంటె, ప్రసాద శాస్త్రిగారిని సస్పెండు చేశారా లేదా? అయితే సేమ్ ప్లేస్‌లో ఎట్లా కంటిన్యూ అవుతున్నారు? మీ అనుమతి లేకుండా ఎట్లా కంటిన్యూ అవుతున్నారు . ప్రభుత్వం యొక్క డబ్బును దుర్వినియోగం చేస్తున్నారు అని పేరు చెప్పగానే బాధపడుతున్నారు . అధికారులు లేకుండా మేము లేము అనే ఫీలింగు వుంది . కాని, అల్టిమేట్‌గా మీరు సఫర్ అవుతారు . అధికారులపై డిపెండు కావడం, మీరు వారిని ప్రొటెక్టు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు . దానిని దయచేసి ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వంది . అధికారుల పేరు రోజు ఒకటి పేపరులో వస్తున్నది . ఈరోజు పేపర్లో కూడా ఒక మంత్రిగారి పేరు వచ్చింది పాపం . బట్ అయాం నాట్ మెన్షనింగ్ . ఆయన ఉన్నతమైన హోదా నుండి వచ్చారు . రెక్టిఫై చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది – కాబట్టి చెప్పుతున్నాను . నేను ఏమి అంటున్నాను అంటె, ముఖ్యమంత్రిగారు తమ హోదాలో ఒక వ్యక్తిపై ఎంక్వయిరి చేసి సస్పెండు చేయాలంటె, ముఖ్యమంత్రిగారు చెప్పిన తరువాత కూడా సస్పెండు చేయకపోతే మాలాంటి వారి ఎడ్రసు ఎక్కడ వుంటుంది? కాబట్టి, మేము చెపుతున్నాము . అది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? ప్రభుత్వంలో వున్న కొంతమంది అధికారులు అధికార దుర్వినియోగం చేస్తుంటె, వారి మీద చర్య తీసుకునే బాధ్యత ప్రభుత్వం మీద వుంది . హడావిడిగా లక్షలాధి కార్డులు ప్రింటు చేయడం జరిగింది . మీరు చూడండి? ఈనాడు పత్రికల్లో వచ్చింది . అవి పంపిణీ కాకుండా కుప్పలు తెప్పలుగా వున్నాయి అని ఈనాడు పత్రికలో వచ్చింది .

SRI Y. RAMAKRISHNUDU: There is a difference between Rule 304 and Rule 74. 304 మరియు రూలు 74 గురించి లాస్టు టైమ్ కూడా రేజ్ చేశాను . రెండూ ఒకే విధంగా చేస్తే, దేరి వోంట్ బి ఎ మీనింగు . 74 రూలు కింద మినిష్టరుగారు స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత, the Hon'ble Members are entitled to ask only clarifications and they are not supposed to entere into a debate. 304 పై మెంబర్సు మాట్లాడతాంరు అప్పుడు గవర్నమెంటు స్టేటుమెంటు ఇస్తుంది . 304 కంటె రూలు 74కు తక్కువ సమయం వుంటుంది . అది నాగేందర్ లాంటి వారికి ఇస్తే, మెత్తం టైమ్ అంతా ఆయనే తినేస్తాడు . సిస్టమ్‌ను ఫాలో కావాలి . నాగేందర్‌గారు 304 నుంచి తీసుకుని మాట్లాడితే అభ్యంతరం లేదు . 74 కింద మినిష్టరుగారు స్టేట్‌మెంటు ఇచ్చారు . క్లారిఫికేషన్ అడిగితే 1 . 30 గంటలకు క్లోజ్ చేయడం బెటర్ .

ఛైర్మన్ ః తొందరంగా క్లోజ్ చేయండి?

శ్రీ డి . నాగేందర్ ః ఆర్థిక మంత్రిగారు, రెవిన్యూ మినిష్టరుగారు ఎప్పుడూ రూల్సు చెపుతారు కాబట్టి, I am also aware of the rules and procedures of this august House. I think now it is not proper to mention about these rules as already the Hon'ble Minister for Legislative Affairs has talked about them.

శ్రీ వై. రామకృష్ణుడు : As the Rules come under privilege, Mr. D. Nagender must not be allowed to quote the rule again and again. 74 రూలును ఎబ్యూస్ చేస్తున్నారు. అందుచేత రూలుకు ప్రివిలెజ్ కు లేకుండానే డిస్కషన్ చేస్తే బాగుంటుంది.

SRI D. NAGENDER: Mr. Chairman, Sir, under the circumstances, I am helpless. They are intellectuals. మేము అడిగేది బియ్యం – తినడానికి తిండి లేక చాలా ఇబ్బంధులకు గురి అవుతున్నాము. ఫైనాన్సు మినిష్టరుగారంటె హయ్యెస్టు రిగార్డు వుంది. కాంట్రొవర్సిలోకి పోను. ఇది బీదలకు సంబంధించిన సబ్జెక్టు ఇలాంటి సందర్భంలో మీరు క్లారిఫికేషన్ అంటె, అడుగవద్దు అంటున్నారు. మీరు పేద ప్రజలకు న్యాయం చేస్తామంటె, మేము అడుగనవరం లేదు. ఎందుకు చెప్పుతున్నాను అంటె, పేద ప్రజలు చాలారకాలుగా ఇబ్బంధులకు గురి అవుతున్నారు. బిలో పావర్టిలైన్ వున్నావారికి రేషన్ కార్డు ఇంతవరకు ఇవ్వలేదు. కొన్ని సందర్భాలలో జాయింటు ఫ్యామిలిస్ వున్నాయి. చాలా స్పెసిఫిక్‌గా మంత్రిగారిని అడుగదల్చుకున్నాను. గతంలో జాయంటు ఫ్యామిలిస్ వుండగా అవి విడిపోయి సెపరేట్‌గా పెట్టుకున్నారు. వారికి సెపరేట్‌గా ఇష్యూ చేయలేదు. అది మీ దృష్టికి వచ్చిందా? ఏమి చేస్తున్నారు. కొత్త కార్డుల కొరకు రోజూ ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి అలసిపోతున్నారు. కాళ్ల చెప్పులు అరిగేటట్లు తిరుగుతున్నారు. మంత్రిగారు చెప్పారు. కిరోసిన్ విషయంలో బ్లాకులో అమ్మకుండా కూపన్ సిస్టమ్ అడాప్టు చేశాము అన్నారు. చివరకు మంత్రిగారు ఏమి చెప్పారు స్టేటుమెంటులో అంటె – ఒక కోటి 13 లక్షలు కిరోసిన్ కూపన్లు ఇష్యూ చేశామన్నారు. పైగా నొ కిరొసిన్ , నొ ఎల్పిజి అంటున్నారు. ఇంకొకటి ఆవేదన మీ దృష్టికి తీసుకువచ్చి కూర్చుంటాను. దక్కన్ క్రానికల్ పేపరులో, వచ్చింది. నేను కామెంటు చేయడం లేదు. ప్రజల ఆవేదన చెపుతాను.

ఛైర్మన్ : ఇంకా చాలా మంది వున్నారు.

శ్రీ డి. నాగేందర్ : పబ్లిక్ రిప్రజెంటేషన్ చేయాలి. ఆవేదన మాత్రమే చెప్పుతాను. This subject is pertained to the poor people who are living below the povery line. According to the reports of the English daily news paper, Deccan Chronicle, one lady has told that we are leading a very miserable life as we are neither having ration cards nor getting kerosene at Government rates. We are buying this commodity in black market at high price and half of our earnings are being spent on kerosene. అని చెప్పారు. ఫాతిమా అనే ఆమె అన్నగారి( బిజెపి సభ్యుని ఉద్దేశించి ) నియోజకవర్గంలో వుంటుంది. బషీర్‌బాగ్ నియోజకవర్గంలో వుంటుంది.

మ.1.30

మాణికేశ్వరీ నగర్‌లో ఉంటుంది. మరొక అమ్మాయి జ్యోతి, mother of two children has forced to use firewood for cookding purpose అని వచ్చింది. మీరు కూపన్స్ ఇచ్చామన్నారు. వారి దృష్టికి వీరు రాలేదా? బిలో పావర్టీ లైన్‌లో ఉండే స్లమ్ ఏరియాస్‌లో సర్వే రాంగ్‌గా జరిగిందని అంటున్నారు. కూపన్ సిస్టమ్ చెందవలసిన కుటుంబాల వారికి చెందడం లేదు. మళ్లీ సర్వే చెయ్యండి. ప్రజాప్రతినిధులను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోండి. నియోజక వర్గాలలో సర్వేకు వెడితే అక్కడ గల ప్రజా ప్రతినిధులను తీసుకుపోవాలి. ఈ మధ్య మా ఎ.ఎస్.ఓ నాకు ఒక లెటర్ పంపారు. 11వ తేదీన కూపన్ డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాము, మీరు కూడా వస్తే బాగుంటుందని అన్నారు. 11 వ తేదీ ఉదయం 9.00లకు కార్యక్రమం ఉంటే 10వ తేదీ రాత్రి నా ఇంటికి పంపారు. 11వ తేదీ అసెంబ్లీ ఉంది. ఇక్కడకు రావాలా, అక్కడకు వెళ్లాలా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః కూపన్స్ కాదు. అంత్యోదయ అన్నయోజన బ్లూ కార్డ్స్.

శ్రీ డి. నాగేందర్‌ః  అది సెంట్రల్ గవర్నమెంట్‌ది. ఈ కూపన్ సిస్టమ్  పైన ప్రాపర్‌గా సర్వే చెయ్యాలి. చెందవలసిన పేద కుటుంబాలకు చెందాలి. రీ సర్వే చెయ్యండి. జెన్యుయిన్‌గా బిలో పావర్టీ లైన్ లో ఉండే వారికి ఇవ్వండి.  వారు హర్షిస్తారు. ఇదే విధంగా టైం పాస్ చేస్తే, ప్రజలను ఇబ్బంది పెడితే  అది అల్టిమేట్‌గా ఏ రకంగా ఉంటుందో ఆలోచించాలి. మంత్రిగారు పునరాలోచించి, పేద ప్రజలకు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్యః సివిల్ సప్లయిస్ మంత్రిగారు క్లియర్‌గా ఒక విషయం చెప్పాలి. సుమారు 53 లక్షల 97 వేల మంది దారిద్ర్య రేఖకు పైగా ఉన్నారని చెప్పారు. కనుక వారికి వచ్చే నెల నుండి చక్కెర ఇస్తారా, లేద చెప్పాలి. డిమాండ్స్‌లో మంత్రిగారు జవాబు చెప్పారు కానీ రాత్రి అయిపోయి నిద్రపోయి ఉంటారు. మళ్లీ ఒకసారి చెబితే ''మాకు రాదు '' అని ఆశ వదులుకుంటారు. మంత్రిగారి స్టేట్‌మెంట్‌లో 15,569 మెట్రిక్ టన్నుల బియ్యం ఆదా చేశాము కూపన్స్ సిస్టమ్ ద్వారా అని చెప్పారు. 7వేల 93 లీటర్ల కిరోసిన్‌ను ఆదా చేశామన్నారు. కూపన్స్ మీద నిన్ననే మా డి.ఎస్.వొకు లెటర్ వ్రాశాను. షాలిగౌరారం మండలంలో, మాదారం కలాను, వంగమర్తి గ్రామాలలో  పదిమంది, కుటుంబ సభ్యులు ఉంటే, ఎనిమిది మందికి కార్డులో ఇచ్చారు. ఈ రకంగా ఎనిమిది మంది ఉంటే అయిదుగురికి ఇస్తూ, కుటుంబంలో ఇద్దరు, ముగ్గురు సభ్యులను  ఎలిమినేట్ చేస్తూ వచ్చారు. దాని వల్ల కుటుంబ సభ్యులందరికీ రేషన్ రావడం లేదు. అర్ధాకలితో ఉండే పరిస్థితి ఉంది. ఇచ్చే రోజున కొందరు మిస్ అయినారు. డి.ఎస్. వొ వచ్చి ఎం.ఆర్.వొ ఆఫీసులో సంతకం చేశారు. క్రొత్తవి ఇవ్వరాదని అన్నారు. రానివి అయినా ఇవ్వాలి కదా? ఏం చెబుతారు దీని మీద? సర్వే 100 శాతం పూర్తయితే కార్డ్స్ ఇస్తామన్నారు. మంచిదే. 14 జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించారు. 15,16 లక్షల దరఖాస్తులు ఉన్నాయి. మల్టీ పర్పస్ సర్వే తరువాత ఇస్తామంటున్నారు. జన్మభూమిలో గొప్పగా చెప్పారు. దీనికి విలువ ఇవ్వాలి కదా? ఎప్పటికి ఇస్తారు, 6 లక్షల కార్డ్స్ తీసివేశారు. ఇంకా కావాలని అన్న వారు 15,16 లక్షల మంది ఉన్నారు. ఎవరికో ఒకరికి ఇవ్వాలి కదా? నేను అంటే సివిల్ సప్లయిస్ మంత్రిగారు కోప్పడతారు నా మీద. జన్మభూమికి పోతే, కార్డ్స్ వస్తాయని కూర్చుంటారు. పెన్షన్ వస్తుందని కూర్చుంటారు.  ఒంటె ఎత్తు మీద కూర్చుందట. క్రింద నక్క కూర్చుని ఒంటె నోట్లోది క్రింద రాలితే తిందామని కూర్చుందట. ఒంటె పెదవులకు నక్క ఆశ పడినట్లు పరిస్థితి ఉంది. కార్డ్స్ రావడం లేదు.

డా. కె. లక్ష్మణ్‌ః అధ్యక్షా, రేషన్ కార్డ్స్ సమస్య చాలా తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. కొన్ని లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.  If I am correct, 11వ జన్మభూమి నుంచి చేసుకుని ఉన్నారు. అప్పటి నుంచీ ఎదురు చూస్తున్నారు. తరువాతి జన్మభూమిలో కార్డ్స్ ఇస్తామని అంటున్నారు. ప్రభుత్వం కార్డ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదా? జెన్యుయిన్ అప్లికేషన్స్‌కే ఇవ్వండి. 1,13,00,690 వైట్ కార్డ్స్ బిలో పావర్టీ లైన్ క్రింద ఇచ్చారు. వాటిలో 95 లక్షల  కూపన్స్ ఇచారు. ఏవరేజ్‌గా 18 లక్షల వైట్ కార్డ్స్‌కు కూపన్స్ ఇవ్వలేదు. జెన్యుయిన్‌గా బిలో పావర్టీ లైన్‌లో ఉన్న వారి అప్లికేషన్స్ స్క్రూటినైజ్ చేసి, మల్టీ పర్పస్ హౌస్ హోల్డ్ సర్వే చేసి, డేట్ ఫిక్స్ చేసి ఇస్తామన్నారు. ఎప్పటికి ఫైనలైజ్ చేస్తారు? ఎప్పటికి కార్డ్స్ ఇస్తారు? హైదరాబాద్ సిటీలో కార్డ్స్ ఎవరయినా ఛేంజ్ ఆఫ్ అడ్రస్‌కు లేదా స్ప్లిట్‌కు పెట్టుకుంటే, వైట్ కార్డ్స్‌ను పింక్ కార్డ్స్‌గా చేస్తున్నారు. వైట్ కార్డ్స్ తగ్గించడం తప్ప, ఇచ్చే ఆలోచన కనిపించడం లేదు. ఎందుకు ఆ రకంగా కన్వర్ట్ చేస్తున్నారు? 18 లక్షల వైట్ కార్డ్స్ తగ్గుతున్నాయి. 6,22 వేల అంత్యోదయ బ్లూ కార్డ్స్ క్రింద ఇస్తున్నందున వైట్ కార్డ్స్‌ను తగ్గిస్తున్నారు. ఈ రకంగా తగ్గించిన తరువాత రావలసిన సబ్సిడీ రైస్ ప్రభుత్వానికి మిగిలేది ఏం ఉంటుందో దానినయినా పేద ప్రజలకు వైట్ కార్డ్స్ ఇచ్చి, ఉపయోగిస్తారా?

.

డా. కె. లక్ష్మణ్‌ః అధ్యక్షా, రేషన్ కార్డ్స్ సమస్య చాలా తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. కొన్ని లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.  If I am correct, 11వ జన్మభూమి నుంచి చేసుకుని ఉన్నారు. అప్పటి నుంచీ ఎదురు చూస్తున్నారు. తరువాతి జన్మభూమిలో కార్డ్స్ ఇస్తామని అంటున్నారు. ప్రభుత్వం కార్డ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదా? జెన్యుయిన్ అప్లికేషన్స్‌కే ఇవ్వండి. 1,13,00,690 వైట్ కార్డ్స్ బిలో పావర్టీ లైన్ క్రింద ఇచ్చారు. వాటిలో 95 లక్షల  కూపన్స్ ఇచారు. ఏవరేజ్‌గా 18 లక్షల వైట్ కార్డ్స్‌కు కూపన్స్ ఇవ్వలేదు. జెన్యుయిన్‌గా బిలో పావర్టీ లైన్‌లో ఉన్న వారి అప్లికేషన్స్ స్క్రూటినైజ్ చేసి, మల్టీ పర్పస్ హౌస్ హోల్డ్ సర్వే చేసి,

డేట్ ఫిక్స్ చేసి ఇస్తామన్నారు. ఎప్పటికి ఫైనలైజ్ చేస్తారు? ఎప్పటికి కార్డ్స్ ఇస్తారు? హైదరాబాద్ సిటీలో కార్డ్స్ ఎవరయినా ఛేంజ్ ఆఫ్ అడ్రస్‌కు లేదా స్ప్లిట్‌కు పెట్టుకుంటే, వైట్ కార్డ్స్‌ను పింక్ కార్డ్స్‌గా చేస్తున్నారు. వైట్ కార్డ్స్ తగ్గించడం తప్ప, ఇచ్చే ఆలోచన కనిపించడం లేదు. ఎందుకు ఆ రకంగా కన్వర్ట్ చేస్తున్నారు? 18 లక్షల వైట్ కార్డ్స్ తగ్గుతున్నాయి. 6,22 వేల అంత్యోదయ బ్లూ కార్డ్స్ క్రింద ఇస్తున్నందున వైట్ కార్డ్స్‌ను తగ్గిస్తున్నారు. ఈ రకంగా తగ్గించిన తరువాత రావలసిన సబ్సిడీ రైస్ ప్రభుత్వానికి మిగిలేది ఏం ఉంటుందో దానినయినా పేద ప్రజలకు వైట్ కార్డ్స్ ఇచ్చి, ఉపయోగిస్తారా?

డా. కె. లక్ష్మణ్ః అధ్యక్షా, రేషన్ కార్డ్స్ సమస్య చాలా తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. కొన్ని లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. If I am correct, 11వ జన్మభూమి నుంచి చేసుకుని ఉన్నారు. అప్పటి నుంచీ ఎదురు చూస్తున్నారు. తరువాతి జన్మభూమిలో కార్డ్స్ ఇస్తామని అంటున్నారు. ప్రభుత్వం కార్డ్స్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నదా? జెన్యుయిన్ అప్లికేషన్స్‌కే ఇవ్వండి. 1,13,00,690 వైట్ కార్డ్స్ బిలో పావర్టీ లైన్ క్రింద ఇచ్చారు. వాటిలో 95 లక్షల కూపన్స్ ఇచారు. ఏవరేజ్‌గా 18 లక్షల వైట్ కార్డ్స్‌కు కూపన్స్ ఇవ్వలేదు. జెన్యుయిన్‌గా బిలో పావర్టీ లైన్‌లో ఉన్న వారి అప్లికేషన్స్ స్క్రూటినైజ్ చేసి, మల్టీ పర్పస్ హౌస్ హోల్డ్ సర్వే చేసి, డేట్ ఫిక్స్ చేసి ఇస్తామన్నారు. ఎప్పటికి ఫైనలైజ్ చేస్తారు? ఎప్పటికి కార్డ్స్ ఇస్తారు? హైదరాబాద్ సిటీలో కార్డ్స్ ఎవరయినా ఛేంజ్ ఆఫ్ అడ్రస్‌కు లేదా స్ప్లిట్‌కు పెట్టుకుంటే, వైట్ కార్డ్స్‌ను పింక్ కార్డ్స్‌గా చేస్తున్నారు. వైట్ కార్డ్స్ తగ్గించడం తప్ప, ఇచ్చే ఆలోచన కనిపించడం లేదు. ఎందుకు ఆ రకంగా కన్వర్ట్ చేస్తున్నారు? 18 లక్షల వైట్ కార్డ్స్ తగ్గుతున్నాయి. 6,22 వేల అంత్యోదయ బ్లూ కార్డ్స్ క్రింద ఇస్తున్నందున వైట్ కార్డ్స్‌ను తగ్గిస్తున్నారు. ఈ రకంగా తగ్గించిన తరువాత రావలసిన సబ్సిడీ రైస్ ప్రభుత్వానికి మిగిలేది ఏం ఉంటుందో దానినయినా పేద ప్రజలకు వైట్ కార్డ్స్ ఇచ్చి, ఉపయోగిస్తారా?

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు) : అధ్యక్షా, ఇప్పుడున్నటువంటి కార్డ్స్ 1997 డిసెంబరు వరకూ ఇచ్చారు. వాటి కాలం తీరిపోయింది. తెల్ల కాగితం అంటించి వాడుతున్నారు. కానీ ఇప్పటి వరకూ క్రొత్త కార్డులు ఇవ్వలేదు. ఆ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందా? నెల్లూరు టౌన్‌లో 5 లక్షల జనాభా ఉంది. 93,364 మందికి మాత్రమే కార్డ్స్ ఉన్నాయి. టౌన్ చాలా పెరిగింది. జనాభా పెరిగింది. రాష్ట్రమంతా జనాభా పెరిగి, కుటుంబాలు పెరిగాయి. అందరికీ కార్డ్స్ ఇస్తామంటున్నారు. ఎప్పటికి ఇస్తారు? దారిద్ర్య రేఖకు దిగువన గల వారికి తెల్ల కార్డులు ఇస్తామన్నారు. రేషన్ కార్డు మీద బియ్యం ఒక దగ్గర, కిరోసిన్ మరొక డీలర్ వద్ద తీసుకోవల్సి ఉంటోంది. పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, గోధుమలు ఇచ్చిన రోజునే మాయం అవుతున్నాయి. మనందరకూ తెలుసు. ఈ సివిల్ సప్లయిస్ శాఖలో సంస్కరణలు చెయ్యాలి. సరిచేసే ప్రణాళిక ఏదయినా మంత్రిగారి వద్ద ఉందా? రాబోయే జన్మభూమిలో వైట్ కార్డ్స్ అర్హత గల వారికి ఇస్తారా? ఎంత మందికి ఇస్తారు?

శ్రీ కాగిత వెంకటరావుః క్లారిఫికేషన్ అడగాలి కానీ ఉపన్యాసాలేమిటి?

(అంతరాయం)

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః నేను క్లారిఫికేషనే అడుగుతున్నాను. ఇంత అన్యాయం ఏమిటి?

శ్రీ కాగిత వెంకట రావుః అధ్యక్షా,

CHAIRMAN: Why do you interrupt?

మ. 1.40

శ్రీ ఆనం వివేకానంద రెడ్డిః సర్ కూపన్స్ ఇచ్చేరోజున మనం కనుక ఎమ్ఆర్ఓ ఆఫీసుకు పోతే అక్కడ ప్రజలు పడే బాధ చూస్తే చాలా దుర్భరంగా ఉంటుంది. ఈ సిస్టం కూడా మార్చవలసిన అవసరం ఉంది. ఇటువంటి మార్చే ప్రక్రియ మీ దగ్గర ఉందా?

శ్రీ ఎమ్. మారప్ప:- అధ్యక్షా, కొత్త రేషన్ కార్డులు కూపన్ సిస్టంలో ఇవ్వడం వల్ల అసలు బిపిఎల్ సర్వే చేసిన వారు నిజమైన దరిద్రులకు న్యాయం చేయలేదు. ఉపాధి లేక వలసపోయిన నిరుపేదలకు వారు తిరిగి వచ్చే లోపల ఇంటిలో లేరు అని చెప్పి కార్డులు తీసి వేస్తున్నారు. ఈ విధమైన సాకు పెట్టుకుని వలసపోయిన పేదవారికి, కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. తలిదండ్రులు చనిపోతే వారి పిల్లలకు కార్డు బదిలీ కావడం లేదు. క్యాన్సిల్ అవుతోంది. డీలర్లకు బ్యాగుకు రెండు కిలోలు తక్కువ చేసి స్టాక్ పాయింట్ దగ్గర ఇస్తున్నారు. అందుచేత ప్రజలకు కూడా రెండు కిలోలు తక్కువ ఇస్తున్నారు. దానివల్ల ప్రజలకు ఎంతో అన్యాయం జరుగుతున్నది. నా నియోజక వర్గంలో పేద వర్గాల వారికి కూపన్ సిస్టం పెట్టడం వల్ల డీలర్లకు ఆదాయం తక్కువగా ఉందని రెండు నెలల నుంచి 50 మంది డీలర్లు అసలు సరుకు లిఫ్ట్ చేయడం లేదు. అన్ని దానాలలోకి అన్నదానం గొప్పది.

శ్రీమతి వి. సునీతా లక్ష్మా రెడ్డి:- అధ్యక్షా, కూపన్స్ ఇచ్చే టైమ్‌లో అర్హులైన వారు గ్రామంలో లేకపోవడం వల్ల తిరిగి వచ్చి కూపన్స్ ఇవ్వమంటే ఇవ్వడం లేదు. మాకు ఆర్డర్సు లేవు ఇవ్వము అని చెబుతున్నారు. జాయింట్ ఫ్యామిలీస్ సపరేట్ అయితే వారికి నిర్ధారించిన కోటా నుండి డిస్ట్రిబ్యూట్ చేసి వారి సభ్యులకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా, లేదా? ఎంప్లాయీస్ ట్రాన్స్‌ఫర్ అయి వెళితే వారి స్థానంలో వేకెన్సీస్ ఏర్పడినప్పటికీ వాటిని ఫిలప్ చేయకుండా అర్హులకు ఇవ్వకుండా అలా ఉంచారు. కాబట్టి అర్హులకు రేషన్ కార్డుల కొరకు అప్లయ్ చేస్తే ఇవ్వవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులకు సభకు తెలియజేసేది ఇది ఒక ప్రెస్టీజియస్ ప్రోగ్రామ్ ఆఫ్ ది గవర్నమెంట్. ఈనాడు అందరూ ఈ కార్డులు ఎప్పుడు ఇస్తారు అని అడుగుతున్నారు. ఎమ్‌పిహెచ్ఎస్ డాటా ప్రకారం హరిబాబు గారు, నాగేందర్ గారు, లక్ష్మణ్ గారు, వివేకానంద రెడ్డి గారు, సునీత గారు, మారప్ప గారు మాట్లాడినప్పుడు వైట్ కార్డులు ఇవ్వడానికి ఈ రాష్ట్రంలో కేంద్రప్రభుత్వం 25.68 శాతం మాత్రం బిపిఎల్ గా గుర్తించారు. ఈనాడు ఉన్న పాప్యులేషన్ ప్రకారం 40 లక్షల ఫ్యామిలీస్ మాత్రం కవర్ అవుతాయి. కాని మన రాష్ట్రంలో ఉన్నటువంటి పేదవారికి రాష్ట్ర ప్రభుత్వం మోర్ లిబరల్‌గా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గతంలో మనం 1.13 కోట్ల కార్డులు ఇవ్వడం జరిగింది. పింక్ కార్డులు 53 లక్షల పైన ఉన్నాయి. దాదాపు కేంద్ర ప్రభుత్వం 40 లక్షల ఫ్యామిలీస్‌కు సబ్సిడీ రైస్ ఇస్తుంటే, మనం దాదాపు 73 లక్షల ఫ్యామిలీస్‌కు అదనంగా ఇస్తున్నాము. ఇది మన రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది. ఈనాడు ఈ కూపన్స్ ఇవ్వడం ద్వారా వచ్చిన సత్ఫలితాలు గౌరవ సభ్యులకు తెలుసు. కొన్ని కార్డులు కేవలం డీలర్ల దగ్గర ఉన్నాయి. ఫ్యామిలీస్ ఎక్జిస్టిన్స్ లేని వారికి గ్రామాలలో లేని వారికి డీలర్ల దగ్గర కార్డులు ఉన్న విషయం మన దృష్టికి వచ్చింది. కూపన్స్ విధానం ఎప్పుడైతే ప్రవేశ పెట్టామో దాదాపు 95,78,171 ఫ్యామిలీస్‌కు ఈనాడు కూపన్స్ ఇవ్వడం జరిగింది. సునీత గారు చెప్పినట్లు కొంతమంది వలసపోయిన కూలీలకు మహబూబ్‌నగర్ జిల్లా, మెదక్ జిల్లా లాంటి పేద జిల్లాలలో వారు తిరిగి వచ్చిన తరువాత కూపన్స్ కొరకు ఎమ్ఆర్ఓ లో అప్లయ్ చేసుకుంటే మళ్లీ పొందే అవకాశం ఉంది. ఈనాడు ప్రభుత్వానికి పారదర్శకత, చిత్తశుద్ధి ఉంది. పేద ప్రజలకు బియ్యాన్ని అందించాలి అనే ఉద్దేశ్యం ఉంది. గతంలో ఏవైతే బోగస్ కార్డులు ఉన్నాయో నాన్ ఎక్జిస్టింగ్ ఉన్న ఫ్యామిలీస్ కార్డులు తీసి వేయడానికి ఆలోచన చేస్తున్నాము. గతంలో ఏరివేశారు అని చాలామంది సభ్యులు మాట్లాడారు. అది కరక్టు కాదు అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఎమ్‌పిహెచ్ఎస్ డేటా ప్రకారం 1,68,53,169 ఫ్యామిలీస్ మాత్రం ఉన్నాయి. అందుకోసం ఈనాడు ప్రభుత్వం ఆలోచన అధ్యక్షా. ఎమ్‌పిహెచ్ఎస్ డేటా ప్రకారంగా మా దగ్గర ఉన్న కీ రిజిస్టర్‌తో రెవిన్యూ రికార్డులను ఆధారంగా చేసుకుని, ఆర్థికంగా ఉన్న పరిస్థితిని ఆధారంగా చేసుకుని ట్రాన్స్‌పరన్సీ వే లో లిస్టులను పూర్తిగా మళ్లీ తయారు చేసి

గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో కాని, గ్రామంలో ఉండే రేషన్ షాపులలో వీటి సమాచారం పూర్తిగా ఇచ్చి ప్రజలలో చర్చించి గ్రామ సభలలో చర్చించి ప్రతి కుటుంబానికి కార్డు ఇవ్వాలనే ఆలోచన ఉంది. దాదాపు 1.67 కోట్ల మందికి ఇస్తున్నాము. ఎమ్‌పిహెచ్ఎస్ డేటా ప్రకారం 1.67 కోట్లు మాత్రం ఉన్నాయి. అందరికీ ఇవ్వాలనే ఆలోచన ఉంది. దీనిలో పేద వారికి అర్హులైన వారికి ఖచ్చితంగా సహాయం చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది అని మనవి చేస్తున్నాను. ఇవి ఎప్పటి వరకు పూర్తి చేస్తారు అన్నారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఎమ్‌పిహెచ్ఎస్ డేటా అమలులోకి తీసుకు రావాలని ఆలోచన చేస్తున్నాము. ఎప్పుడు ఎమ్‌పిహెచ్ఎస్ డేటా అమలులోకి వస్తుందో అప్పటి నుంచి దానిని ఆధారంగా చేసుకుని ఇవ్వడానికి మా డిపార్టుమెంట్ సిద్ధంగా ఉన్నది. ఈ నాడు మా అధికారులను గ్రామ గ్రామానికి పంపి రెవిన్యూ అధికారులను సివిల్ సప్లయ్స్ అధికారులను కోఆర్డినేట్ చేసుకుని ఈ యొక్క మొత్తం లిస్టులను తయారు చేసుకుని ప్రజల ముందు ఉంచి ట్రాన్స్పరన్సీ వేలో పింక్ కార్డులు, వైట్ కార్డులు ఎలిజిబిలిటీ ప్రకారం ఇవ్వడం జరిగింది.

అదే విధంగా నాగేందర్ గారు చెప్పారు. బిపిఎల్ వారికి రేషన్ కార్డులు లేవు. కొన్ని ఫ్యామిలీస్‌లో జాయింట్ ఫ్యామిలీ నుంచి విభజన అయిన వారికి ఇవ్వని మాట వాస్తవం. నేను ఒప్పుకుంటున్నాను. అదే విధంగా ఏరి వేశారు అనడం కరక్టు కాదు. నో కిరోసిన్ ఫర్ ది పూర్ అని పేపర్లు తెచ్చి చదువుతున్నారు. నేను ఎక్కడా ఎటువంటి స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. పేద వారికి కిరోసిన్ ఇవ్వడం జరిగింది. ఒక సిలెండర్ ఉన్నా గ్రామాలలో మూడు లీటర్ల కిరోసిన్ ఇస్తున్నాము. జాయింట్ ఫ్యామిలీస్ నుంచి విడి పోయిన వారిని కూడా పరిశీలించడం జరుగుతుంది అని మనవి చేస్తున్నాను.

అదే విధంగా ప్రసాద్ శాస్త్రి గారు మా డిపార్టుమెంటు కాదు. వారు ప్రింటింగ్ ప్రెస్‌కు సంబంధించిన వారు. వారి మీద చర్య తీసుకోవడం జరిగింది. నేను తెలుసుకుని గౌరవ సభ్యులకు తెలియజేస్తాను అని మనవి చేస్తున్నాను. లక్షలాది కార్డులు ప్రింట్ చేసిన మాట వాస్తవం. ఎప్పుడైతే డెసిషన్ తీసుకుంటామో అప్పుడు ఆ కార్డులను డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుంది. అదే విధంగా కొంతమంది చాలా ఆవేదన పడ్డారు. అయ్యా కాంగ్రెస్ పిరియడ్‌లో 1994 లో కేవలం ఒక కోటి కార్డులు మాత్రం ఇస్తే ఈనాడు 1. 13 కోట్లు ఇచ్చిన ఘనత కూడా చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వానికే దక్కింది. ఈనాడు ఎన్నో కార్డులు ఏరి వేశారు అంటున్నారు కాని ఈ కార్డులు తీసి వేసింది కాంగ్రెస్ పిరియడ్‌లోనే కాని మా పిరియడ్‌లో కాదు.
మ. 1.50

ఈనాడు కమిట్‌మెంట్‌తో వున్నాము. పేదవారిని ఆదుకునే కమిట్‌మెంట్‌తో తెలుగుదేశం ప్రభుత్వం వుంది. నర్సింహయ్య గారు అడిగిన దానికి సంబంధించి మార్చి వరకు ఎపియల్ కోటా చక్కెర యిస్తున్నాము. ఏప్రిల్ నుండి కేంద్రప్రభుత్వం 9వేల మెట్రిక్ టన్స్ షుగర్ మాత్రమే ఎలాట్ చేస్తున్నందున వైట్ కార్డ్స్‌కు మాత్రమే యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. 8 మంది సభ్యులకు, 10 మంది సభ్యులకు కూపన్స్ యిస్తున్నట్లుగా చెబుతున్నారు. 5 మంది సభ్యులను మేక్సిమం లిమిట్‌గా పెట్టి కార్డ్స్ వున్న వారికి కూపన్స్ యివ్వడం జరుగుతుందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. 17 లక్షల అప్లికేషన్స్ కార్డ్స్ కొరకు పెండింగ్‌లో వున్నట్లుగా చెప్పారు. యంపిహెచ్‌యస్ డాటా ఆధారంగా , అవకతవకలు జరగకుండా పూర్తిగా ట్రాన్స్‌పరెంట్ వేలో , క్రమబద్ధంగా కార్డ్స్ డిస్ట్రిబ్యూట్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. లక్ష్మణ్ గారు పేద ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లుగా చెప్పారు. మేము యంపిహెచ్‌యస్ డాటా ప్రకారం యిచ్చాము. కొన్ని బోగస్ కార్డ్స్ యిన్‌ఎలిజిబుల్ కార్డ్స్ వున్నాయి. యంపిహెచ్‌యస్ డాటా ఆధారంగా వీటికి సంబంధించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు అంత్యోదయ స్కీమ్ గురించి మాట్లాడారు. మొన్న కూడా దీన్ని గురించి చెప్పాను. ఇప్పుడు కూడా చెబుతున్నాను. 25.68 శాతం కార్డ్స్ దీని క్రింద ఏవయితే యిచ్చామో , ఆ 40 లక్షల కార్డులకే యివ్వమని కేంద్రం ఆదేశించింది. అందులో రాష్ట్రప్రభుత్వం ఏమీ మిగిలించుకోలేదు. రాష్ట్రప్రభుత్వం అంత్యోదయ స్కీముకు , ట్రాన్స్‌పోర్ట్, హ్యాండ్‌లింగ్ మొదలైన వాటికోసం కిలోకు రు. 50 పైసలు ఖర్చు చేయడం జరుగుతోంది. గోధుమలు బ్లాక్‌లో అమ్ముతున్న విషయం గౌరవసభ్యులు

చెప్పారు.  ఓపెన్ మార్కెట్ రేటు కంటే మా గోధుమల రేటే ఎక్కువ.  బ్లాక్ మార్కెట్ చేసే పరిస్థితి లేదు.  గౌరవసభ్యులు వాస్తవాలు తెలుసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను.  అదే విధంగా కూపన్స్‌కు సంబంధించి రష్‌గా వుంటోందని చెప్పారు.  ప్రజలకు ఎటువంటి యిబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.  వలస పోయిన వారి కూపన్స్‌కు సంబంధించి మారెప్ప గారు మాట్లాడారు.  వలసపోయిన వారికి కూడా యంఆర్‌వోకు అప్లయ్ చేస్తే  ఎలిజిబిలిటీ ప్రకారం కూపన్స్ యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.  ఈనాడు తెలుగుదేశం ప్రభుత్వం మొట్టమొదట ఆంధ్ర రాష్ట్రంలో  ఈ యొక్క కార్డ్స్ డిస్ట్రిబ్యూట్ చేసి పేద వారికి పట్టెడన్నం  పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను.  ఈ పార్టీ ట్రాన్స్‌పరెంట్ వేలో వ్యవహరించడం  జరిగిందని మనవి చేస్తున్నాను.

(INTERRUPTIONS FROM CONGRESS BENCHES)

## ప్రకటన

## బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

CHAIRMAN: The following Government Bills will be taken up for consideration in the evening session on 20th March, 2001. The amendments from the Members, if any can be given to the Secretary, Legislature upto 1.00 P.M., tomorrow.

1. The Andhra Pradesh Prisons Development Board Bill, 2001 (L.A.Bill No.10 of 2001)
2. The Andhra Pradesh Societies Registration Bill, 2001 (L.A.Bill No. 11 of 2001)
3. The Andhra Pradesh Water, Land and Trees, Bill, 2001 (L.A.Bill No.12 of 2001)

CHAIRMAN: There is no evening sitting today. The House is adjourned to meet at 8.30 A.M. tomorrow.

(Then the House adjourned at 1.53 P.M.,  to meet again at 8.30 A.M., on Tuesday, 20th March, 2001.)

—